VISALAANDHRA, VIJAYAWADA -4 Phone 376 • • • Regd No. H-203

విశాలాంధ్ర

701928

సంపుటి 14 సంచిక 336] విజయవాడ • 21-2-1965 ఆదివారం [8 పేజీలు 13 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15.50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2·65	2 90

హోటల్ అజంతా
(అందాల ఆంధ్రరాజధాని హైదరాబాద్ నడిబొడ్డున కోఠీసెంటరులో ఇండియన్ బ్యాంకుపైన)
పరిశుభ్రమైన మాంసాహార, శాకాహారశాల
ఇంటిని మరపించే రుచి, శుచి.
ఫామిలీలకు, పార్టీలకు ప్రత్యేక వసతులు ఫోన్: 46997
ప్రొప్రయిటర్లు: అట్లూరి నారాయణప్రసాద్, చెరుకూరి లక్ష్మయ్యచౌదరి

నెహ్రూ హామీలు చట్టబద్ధంచేయాలనే అంశంపై ఏకాభిప్రాయం

అఖిలపక్ష చర్చల అనంతరంముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

చట్టానికి కేంద్రం సూచించిన సవరణ అసంతృప్తికరమని వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 20

భాషావివాదంపై ప్రతిపక్ష నాయకుల, అభిప్రాయాలు ప్రభుత్వాభిప్రాయాలతో చాలవరకు ఏకీభవిస్తున్నట్లు నెహ్రూ హామీలను చట్టబద్ధం చేయాలనే అంశానికి అందరూ ఆమోదం తెల్పినట్లు నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి శాసనసభ ప్రతిపక్షాల నాయకులతో చర్చలు జరిపిన అనంతరం పత్రికల వారితో అన్నారు

శాసనసభలోని అన్నిపక్షాల నాయకులు కేంద్ర న్యాయమంత్రిత్వశాఖ జారీచేసినసర్క్యులర్‌ను, దానిపై మద్రాసు ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యను దృష్టిలో పెట్టుకొని చర్చలు జరిపారు. కేంద్ర న్యాయమంత్రిత్వశాఖ జారీచేసిన ప్రకటనలో హిందీయేతర రాష్ట్రాలు నాల్గింటిలో మూడవ వంతు అంగీకరించేంతవరకు ఇంగ్లీషు సహభాషగా కొనసాగించాలని అందు కనుగుణంగా అధికార భాషా చట్టాన్ని సవరించాలని పేర్కొనటం జరిగింది. కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ చేయతలపెట్టిన సవరణ తనకు ఆమోద కాదని శ్రీ భక్తవత్సలం ప్రకటించారు.

ఈ సమావేశంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, కమ్యూనిస్టు నాయకులు శ్రీ మగ్దుం మొహియుద్దీన్, ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య శ్రీ పి. పి. రాఘవాచారి, శ్రీ కె. వి. నారాయణరెడ్డి గారలు పాల్గొన్నారు.

నెహ్రూ హామీలను చట్టబద్ధం చేయాలనే ప్రభుత్వ వైఖరిని ప్రతిపక్షాలు బల పరచాయని ముఖ్యమంత్రి పత్రికా విలేకరులతో తెలిపారు. కేంద్రన్యాయ మంత్రిత్వశాఖ జారీచేసిన సర్క్యులర్ విషయంలో కొన్ని అభిప్రాయ భేదాలు కూడా వున్నాయని ముఖ్యమంత్రి తెల్పారు. అత్యధిక సంఖ్యాక రాష్ట్రాలు ఆమోదించిన అంశాన్ని ఏ రాష్ట్రం కూడా తిరస్కరించే అవకాశం కల్పించ కూడదని ప్రతిపక్ష సభ్యులు అభిప్రాయం వ్యక్తంచేశారని ముఖ్యమంత్రి చెప్పారు. కేంద్ర న్యాయమంత్రిత్వశాఖ పేర్కొన్న విధంగా నాల్గింట మూడువంతులు కాకుండా అత్యధిక రాష్ట్రాలు అని పేర్కొనాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఇంగ్లీషు స్థానంలో హిందీని అధికార భాషగా చేసే విషయంలో ఏ ఒక్క రాష్ట్రానికైనా వీటో హక్కు సంక్రమింపజేస్తే ఇంగ్లీషును అధికారభాషా స్థానం నుండి తొలగించటం ఎన్నటికీ సాధ్యంకాదనే అభిప్రాయం వెల్లడైందని ఆయన చెప్పారు. తెలుగును రాష్ట్ర అధికార భాషగా చేస్తూ సాధ్యమయినంత త్వరలో చట్టాన్ని తీసుకొని వస్తామని ముఖ్య మంత్రి చేసిన ప్రకటనపట్ల ప్రతిపక్ష సభ్యులు సంతోషాన్ని ప్రకటించారు.

తెలుగును రాష్ట్ర అధికారభాషగా చేసేందుకు ప్రభుత్వం గైకొన్న చర్యలను ప్రతిపక్ష సభ్యులకు ముఖ్య మంత్రి స్థూలంగా వివరించారు.

సిమెంటుధర పెంచడానికి టి. టి. కె. సంసిద్ధత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

వచ్చే 5 సంవత్సరాలలో ఉత్పత్తిని రెట్టింపుచేస్తే ఎ. సి. సి. సిమ్మెంటు ధరను పెంచడానికి అనుమతించగలనని కేంద్ర ఆర్థిక మంత్రి టి. టి. కె. ఆ కంపెనీకి సూచించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

అసోసియేటెడ్ సిమెంటు కంపెనీ తరపున కొంతమంది ఉన్నతాధికారులు జనవరి చివరలో ఆర్థిక మంత్రిని కలుసుకున్నప్పుడు ఆయన కొన్ని నిర్దిష్ట ప్రతిపాదనలు చేశారు. ఎ. సి. సి. కి తక్కువ వడ్డీకి 10 కోట్ల ఋణం యిస్తామనీ, కొత్త యంత్రాల దిగుమతికి 2 కోట్ల విదేశీ మారకం సమకూర్చుతామనీ టి. టి. కె. తెలిపారు. ఇందుకు అవసర మయిన దిగుమతి లైసెన్సును ప్రత్యేకంగా యిస్తామని కూడా చెప్పారట.

ఈ సౌకర్యాలను వినియోగించుకొని వచ్చే 5 సంవత్సరాలలో ఉత్పత్తిని రెట్టింపు చేయవలసిందని ఎ. సి. సి. ని ఆర్థికమంత్రి కోరారు.

ఆర్థికమంత్రి సూచనలకు ఎ. సి. సి. తన ఆమోదం తెలపటంతోటే ప్రభుత్వం ఈ సౌకర్యాలను యిస్తుంది.

దేశభాషలన్నిటిలో సర్వీస్ కమిషన్ పరీక్షలు

తమిళనాడు కాంగ్రెసు కార్యవర్గ తీర్మానం

మదుర, ఫిబ్రవరి 19

యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షలను హిందీలోనూ, అన్నిప్రాంతీయ భాషలలోనూ జరపాలని కోరుతూ తమిళనాడ్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ నేడిక్కడ తీర్మానించింది

భాషా సమస్యపై నాలుగుగంటలపాటు చర్చ జరిపిన అనంతరం పై తీర్మానం చేయబడింది.

"అఖిలభారతసర్వీసులకు రిక్రూట్ చేసుకునే పరీక్షలను క్రమానుగతంగా హిందీ, ఇంగ్లీషు తదితర ముఖ్యమైన ప్రాంతీయభాషల్లో జరపాలని. ఈభాషలలో తన ఇష్టంవచ్చిన భాషను ఎన్నుకునేందుకు పరీక్షలకు కూర్చునే అభ్యర్థులకు అవకాశంఇవ్వాలని. 1954 ఏప్రిల్ 5వ తేదీన అఖిలభారత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీచేసిన తీర్మానాన్ని తమిళనాడ్ కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ పునరుద్ఘాటించింది.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం, తదితర మంత్రులు ఈసమావేశానికి హాజరైనారు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానానికి అనుగుణంగా మద్రాసు రాష్ట్రం నుండి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తమ ప్రాంతీయ భాష అయిన తమిళంలో పరీక్ష పత్రాలను రాసేందుకు అనుమతించాలని కూడా ఈ సమావేశం కోరింది.

మద్రాసు రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు జరిగే పరీక్షలుకూడా తమిళంలోనే జరగాలనికూడా ఈసమావేశం కోరింది.

తమ తీర్మానాన్ని పరిశీలించి దీనిని అమలు జరిపేందుకు చర్యలను తీసుకొనవలసిందిగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి, జరుగనున్న రాష్ట్ర ముఖ్య మంత్రుల సమావేశానికి, తమిళనాడ్ కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర వ్యాపితంగా జరిగిన హిందీ వ్యతిరేకోద్యమంలో హింసా చర్యలకు పాల్పడిన వారిని తీవ్రంగా ఖండిస్తూ ఈ సమావేశం తీర్మానించింది.

రిపబ్లిక్ దినోత్సవాన్ని సంతాపదినంగా జరపాలన్న ద్రవిడమున్నేట్రకళగం నిర్ణయం వల్లనే ఈ కల్లోలాలు జరిగాయని పేర్కొన్నది.

తమిళభాషకు ప్రమాదం వాటిల్లిందని కొన్ని స్వార్థపర వర్గాలు చేసిన తప్పుడు ప్రకటనల ఫలితంగా ప్రజానీకం కపటప్రచారానికి గురి అయ్యారని తెలిపింది ఈ కల్లోలంలో ప్రాణాలు పోగొట్టుకున్నవారికి సంతాపం ప్రకటించింది.

కృతజ్ఞతాభివందనలు

విజయవాడలో ఏలూరు రోడ్డుపై విశాల భవనంలో 'విశాలాంధ్ర' ప్రచురణసంస్థ కొత్త విక్రయశాల ప్రారంభోత్సవ సందర్భంలో మేము పంపిన ఆహ్వానాన్ని అంగీకరించి, ఆ ఉత్సవానికి హాజరై, మా ప్రయత్నాన్ని ఆశీర్వదించిన పెద్దలకు, శుభాకాంక్ష సందేశాలు పంపిన ప్రముఖులకు, మాతో అన్నివిధాల సహకరిస్తున్న సోదర ప్రచురణ కర్తలకు, గ్రంథ విక్రేతలకు, సదా చేయూతనిస్తున్న రచయితలకు, చదువరులకు, మా శ్రేయోభిలాషు లందరికీ కృతజ్ఞతా పూర్వకమైన అభివందనలు!

భవదీయ
విశాలాంధ్ర ప్రచురణాలయం

మంత్రుల అలవెన్సులు తగ్గించే బిల్లుకు లోక్‌సభ నిరాకరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 19

కేంద్రమంత్రుల జీతాలను 2,250 రూ॥ల నుండి 2,500 కు పెంచుకుని, ఉచితంగా తీసుకునే ఫర్నిచర్, ఇతర అలవెన్సు సౌకర్యాలను తగ్గించుకోవాలని శ్రీ హెచ్. వి. కామత్ ప్రవేశ పెట్టిన అనధికారబిల్లును లోక్‌సభ నేడు 108-70 ఓట్లతో నిరాకరించింది

కామత్ ప్రతిపాదించిన బిల్లు ప్రకారం డిప్యూటీ మంత్రుల వేతనాలు 1750 నుండి 2000 కు పెరగాలి. అదే సందర్భంలో వారికి కూడా ఉచితంగా ఇచ్చే ఫర్నిచర్ ఇవ్వడానికి వీలులేదు ఇతర అలవెన్సులు కోత పడతాయి.

గుప్త ధనం స్వాధీనానికి బిల్లు

లోక్‌సభకు శ్రీ టి. టి. కె సమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

గుప్తధనాన్ని స్వాధీనం చేసుకునేందుకై సోదా జరపడానికి అవకాశమిచ్చే బిల్లును కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో ప్రవేశ పెట్టారు

ఈ బిల్లు ప్రవేశ పెట్టటంతో ప్రస్తుతం గుప్తధనం స్వాధీనానికై జారీచేసిన రాష్ట్రపతి ఆర్డినెన్సు రద్దవుతుంది.

గుప్తధనం ఉన్నదని విశ్వసించిన ప్రాంతాలపై దాడిచేసి సోదాచేయడానికి పట్టుబడిన ఆస్తులను విచారణపరకూ స్వాధీనంలో వుంచుకొనడానికి, వ్యాపారుల చిట్టా అవర్జాలను పూర్తిగా తనిఖీ చేయడానికి అవసరమైన సర్వాధికారాలను ఈ బిల్లు ఇస్తుంది



విజయవాడ ఏలూరురోడ్డులో విశాలాంధ్ర ప్రచురణాలయాన్ని శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఆవిష్కరించారు.

'విశాలాంధ్ర' ప్రచురణల కొత్త విక్రయ కేంద్రం

శ్రీ తాపీ ధర్మారావుగారి అధ్యక్షతన శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారిచే ప్రారంభోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 19

విజయవాడలో 'విశాలాంధ్ర' ప్రచురణసంస్థ నూతన విక్రయశాలకు నేటి సాయంత్రం 5-30 గంటలకు ప్రారంభోత్సవం జరిపిన శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించిన ఆంధ్ర విశారద శ్రీ తాపీ ధర్మారావుగారు తెలుగు సాహితీలోకానికివిశాలాంధ్ర ప్రచురణాలయం చేస్తున్న బహుముఖ సేవను ప్రశంసించారు

విజయవాడ గవర్నరుపేటలోని ఏలూరు రోడ్డు సెంటరులో విశాలమైన భవనంలో 'విశాలాంధ్ర' ప్రచురణాలయ విక్రయశాల ప్రారంభోత్సవానికి తెలుగుభాషా సేవలో తలనెరసిన ఆంధ్ర విశారద శ్రీ తాపీ ధర్మారావుగారు అధ్యక్షత వహించారు. ఆంధ్ర శాసనమండలి అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్యగారు ప్రారంభోత్సవం జరిపారు.

(ఈ వార్తను నిన్న క్లుప్తంగా ఇచ్చాము.)

ఈ ఉత్సవానికి హాజరు కావలసిన బైకోవ్ అకస్మాత్తుగా సుస్తీచేయడం వల్ల మద్రాసు నుండి రాలేకపోయారు.

ప్రారంభోత్సవానికి మాస్కో ప్రచురణసంస్థ ప్రతినిధి సుషాలిన్, సోవియట్ సాంస్కృతిక వ్యవహారాల అధికారి జామెంకోవ్, ఆంధ్రజ్యోతి సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, విజయవాడ నగరంలోని ప్రముఖ న్యాయవాదులు, కళాశాల అధ్యాపకులు పురప్రముఖులు హాజరయ్యారు ఉత్సవం వైభవోపేతంగా జరిగింది.

'విశాలాంధ్ర' విజ్ఞానసమితి కార్యదర్శి శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు వచ్చిన పెద్దలకు, ఆహ్వానితులకు స్వాగతం చెబుతూ ప్రసంగించారు.

హైదరాబాద్‌లో 'విశాలాంధ్ర' బుక్‌హౌస్ ప్రారంభోత్సవానికి శ్రీ తాపీ ధర్మారావుగారు అధ్యక్షత వహించడం, అనాటి శాసనమండలి అధ్యక్షులు, ఆంధ్ర పితామహ శ్రీ మాడపాటి హనుమంతరావుగారు ప్రారంభోత్సవం జరపడాన్ని శ్రీ రాజగోపాలరావుగారు పేర్కొని విజయవాడలోని విక్రయశాల ప్రారంభోత్సవానికికూడా శ్రీ ధర్మారావుగారు అధ్యక్షత వహించడం, ఇప్పటి శాసనమండలి అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్యగారు ప్రారంభోత్సవం జరపడం సంతోషదాయకంగా వుందన్నారు. శ్రీ ధర్మారావుగారు వయస్సులోవృద్ధులైనప్పటికీ, భావనలో యువకులేనన్నారు.

మాస్కో ప్రచురణ సంస్థ మెజ్క్నిగా, విశాలాంధ్ర ప్రచురణ సంస్థల పరస్పర సహకార లక్ష్యాలను శ్రీ గోపాలరావుగారు వివరిస్తూ సోవియట్ యూనియన్ నుండి విజ్ఞానశాస్త్ర గ్రంథాలను తెలుగులోకి అనువదించి, అచ్చువేయడంతోపాటు, తెలుగులోని ఉత్తమ సాహిత్యాన్ని రష్యన్ భాషలోకి అనువదించి ప్రచురించే ఏర్పాట్లను కూడా చేస్తున్నామని పేర్కొన్నారు.

తరువాత ప్రారంభకులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు మాట్లాడుతూ. "విశాలాంధ్ర' ప్రచురణ సంస్థ విక్రయశాలలోకి అడుగుపెట్టగానే పాత కొత్తల మేలు కలయిక గోచరించిందని, ఈ సభకు అధ్యక్షత వహించిన వయోవృద్ధులైన శ్రీ ధర్మారావుగారిని, ఈ సంస్థ నిర్వాహకులైన యువజనులను చూస్తుంటే, పాత కొత్త-మేలుకలయికే మళ్ళా కానవస్తున్నదని అన్నారు.

ఆంధ్రదేశం పురోభివృద్ధిచెందాలంటే,విజ్ఞాన ప్రబోధకమైన అనేక గ్రంథాలు తెలుగులో ప్రచురితంకావటం అవసరమని. ఇందుకు విశాలాంధ్ర ప్రచురణసంస్థ కృషి ప్రశంసార్హమైనదని శ్రీ బ్రహ్మయ్యగారు అన్నారు ఈ సంస్థ దిన దిన ప్రవర్ధమానం కావాలని దీవిస్తూ శ్రీ బ్రహ్మయ్యగారు తన ప్రసంగం ముగించారు.

తరువాత అధ్యక్షులు శ్రీ ధర్మారావుగారు మాట్లాడుతూ, విశాలాంధ్ర ప్రచురణ సంస్థకు ఉజ్వలమైన, ప్రతిభావంతమైన చరిత్ర కలదన్నారు.

ప్రజాశక్తి ప్రచురణాలయం తెలుగు ప్రచురణ చరిత్రలోనే నూతనశకాన్ని ఆరంభించిందని, అయితే అనాడు ఆంధ్రదేశంలో ప్రబలిన ఫాసిస్టుధోరణులు సృష్టించిన అగ్నిగుండానికి ఆ సంస్థ బలి అయిపోయినదని తిరిగి మరికొన్నాళ్ళకు "విశాలాంధ్ర" సంస్థగా అవతరించినదని శ్రీ ధర్మారావుగారు వివరించారు.

విశాలాంధ్ర ప్రచురణలకు విశిష్టత ఏర్పడినదని. ప్రజల ప్రయోజనాలకు అనుగుణమైన గ్రంథాలను మాత్రమే ఈసంస్థ ప్రచురిస్తున్న

(మిగతా 7 వ పేజీలో)

కలకత్తాలో ఉపాధ్యాయుల బైఠాయింపు ప్రదర్శన

కలకత్తా, ఫిబ్రవరి 19

కలకత్తాకు చెందిన 500 మంది ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నేడు రాజభవన్ సమీపంలో బైఠాయింపు ప్రదర్శన ప్రారంభించారు. ఈ ప్రాంతంలో 144 వ సెక్షను అమలులో వున్నది

తమ కోర్కెలు సాధించబడేవరకు ఈ బైఠాయింపు కొనసాగిస్తామని బెంగాల్ ఉపాధ్యాయుల సంఘ ప్రతినిధి తెల్పారు

తమ వేతనాలను హెచ్చించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

నేటి నుండి ఉపాధ్యాయులు పని నిలుపుదల చేస్తున్నారు.

రాష్ట్ర శాసనసభ ఉభయసభల్లోనూ ఈ విషయాన్ని ప్రతిపక్ష సభ్యులు ప్రస్తావించారు

రాష్ట్రశాసనసభలో పోటీ పార్టీనాయకుడు శ్రీ జ్యోతిబాసు ఈవిషయంపై ప్రసంగిస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి ప్రకటన ప్రకారం ఉపాధ్యాయులలో నాల్గవవంతు మందికే రు. 10 చొప్పున జీతం పెరుగుతుందని, మిగతా వారికి ఏమీ పెరగదని అన్నారు ఇప్పుడైనా పరిస్థితిని చక్కదిద్దేందుకు ముఖ్యమంత్రి తగు చర్యలు గైకొనాలని శ్రీ జ్యోతిబాసు అన్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో 38 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించబడినప్పటికీ, 58 కోట్ల రూపాయలకు ప్రభుత్వం వెచ్చించిందని ముఖ్యమంత్రి అన్నారు.

నాలవ ప్రణాళికలో 77 కోట్ల రూపాయలను వెచ్చించదల్చామన్నారు. ఈ సంవత్సరము తృతీయప్రణాళికలో ఆఖరు సంవత్సరం కనుక, ఆర్థికమంత్రి ప్రకటించిన దానికన్న ఉపాధ్యాయులపై ఎక్కువ ఖర్చు పెట్టజాలమని ముఖ్యమంత్రి చెప్పారు

ఉపాధ్యాయులపట్ల ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించటం లేదని ప్రతిపక్షాలు చేసిన విమర్శనను శాసనమండలి సమావేశంలో రాష్ట్ర విద్యామంత్రి శ్రీ సిన్హా తిరస్కరించారు.

నాల్గవ ప్రణాళికా కాలంలో ఉపాధ్యాయుల ఆర్థిక స్థితిగతులను బాగుపరచేందుకు తగు ప్రయత్నాలు చేస్తున్నామని, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు కూడా జరుపుతున్నామని ఆయన చెప్పారు.

ఉపాధ్యాయులు తమ ఆందోళనను విరమించాలని ఆయన అన్నారు.

వియత్నామ్ ప్రజలకు రష్యా అండదండలు

అమెరికాకు 'ఇజ్వెస్తియా' హెచ్చరిక

దక్షిణ వియత్నాంలో ముప్పాతిక భాగం ఇప్పటికే విముక్తమైనదని, వివరణ

మాస్కో, ఫిబ్రవరి 20

ఉత్తర వియత్నామ్‌కు, దక్షిణ వియత్నామ్‌లోని సమరయోధులకు సోవియట్ యూనియన్ సాధ్యమైనంత వరకుసహాయాన్ని అందజేసిందని, ఇకముందు అందజేస్తుందని సోవియట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' నేడు ఉద్ఘాటించింది.

దక్షిణ వియత్నామ్ భూభాగంలో నాలుగింట మూడువంతుల ప్రాంతం యిప్పటికే విముక్తమైనదని. ఆక్రమణదారుల బానిసబంధనాల నుండి 80 లక్షల మంది ప్రజలకు విమోచనం సిద్ధించినదని ఆ పత్రిక పేర్కొన్నది

వియత్నామ్ విషయంలో అమెరికా కనుక హద్దుమీరి ప్రవర్తిస్తే సోవియట్ ప్రభుత్వం చూస్తూ మిన్నకుండబోదని 'ఇజ్వెస్తియా' మరొకసారి తీవ్రంగా హెచ్చరించింది.

ఉత్తరవియత్నామ్‌కు, దక్షిణవియత్నామ్‌లోని సమరయోధులకు సాధ్యమైనంతవరకు సహాయం అందజేయగలమని ఆ పత్రిక ఉద్ఘాటించింది,

బ్రిటన్‌చే సోవియట్‌పత్రం పరిశీలన

లావోస్‌పై అమెరికా జరుపుతున్న కొత్త దురాక్రమణ చర్యలను ఖండిస్తూ సోవియట్ యూనియన్ పంపిన పత్రాన్ని ప్రస్తుతం బ్రిటిషు ప్రభుత్వం పరిశీలిస్తున్నదని లండన్‌లో అధికార వర్గాలవారు వెల్లడించారు.

జెనీవాసభ సహాధ్యక్షులుగా బ్రిటన్ రష్యాలు రెండూకలిసి జెనీవాసభ రాజ్యాలకు పంపాలని ఉద్దేశించిన సందేశం ముసాయిదాగా ఆ పత్రాన్ని సోవియట్ యూనియన్ బ్రిటన్‌కు పంపించింది.

దక్షిణ వియత్నామ్ సమస్యపై బ్రిటన్ తెరవెనుక మధ్యవర్తి ప్రయత్నాలను సాగిస్తున్నట్టు లండన్‌లో వదంతులు బయలుదేరాయి. అయితే ఆ పుకారులను అధికార వర్గాలవారు ఖండిస్తున్నారు.

వియత్నామ్‌లో సమంజసమైన శాంతి స్థాపనకు అవకాశాలు కలవా అన్న విషయమై బ్రిటన్ ప్రస్తుతం అమెరికాతో చర్చిస్తున్న మాట నిజమేనని. అయితే దీనిపై సోవియట్ యూనియన్‌తో మాత్రం చర్చించడం లేదని ఆ వర్గాలవారు అంటున్నారు

తొందరపాటు వల్ల వచ్చిన తిప్పలు

కాలికట్, ఫిబ్రవరి 19

జిల్లాకోర్టువారు పంపిన సమన్లు ఇక్కడ పోలీసులను, న్యాయశాఖాధికారులను నానా తిప్పలు పెట్టాయి. సమన్లు హిందీలో వ్రాసివుండటంతో. ఆ భాష తెలియక పోలీసులు తిరిగి న్యాయశాఖాధికార్లకే ఆ సమన్లు ఇచ్చారు. ఈసమన్లు మహారాష్ట్రలోని కొలాబాజిల్లా మేజిస్ట్రేట్ జారీ చేశారు.

సమన్ ఫారాలమీదవున్న ఇంగ్లీషు అక్షరాలను చెరిపివేసి. హిందీ అక్షరాలు వ్రాయబడ్డాయి! ఆ సమన్లను కాలికట్‌లో ఒక వ్యక్తికి జారీ చేయవలసిందిగా ఒక పోలీసుకు ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి తనకు తెలియని భాషలో సమన్లు వ్రాయబడివుండే సమన్లు అందించటం సాధ్యం కాదని. కనుక వానిని మలయాళంలోగాని, ఇంగ్లీషులో గాని తర్జుమాచేసి పంపాలని కోరుతూ పోలీసు తిరిగి సమన్లను న్యాయశాఖాధికారులకు పంపారు.

దక్షిణ వియత్నామ్‌లో విముక్తిసేనల విజృంభణ

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 20

దక్షిణ వియత్నామ్‌లోని మధ్య ప్రాంతలో వియత్‌కాంగ్ గెరిల్లాలు అనేక బ్రిడ్జిలను కూల్చారని, రోడ్లను నిర్మూలించారని, రైలు మార్గాలను తెగ్గొట్టారని తద్వారా సైగాన్ ప్రభుత్వ సేనల రాకపోకలకు పూర్తి విఘాతం కల్పించారని దక్షిణ వియత్నామ్ జాతీయ వార్తా సంస్థ ప్రకటించింది.

తిరిగి ఖాన్‌దే పైచేయి

ద. వియత్నామ్‌లో తాజాపరిస్థితి

సైగాన్, ఫిబ్రవరి 20

దక్షిణ వియత్నామ్‌లో నిన్న జరిగిన సైనిక తిరుగుబాటు పూర్తిగా విఫలమైంది.

దేశంలోని పరిస్థితి పూర్తిగా జనరల్‌ఖాన్ అదుపాజ్ఞలోకి వచ్చినట్లు తాజావార్తలు తెలుపుతున్నాయి.

నిన్న తిరుగుబాటుదారులు సైగాన్‌ను ఆక్రమించుకొని. ఖాన్‌ను అరెస్టు చేసినట్లు వార్తలు వచ్చాయి.

దక్షిణ వియత్నామ్ వైమానిక దళాధిపతి జనరల్ కావో, ప్రధాని క్వాట్ జనరల్ ఖాన్‌తో చర్చలు జరుపుతున్నారట.



మన రాజకీయాలు

భాషా వివాదం లోతుపాతులను గ్రహించే విజ్ఞత కేంద్ర ప్రభుత్వానికి కలిగిందా?

భాషా వివాదంపై దక్షిణాదిన ఏర్పడిన కల్లోలం క్రమంగా తగ్గుముఖం పడుతున్నది.

తాము తలపెట్టిన ఆందోళనను కేరళ విద్యార్థి కార్యాచరణసమితి వాయిదావేసింది ఆంధ్రలో అక్కడక్కడ విద్యార్థులు, ప్రదర్శనలు చేస్తున్నారు. హిందూపురంలో జరిగిన దుర్ఘటనలు పోలీసు కాల్పుల ఫలితంగా ముగ్గురు వ్యక్తులు మరణించటం మాత్రం అత్యంత విషాదకరం.

కాని ఇంతటితో ఈ సమస్య పరిష్కారమైపోయిందని కేంద్రప్రభుత్వ బాధ్యులు భావిస్తే మాత్రం వారు పెద్ద పొరపాటు చేసినవారవుతారు.

భాషా సమస్యపై నెహ్రూ హామీలకు చట్టబద్ధహామీ కల్పించాలనే భావం హెచ్చుమంది కాంగ్రెసు నాయకులలో వ్యక్తమౌతున్నందువనే దక్షిణాది ప్రజలలోనూ, విద్యార్థులలోనూ ఆందోళన కొంత తగ్గుముఖం పడుతున్నది. అట్టి హామీ రాకపోయినా, లేకనామమాత్రంగా ఏదో హామీ కల్పించి కూడా, ఆచరణలో తద్విరుద్ధమైన పనులు జరిగినా, తిరిగి, ఈ అసంతృప్తి ఏ క్షణంలోనైనా భగ్గు మన వచ్చు. కాంగ్రెసు నాయకత్వం ఈ విషయాన్ని గుర్తించటం అవసరం.

భాషా సమస్యపై కేంద్ర నాయకత్వం ఈనాటికీ దూరదృష్టి రహితమైన వైఖరినే అవలంబిస్తున్నది. దక్షిణాది ఘటనలకు డి. యం. కె. యో లేక మరొకరో కారణమనే పాతపాటనే హోం మంత్రి నందా లోక్‌సభలో వల్లించారు. కానీ సమస్య తీవ్రతను ముందుగా గుర్తించలేక పోయినామనే విచారంగాని ఆత్మవిమర్శగాని ఆయనమాటలలో వినబడటం లేదు.

ఈ ఆందోళన సుమారు ఇరవై రోజుల పాటు మద్రాసు రాష్ట్రాన్నంతా కలచివేసింది. విద్యాలయాలు, పాఠశాలలు మార్చి 1 వ తేదీకి గాని మద్రాసులో తిరిగి పనిప్రారంభించవు. ఈ ఆందోళన సందర్భంలో జరిగిన కాల్పుల్లో 60 మంది వ్యక్తులు మరణించారు. ముగ్గురు యువకులు తమ మీద పెట్రోలు పోసుకుని ఆత్మాహుతిచేసుకున్నారు. రైల్వేలు, పోస్టాఫీసులు తదితర ప్రభుత్వ ఆస్తులకు 1 కోటి రూపాయలకు పైగానష్టం జరిగింది.

ఇది సామాన్య విషయమా? కేవలం ఎవరో వ్యక్తిలేకపార్టీ రెచ్చగొడితే జరిగే పనులా ఇవి?

వేర్పాటు ధోరణిని ప్రచారం చేసే డి. యం. కె., స్వతంత్ర పార్టీ నాయకుడు రాజాజీ, కొందరు దక్షిణాది మిల్లు యజమానులు, యీ ఆందోళనను వక్ర మార్గాలను పట్టించిన మాట నిజం. ఆ ఒక్క అంశాన్ని పదే పదే నొక్కి చెప్పి, నందా, శాస్త్రిగారలు తమ బాధ్యత తీరిపోయినట్టుగా భావించటం పూర్తి పొరపాటు.

కాంగ్రెసు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల సర్వ వ్యాపితంగా ప్రజలలో ఉన్న అసంతృప్తి కూడా హిందీవ్యతిరేకత రూపంలో వ్యక్తమౌతున్న విషయం మరచి పోరాదు.

ప్రాంతీయ భాషలపట్ల అశ్రద్ధ

దేశం స్వతంత్రం పొంది 17 సంవత్సరాలైనా, ప్రాంతీయ భాషల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎట్టికృషి చేయకపోవటం ప్రధాన లోపం.

భాషా వివాద తీవ్రతకు ఇది మూలకారణమని ఇప్పుడిప్పుడే పెక్కుమంది గుర్తించటం ముదావహం.

కలకత్తాకు చెందిన పెక్కుమంది న్యాయవాదులు, మేధావులు, సమావేశమై దేశంలోని అన్ని ప్రాంతీయభాషలకు సమాన ప్రతిపత్తి కల్పించాలని తీర్మానించారు. హిందీని ఏ ఒక్కరిమీదా బలవంతంగా రుద్దరాదని స్పష్టం చేశారు. అఖిలభారత వ్యవహార భాషగా పైతం హిందీకూడదని, ఇంగ్లీషే ఉండాలని, ఈ మేధావులు చేసిన సూచన సరైనది కాకపోయినా, ప్రాంతీయభాషల ప్రాధాన్యాన్ని వారు నొక్కిచెప్పటం గమనార్హం.

తమిళనాడ్ కాంగ్రెసు కార్యవర్గం ఈ సమస్యపై తాజాగా చేసిన తీర్మానాన్ని ప్రత్యేకించి ప్రస్తావించవలసి ఉంది.

కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలకు జరిగే పరీక్షలు హిందీతోసహా అన్ని ప్రాంతీయ భాషలలో జరపాలని, మద్రాసు ప్రభుత్వం జరిపే పరీక్షలు ఇంగ్లీషుతోపాటు తమిళంలోకూడా జరపాలని [illegible] తీర్మానించటం ముదావహం.

కేంద్ర వ్యవహారాలలో, పోటీ పరీక్షలలో, పార్లమెంటు చర్చలలో, అన్ని ప్రాంతీయ భాషలకు సమానహోదా కల్పించాలనీ, అఖిలభారత వ్యవహారభాషగా హిందీని క్రమంగా ప్రవేశపెట్టాలని ఆ మార్పు జరిగే వరకు ఇంగ్లీషు అఖిలభారత సహకారభాషగా కొనసాగాలని పశ్చిమ బెంగాల్ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

భాషాసమస్య కేవలం కాంగ్రెసు పార్టీకో, లేక మరొక పార్టీకో సంబంధించిన సమస్య కాదు. ఇది యావజ్జాతికి సంబంధించిన అంశం. దేశంలో అన్ని పార్టీల తోడ్పాటుతో, ఏ పార్టీకి చెందని విద్యావేత్తలు, మేధావులు తదితరుల సహాయ సహకారాలతోనే ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి పూనుకోవాలి.

ఈ అంశాన్ని ఆలస్యంగానైనా కాంగ్రెసు నాయకులు గుర్తిస్తున్నారు. మంచిదే. ఆంధ్రశాసనసభలోని వివిధపార్టీల నాయకులతో ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చలు జరుపుతున్నారు త్వరలో కేంద్రంలో పైతం అఖిలపక్ష చర్చలు జరుపుతారని ప్రధాని శాస్త్రి ప్రకటించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యులలోమాత్రం ఈ సమస్యపై ఇంకా తీవ్రంగా చర్చలు జరుగుతూనే వున్నాయి.

ఉత్తరాదికి చెందిన పార్లమెంటు సభ్యులు 88 మంది నెహ్రూ ప్రకటనకు వేరే చట్టబద్ధ హామీ అనవసరమంటూ విమర్శించారు. ఆర్థిక తదితర సమస్యలపై కాంగ్రెసులో ప్రజాతంత్ర ధోరణికి ప్రాతినిధ్యం వహించే, శ్రీ కె డి మాళవీయ వంటి వారు కూడా ఈ ప్రకటనలో సంతకాలు పెట్టటం ఆశ్చర్యకరం.

భాషా సమస్య లోతుపాతులు పెక్కుమంది ఉత్తరాదివారు ఈ నాటికీ గ్రహించలేదనటానికి ఇది తార్కాణం.

కమ్యూనిస్టుపక్షసభ్యులతోసహా పార్లమెంటులోని వివిధ పక్షాలకుచెందిన 34 మంది సభ్యులు మరొక ప్రకటన చేశారు. అన్ని ప్రాంతీయ భాషలకు దేశంలో సమాన ప్రతిపత్తి కలిగించాలని, భాషా సమస్య కేవలం ఒక పార్టీకి మాత్రమే చెందిందికాదని వారు తెలియజేశారు.

భాషా సమస్య ఇంత తీవ్రరూపం ధరించటానికి కొన్ని వాస్తవిక కారణాలున్నాయి.

భారతదేశంలోని అత్యధిక ప్రజలు ఈనాటికే హిందీభాషను అర్థం చేసుకోగలుగుతున్న విషయం నిర్వివాదం. అఖిల భారత వ్యవహార భాషగా హిందీ రూపొందటానికి ఇదే అసలు అర్హత. దానిని ఎవరూ కాదనలేదు.

వివిధ భాషా సంస్కృతుల మధ్య సయోధ్యకు కృషి

అదే సమయంలో హిందీ కంటేకూడా ఎంతో ప్రాచీనమైన భాషలు, ఆధునిక సాహిత్య సృష్టిలో సైతం అగ్రశ్రేణిలో ఉన్న భాషలు భారత దేశంలో ఉన్న విషయాన్ని మరచి పోరాదు.

తమిళం, తెలుగు, కన్నడం, మలయాళం, హిందీ కంటే ప్రాచీనమైనవి. బెంగాలీ సాహిత్యంలో, హిందీకంటె ఆధునికసాహిత్యం ఎంతో హెచ్చుగా ఉంది.

వివిధ సాంస్కృతిక స్థాయిలకు చెందిన ప్రజల మధ్య సయోధ్య ఏర్పరచడానికి ప్రయత్నపూర్వక కృషి జరిగితేనేతప్ప భాషైక్యత ఏర్పడదు.

హిందీ బెంగాలీ గ్రంథాలు, తెలుగు తమిళ తదితర దక్షిణాది భాషలలోకి అపారంగా అనువదించబడుతున్నాయి. కాని దక్షిణాది భాషల నుండి ఉత్తమ గ్రంథాలను హిందీ, తదితర ఉత్తరాది భాషలలోకి తర్జుమా చేయించే యత్నమే ఇంతవరకు జరుగలేదు.

దక్షిణాదివారు హిందీని హిందీ ప్రాంతాలవారు ఏదో ఒక దక్షిణాది భాషను నేర్చుకోవాలని త్రిభాషా సూత్రాన్ని మూడేండ్ల క్రితమే ముఖ్యమంత్రుల సమావేశం ఆమోదించింది. కాని ఆ తీర్మానం ఉత్తరాదిన ఏమాత్రం అమలు జరుగనే లేదు.

అఖిలభారత పోటీపరీక్షలు ఇంతవరకూ ఇంగ్లీషులో జరుగుతున్నాయి. ఈ సంవత్సరం జనవరి 26 నుండి హిందీలో కూడా జరుగుతాయని ప్రకటించారు.

ఈ మార్పువలన హిందీ ప్రాంతాలవారికి కేంద్ర సర్వీసులలో ఇదివరకటి కంటె హెచ్చు ప్రాతినిధ్యం లభించే అవకాశం వుంది.

ఇంతకాలంగా ఈ ఉద్యోగాలలో దక్షిణాదివారే హెచ్చుసంఖ్యలోవున్నారనీ కనుక హిందీని ప్రవేశపెట్టడంద్వారా తమకు కనీస న్యాయం మాత్రం జరుగుతుందని, ఇందుకు దక్షిణాదివారెందుకు అభ్యంతరం పెట్టాలని ఉత్తరాది వారంటున్నారు.

ఈ సమస్య కేవలం ఉత్తరాది, దక్షిణాది సమస్య కాదు దక్షిణాదిన కూడా ఆంధ్ర వంటి రాష్ట్రాలకు కేంద్ర ఉద్యోగాలలో తగినంత ప్రాతినిధ్యం ఏనాడూ లేదు.

గత ఎనిమిది సంవత్సరాలలో, పబ్లిక్ సర్వీసు కమిషన్‌కు ఆంధ్రనుండి 29 మంది అభ్యర్థులు మాత్రమే ఎన్నికయ్యారు ఇదే కాలంలో, మద్రాసునుండి 132 మంది, ఢిల్లీ రాష్ట్రంనుండి 52 మంది ఎన్నికయ్యారు.

కనుక ఈ సమస్య అందరికి న్యాయం జరిగేట్లు పరిష్కారంకావాలంటే ఒకే ఒకమార్గం ఉంది అఖిలభారత పోటీపరీక్షలుఅన్నిప్రాంతీయ భాషలలోను జరపాలి. ఈ మార్పు జరిగేలోగా, వివిధ రాష్ట్రాలకు కేంద్ర సర్వీసులలో జనాభా ప్రాతిపదికపై కోటాపద్ధతి ఏర్పరచాలి.

అఖిలభారత పోటీపరీక్షలు ప్రాంతీయ భాషలలో జరగాలంటే ఈ లోగానే రాష్ట్రాల్లో ఆయా ప్రాంతీయ భాషలు, అన్ని స్థాయిలలోనూ బోధనాభాషలుగానూ, ప్రభుత్వ అధికారభాషలుగానూ రూపొందాలి. ఇది చాలా ముఖ్యమైన మార్పు.

ఇంతవరకూ హైస్కూలు దశవరకూ మాత్రమే, ప్రాంతీయభాషలలో బోధనజరుగుతున్నది. కళాశాలస్థాయిలో తమిళాన్ని, ఒకటి రెండు కాలేజీలలో ప్రవేశపెట్టికూడా మద్రాసు ప్రభుత్వం ఆ ప్రయత్నాన్ని విరమించింది. ఆంధ్రలో ఆ ప్రయత్నమే జరగలేదు.

ఈ సంవత్సరాంతానికి తెలుగు రాష్ట్రంలో అన్ని స్థాయిలలోనూ అధికార భాషగా చేసేట్లు ప్రవేశపెడతామని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఈమార్పు పూర్తికావటానికి పదేండ్లు పడుతుందంటున్నారు.

తెలుగులో పరిపాలనా వ్యవహారాల నిర్వహించే మార్పు ప్రవేశపెట్టటానికి ఇంత దీర్ఘ కాలం ఎందుకు కావాలి? తలచుకుంటే, రెండు మూడేండ్లలో ప్రభుత్వం ఈ పని చేయవచ్చు గత పదిహేను సంవత్సరాలుగా అశ్రద్ధవహించినట్లే ఇక ముందుకూడా జాగుచేయాలని ప్రభుత్వం అనుకుంటున్నదా?

రాష్ట్ర స్థాయిలో ప్రాంతీయ భాషలకు మార్పు, కేంద్రస్థాయిలో అన్ని ప్రాంతీయ భాషలకు స్థానం — భాషా సమస్య సక్రమ పరిష్కారానికి ఏకైక మార్గం ఈ అంశాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ తన కార్యక్రమంలో స్పష్టంచేసింది గత ఇరవై రోజులుగా జరుగుతున్న కల్లోలం సందర్భంలో ఈ అంశాన్ని పదేపదే పునరుద్ఘాటిస్తూ వచ్చింది.

ఆవేశాలు కొంచెం చల్లారిన ఈ నాడు విజ్ఞత, దూరదృష్టి కలవారు క్రమక్రమంగా ఈ వైఖరిని ఆమోదిస్తున్నట్లు తోస్తున్నది.

ఇంగ్లీషు హిందీభాషలు రెండూ శాశ్వతంగా కేంద్రంలో అధికారభాషలుగా ఉండాలంటూ మద్రాసు ముఖ్యమంత్రి భక్తవత్సలం మొదట ఒక ప్రకటన చేశారు. ఆ తర్వాత ఆ ప్రకటనను ఉపసంహరించుకున్నారు. కేంద్ర సర్వీసులలో కోటాపద్ధతి ఉండాలని కూడా శ్రీ భక్తవత్సలం సూచించారు. ఆయన ఆ ప్రకటన చేశారో లేదో కోటాపద్ధతి వుండకూడదని రాజాజీ ఖండించారు. బహుశా కోటా పద్ధతి వస్తే ప్రస్తుతం కేంద్రంలో తమిళులకున్న ప్రాధాన్యం తగ్గుతుందని ఆయన బాధ కాబోలు.

హిందీ వ్యతిరేక ఆందోళనకు తమిళ గుత్తవర్గాల వత్తాసు

శాశ్వతంగా ఇంగ్లీషే భారతదేశంలో అధికారభాషగానూ, కళాశాలల్లో బోధనాభాషగానూ ఉండాలనేది రాజాజీవాదన. అఖిలభారత వ్యవహార భాషగా హిందీ ఏనాటికీ పనికిరాదని. కనుక ఆ ప్రస్తావననే శాశ్వతంగా వదలుకోవాలనీ ఆయన అంటున్నాడు.

ఇందుకు పోటీగా, ఇంగ్లీషును వెంటనే అఖిలభారత భాషగా తొలగించాలని ఉత్తరాదిన జనసంఘం ఆందోళన చేస్తున్నది. మధ్యప్రదేశ్ శాసనసభలో బడ్జెట్ కాపీలను ప్రభుత్వం ఇంగ్లీషులో అందజేయగా, జనసంఘ సభ్యులు ఆ కాగితాలను చింపి బుట్టలో వేశారు.

రాజాజీ వైఖరి భాషా [illegible], జనసంఘం వైఖరి హిందీ దురభిమానానికి తార్కాణం. ఈ రెండూ దేశానికి అరిష్టదాయకమైన మార్గాలు. దేశసమైక్యతకు గొడ్డలి పెట్టులాంటివి.

ఈ ఆవేశాలు పార్లమెంటులోనూ వ్యక్తమౌతున్నాయి.

జనసంఘ సభ్యుని ప్రసంగాన్ని అందిస్తూ డి. యం. కె సభ్యుడు మనోహరన్ "హిందీ ఏ నాటికీ దేశాధికార భాష కాబోదు" అని ఆవేశంతో ప్రసంగించారు.

హిందీయా, ఇంగ్లీషా అన్న పద్ధతిలో ఈ వివాదం కొనసాగితే రంగంలో మిగిలేది, జనసంఘం ఒకవైపున, డి. యం. కె. రాజాజీలు, మరొక వైపున. వీరిద్దరూ కలిసి దేశ ఐక్యతను ధ్వంసం చేస్తారు. ఇప్పటికే ధ్వంస మౌతున్న సమైక్యతను రక్షించటానికి ఏ అమెరికన్ సామ్రాజ్యవాదుల సాయమో, అవసరమని వారు ఉభయులూ కోరినా ఆశ్చర్యం లేదు. ఏమంటే వైదేశిక వ్యవహారాలలో జనసంఘం వైఖరికీ స్వతంత్ర పార్టీ వైఖరికీ తేడాలేదు పైకి స్పష్టంగా చెప్పకపోయినా డి. ఎం. కె వైఖరి పై పార్టీల వైఖరికి సన్నిహితమైనదే.

దక్షిణాది కాల్పుల వెనుక మరొక దుష్ట హస్తం కూడా పనిచేసినట్లు ఇప్పుడిప్పుడే వెల్లడౌతున్నది

జనవరి 17 న తిరుచినాపల్లిలో ఒక హిందీ వ్యతిరేక మహాసభ జరిగింది. డి. యం. కె వారు ఏర్పాటుచేసిన ఈసభకు రాజాజీ హాజరై తన పూర్తి తోడ్పాటు ఇచ్చారు. దక్షిణాది మిల్లు యజమానులలో ముఖ్యులైన శ్రీ కరిముత్తు త్యాగరాజ చెట్టియార్, జి.డి. నాయుడు పి. టి. రాజన్‌గారలు సభకు హాజరైనారు తర్వాత తమిళనాడ్‌లో జరిగిన కల్లోలానికి సంబంధించిన పథకం ఈసభలోనేరూపొందింది.

దేశం స్వాతంత్ర్యం కాకముందే 24 మిల్లులపై యాజమాన్యం కలిగి ఉండి, గత 17సంవత్సరాలలో మరో 20 బట్టమిల్లులపై పెత్తనం సంపాదించిన ఒక ముఖ్య పెట్టుబడిదారూ కాంగ్రెసుపార్టీకి తరచు పెద్దవిరాళాలిచ్చే మరొక గుత్తపెట్టుబడిదారూ హిందీ వ్యతిరేక ఆందోళనకు అన్ని విధాలా సాయపడ్డట్లు ఇప్పుడిప్పుడే వెల్లడవుతున్నది

భాషపట్ల దక్షిణాది ప్రజలలో గల సహజమైన అనుమానాలను, అభివృద్ధినిరోధకశక్తులు కొందరు, గుత్తపెట్టుబడిదార్లు ఉద్దేశ పూర్వకంగా రెచ్చగొట్టారనేందుకు పై ఉదంతం ప్రత్యక్ష తార్కాణం.

కనుక భాషా సమస్యను సమగ్రంగానూ, సమూలంగానూ, ప్రాంతీయ భాషలకు తగు న్యాయం కలుగచేసేవిధంగానూ, కేంద్రం పరిష్కరించలేకపోతే. ఈ అభివృద్ధి నిరోధక శక్తులది తిరిగి పైచేయి అవుతుంది.

కేంద్ర ప్రభుత్వం నేటికైనా ఈ అంశం గుర్తిస్తుందా?

శాస్త్రి, నందాగారల సమాధానాలలోమాత్రం అట్టి దూరదృష్టి కనపడటంలేదు శ్రీమతి ఇందిరా గాంధీ ప్రసంగాలలో కొంతవరకు ఈ గుర్తింపు కనిపిస్తున్నది.

కనుకనే, లోక్‌సభలో భాషా సమస్యపై జరిగిన వాయిదా తీర్మానంపై చర్చ ముగిస్తూ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ, "గాయపడిన హృదయాలకు ఉపశమనం కలిగించలేని అసమర్థ ప్రభుత్వం" అంటూ కేంద్రం వైఖరిని తీవ్రంగా విమర్శించారు

భాషా వివాదంపై ఇంత కల్లోలం జరిగిన తర్వాతనైనా కేంద్ర ప్రభుత్వం, దూరదృష్టిని ప్రదర్శిస్తుందని ఆశించవచ్చునా?

ఆహారధాన్యాల దిగుమతులు విదేశీమారకం నిధుల హరింపు

పార్లమెంటు బడ్జెటు సమావేశాలు ప్రారంభమయినాయి మరొక వారం రోజులలో కేంద్ర బడ్జెటు ప్రతిపాదనలు వెల్లడౌతాయి

బడ్జెటు ప్రతిపాదనలకు సూచనప్రాయంగా అన్నట్లు కొన్ని చర్యలను ఆర్థికమంత్రి ఇప్పటికే ప్రకటించారు.

ఆహార ధాన్యాలు, ఎరువులు, క్రిమిసంహారక ఔషధాలు వంటి కొన్ని సరుకులు మినహా మిగతా సరకులపై 10 శాతం దిగుమతి సుంకం విధించబడ్డది. దిగుమతులను అదుపులో పెట్టి, విదేశీ మారకాన్ని పొదుపు చేసేందుకు ఈ చర్య ఉద్దేశించబడ్డదని కృష్ణమాచారి ప్రకటిస్తున్నారు.

రిజర్వు బ్యాంకు వడ్డీ రేటు అయిదుశాతం నుండి ఆరు శాతానికి పెంచబడ్డది.

ఈ కొద్దిపాటి చర్యలపట్ల దేశంలోని గుత్తపెట్టుబడిదారీవర్గం గగ్గోలు ప్రారంభించింది.

దిగుమతి సుంకాల ఫలితంగా ఉత్పత్తి ఖర్చులు పెరుగుతాయని, బ్యాంకురేటు పెంపుదల ఫలితంగా, పెట్టుబడిసేకరణ దెబ్బతింటుందని వారి వాదన.

ఈ ఆందోళననిరాధారం. ధరలనుమరింత పెంచటానికి ప్రభుత్వంపై మరింత వత్తిడి తీసుకురావటానికి గుత్తవర్గం పన్నాగులోభాగంగానే వారీ ఆందోళన ప్రారంభించారు.

విదేశీ మారకం కొరత ఎంత తీవ్రంగా ఉన్నదో కృష్ణమాచారి లోక్‌సభలో చేసిన ప్రకటనలో వివరించారు.

బంగారం, విదేశీ సెక్యూరిటీల రూపంలో రిజర్వుబ్యాంకు, కనీసం 200 కోట్ల నిధులను ఎల్లప్పుడూ కలిగివుండాలనేది నిబంధన. విదేశాలలో మన దేశానికిగల పరపతికిది కనీస చిహ్నం. కాని, ఫిబ్రవరి 12 వ తేదీన అనగా వారం రోజుల క్రితం మన విదేశీ సెక్యూరిటీలు 79 కోట్లు మాత్రమే.

ఇందుకు ప్రధాన కారణం, గతసంవత్సరం ఏప్రిల్ సెప్టెంబరు నెలల మధ్య విపరీతంగా ఆహార ధాన్యాలను మనం విదేశాలనుండి దిగుమతి చేసుకోవడం. 1963 ఏప్రిల్-సెప్టెంబరులలో ఖర్చయిన విదేశీ మారకం కంటె రెండు రెట్లు 1964 ఏప్రిల్-సెప్టెంబరులలో ఖర్చయింది అని ఆర్థిక మంత్రి ప్రకటించారు.

ఇది చాలా తీవ్రమైన పరిస్థితి.

పరిస్థితి ఇంత తీవ్రంగా ఉన్నదని చెప్పిన ఆర్థిక మంత్రి సహజంగానే అందుకు తగు పరిష్కార మార్గాలు సూచిస్తారని ఎవరైనా ఆశిస్తారు.

కాని అదేమీ కనపడదు. విదేశీమారకం కొరత విషయమై ప్రకటన చేసిన రెండు రోజులలో పొదుపును పెంపుచేయటానికి సూచనలు అంటూ ఆర్థిక మంత్రి కొన్ని సూచనలు చేశారు.

"ప్రస్తుతం జాతీయాదాయంలో 10 నుంచి 11 శాతం మాత్రమే పొదుపుచేయబడుతున్నది. ఈమొత్తాన్ని ఇంకా పెంచే అవకాశముంది." అన్నారు.

కొత్తపన్నుల విధింపుకు బహుశా ఇది ప్రాతిపదిక ఏమో?

ఉత్పత్తి తృప్తికరంగా ఉందట. ధరలు అదుపులో వున్నాయట. పారిశ్రామిక ఉత్పత్తి పెరిగే సూచనలున్నాయట. కనుక ఇకముందు ఉత్పత్తిలో నుండి ఎగుమతులకు హెచ్చు భాగాన్ని కేటాయించి విదేశీ మారకం కొరత తీర్చుకోవచ్చునట

ఇవీ ఆయన సూచనలు:

అనుభవం నుండి గుణపాఠం గ్రహించే శక్తి ప్రభుత్వానికి పూర్తిగా లోపించిందనటానికి ఈ సూచనలే ఉదాహరణ.

ఏటా ఆహార ధాన్యాల దిగుమతికి కోట్ల రూపాయలు ఖర్చవుతున్నవని గుర్తించినట్లయితే, ఆహారోత్పత్తి పెంపుదలకు, స్వయం సమృద్ధికి ప్రభుత్వం ఒక పథకాన్ని చేపట్టాలి. సక్రమ భూసంస్కరణల ద్వారా భూకేంద్రీకరణను బద్దలు చేయటం, రైతులకు రుణ సౌకర్యాలు కలిగించటం ఇందుకు మార్గాలు.

కాని ప్రభుత్వం ఇందుకు సిద్ధంగాలేదు గ్రామీణ భూస్వామ్యవర్గానికి ఎట్టి 'నొప్పి' కలిగించటానికి ప్రభుత్వం సిద్ధంగాలేదు.

పంచదారలాంటి జీవితావసర వస్తువులను, సిమెంటులాంటి ముడిసరకులను మరింతగా ఎగుమతి చేయాలని ప్రభుత్వ పథకం.

ఇప్పటికే హెచ్చుగానున్న పంచదార, సిమెంటు తదితర వస్తువుల ధరలు ఈ చర్య ద్వారా మరింత పెరుగుతాయి.

ఒకవైపున ధరల పెరుగుదలకు మార్గమే తోడ్పడేచర్యలు సూచిస్తూ, ధరలు తగ్గుతాయనే మాటలను కృష్ణమాచారి ఎలా అనగల్గుతున్నారో తెలియదు.

విషవలయం

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలన్నీ ఒక విషవలయంలో తిరుగుతున్నాయి. విదేశీ స్వదేశీ గుత్త పెట్టుబడులకు మరింత ప్రోత్సాహమివ్వడం, విదేశీ మారకం కొరత ఏర్పడితే, అంతర్జాతీయ ద్రవ్యనిధుల సంస్థల చుట్టూ అప్పులకై ప్రాకులాడటం — ఆహార కొరత ఏర్పడితే, దిగుమతులకు ఆర్డర్లువేయటం, పొదుపు పెంచే పేరుతో అదనపు పన్నులను విధించటం ఇవీ. ఈ విషవలయానికి పరిధులు

ఈ పరిధులనుండి ప్రభుత్వ విధానాలు బయటపడాలంటే, ఈ విషవలయాన్ని దేశంలోని ప్రజాతంత్ర శక్తులు ఐక్యమై ఛేదించాలి అంతవరకూ, ఆర్థికమంత్రి ఆటకు అడ్డు వుండదు

ఆహారధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టాయని ఆయన అంటున్నారు

హైదరాబాద్‌లో రెండురోజులు బియ్యం అదృశ్యమైపోయాయని వార్త.

లారీలన్నిటినీ ప్రభుత్వం వినియోగిస్తున్నందున తమ సరుకు రవాణాకు లారీలే లభించలేదని బియ్యం వ్యాపారస్తుల సాకు. ఈ సాకు ఈ నాటిది కాదు.

గత సంవత్సరం ఆడిన నాటకాన్నే వ్యాపారస్తులు ఈ ఏడూ తిరిగి ప్రదర్శిస్తున్నారు

గుత్తపెట్టుబడిదారులు, బియ్యం వ్యాపారులు, మిల్లు యజమానులు ఈ విధంగా సాగించే ఒత్తిడికి ప్రభుత్వం లొంగిపోవటమే కాదు. తమకు తామై ఈ వర్గాలను మరింత బలంచేకూర్చే యత్నాలనుకూడా చేస్తున్నది.

భారతదేశంలో విదేశీ కంపెనీల సాయంతో ఏర్పడే పరిశ్రమలలో ప్రభుత్వానికి 51 వంతులు వాటా ఉండాలని 1958 నాటి ప్రాథమిక తీర్మానం నిర్దేశిస్తోంది.

ఈ క్లాజును తొలగించాలని, ప్రభుత్వరంగంలోని పరిశ్రమలలోసైతం ప్రయివేటు పెట్టుబడి పెట్టడానికి వీలు కల్పించే క్లాజు నొకదానిని చేర్చాలని ఆర్థికమంత్రి కృష్ణమాచారి తదితరులు చాలాకాలంగా ప్రయత్నిస్తున్నారు. ఈ విషయమై ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ఒక చట్ట సంబంధమైన సవరణ ప్రవేశపెట్టటానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. పారిశ్రామిక మూల విధానాలను ధ్వంసం చేసే స్వదేశీ, విదేశీ గుత్త పెట్టుబడిదారులకు ప్రాబల్యం కల్పించే ఈ కుట్రలో టి. టి. కె తో పాటు కేంద్ర ఉక్కుగనుల శాఖామంత్రి శ్రీ సంజీవరెడ్డికూడా భాగస్వామి అని తెలుస్తున్నది.

భాషా సమస్యపై ప్రభుత్వ అవకతవక విధానాలను, దూరదృష్టి రాహిత్యాన్ని అవకాశంగా తీసుకొని, అభివృద్ధి నిరోధకశక్తులు, పార్టీలు దేశంలో కల్లోలాన్ని సృష్టించటానికి ప్రయత్నిస్తున్నాయి సరిగ్గా అలాంటి స్వదేశీ, విదేశీ గుత్తవర్గాలకే ఆర్థికరంగంలో ప్రాబల్యం కల్పించటానికి కాంగ్రెసులోని ఒక బలమైన వర్గం కుట్రపన్నుతున్నది.

ఈ రెంటికీగల పరస్పర సంబంధాన్ని ప్రజలుగ్రహించాలి. కాంగ్రెస్ వెలుపలా లోపల గలఅభివృద్ధి నిరోధక శక్తుల దుష్ట పన్నాగాలకు వ్యతిరేకంగా ప్రజాతంత్ర శక్తులు ఏకమై పోరాటం సాగించాలి.

— బలరామమూర్తి

జంట నగరాల్లో బియ్యం కొరతకు కారకు లెవరు?

హైదరాబాద్, ఫిబ్రవరి 19

జంటనగరాలలో బియ్యం అదృశ్య మవటంతో వినిమయదారులు చాలా అవస్థలు పడుతున్నారు. గవర్నమెంటుమీద వ్యాపారస్తులు విరుచుకుపడి తిట్టిపోస్తున్నారు. నగరంలో కొన్ని సహకార సంస్థలలో, మరికొన్ని అంగళ్లలో బియ్యం కొద్దిగా వున్నాయి వ్యాపారస్తులలో ఒకరిక్కడ మాట్లాడుతూ ప్రభుత్వం లారీల రవాణామీద కొన్ని నియమాలను పెట్టినదనీ, కొన్ని లారీలను ప్రభుత్వం ఉపయోగించుకుంటున్నందువల్ల రవాణా జరగడం లేదనీ ఆయన అన్నారు ప్రభుత్వం బియ్యం కొనుగోలుమీదనే కేంద్రీకరించింది. ప్రయివేటు వ్యాపారాన్ని నిర్లక్ష్యం చేస్తుందనీ ఆయన అన్నారు. అందువల్ల బియ్యంలేక పోవడం జరుగుతుం దన్నారు.

ప్రభుత్వ అధికారి ఒకరు ఎక్స్‌ప్రెస్ న్యూస్ సర్వీస్ వారితో మాట్లాడుతూ పైన చెప్పినదంతా తప్పనీ, బియ్యం విషయం ఎటువంటి క్రొత్త ఏర్పాటులను చేయలేదనీ, వ్యాపారస్తులు పోయిన సంవత్సర లాగానే ప్రవర్తిస్తున్నారనీ అన్నారు.

బియ్యం ధరలు పెరిగి పోయినందువల్ల కృత్రిమంగా ఆహారధాన్యాలకొరతను తయారు చేయడానికి వ్యాపారస్థులు బియ్యాన్ని నిల్వచేసి వుండవచ్చునని అన్నారు

ప్రభుత్వం బియ్యం నిల్వలను చేసిన సంగతి వ్యాపారస్తులు గమనించలేదేమోనని గూడా ఆయన అన్నారు.

ఆహారమంత్రి బలరామరెడ్డిగారు ఒక పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ అధికార ఆమోదం పొందిన వ్యాపారస్తులను వెన్వెంటనే జిల్లాలకు బియ్యం కొనుగోలుచేసి హైదరాబాదుకు తీసుక రావడానికి పంపిస్తున్నారని చెప్పారు.

హైదరాబాదు, పౌర సరఫరాల అధికారులతో, జిల్లాకలెక్టరులతో సంబంధించినమీదటనే క్రొత్తగా రవాణాచేస్తూ ఆదాయపు పన్నును గాని, అమ్మకపు పన్నునుగాని చెల్లించనటువంటి వ్యాపారులమీద ఆంక్షలు విధించారని ఆయన చెప్పారు

ఈ పరిస్థితి రెండురోజులలో మామూలుగా వుంటుందని కూడా ఆయన అన్నారు

దక్షిణాదినుండి వచ్చిన పప్పుధాన్యాలనుసహకార సంఘాలద్వారా కిలో రు. 1-02 దరకు వినిమయం చేస్తామని కూడా ఆయన అన్నారు. బ్లాక్‌లో అదే పప్పుధాన్యాలు కిలో రు. 1-50 అమ్ముతున్నారు.

ప్రణాళికా వ్యవస్థ అభివృద్ధిపై దాడి

మద్రాసు వాణిజ్యమండలి అధ్యక్షుని ప్రసంగం

మద్రాసు ఫిబ్రవరి 20

నాలుగో ప్రణాళికావ్యయాన్ని రు. 21,500 కోట్ల మోతాదులో నిర్ణయిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ అంత పెద్ద భారాన్ని మోయలేక చిన్నాభిన్నమయ్యే ప్రమాదం వుంది. ఆ వ్యయాన్ని తగు జాగ్రత్తగా పరిశీలించాలి అని మద్రాసు వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ యం. వి. అరుణాచలం నేడిక్కడి తమ మండలి సభలో చెప్పారు.

వ్యవసాయ రంగానికి సర్వప్రాధాన్యత ఇవ్వాలని దుర్గాపూర్ కాంగ్రెస్ మహాసభ చేసిన తీర్మానాన్ని ఆయనహర్షించారు.

మూడో ప్రణాళికలో జరిగిన వ్యయంకంటే సాధించబడిన ఆర్థికాభివృద్ధి రేటు చాలా తక్కువగా వుంది. వనరులు పరిమితంగా వున్న దృష్ట్యా, యిప్పుడున్న పారిశ్రామిక సోమతును పూర్తిగా వినియోగపరచుకోవడంపైనే ముందు కేంద్రీకరించాలని కాంగ్రెసు అధ్యక్షులు సూచించారు ఇది చాలా సబబైన సూచన అని ఆయన అన్నారు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నుల విధానం పెట్టుబడులను ప్రోత్సహించేదిగా లేదు ప్రయివేటు పెట్టుబడిదారులకు పన్నులుపోగా లాభాలేమీ మిగలటంలేదు అందుకని కొత్త పెట్టుబడులను సమకూర్చటందుకు బొత్తిగా ఉత్సాహం కల్గడంలేదు అని ఆయన అన్నారు.

కేంద్ర ఆర్థికమంత్రి ఈ వారం దిగుమతుల పైన ప్రవేశపెట్టిన 10 శాతం కస్టమ్స్ సుంకాన్ని ఆయన నిరసించారు. విదేశాల నుండి యంత్రాల దిగుమతికి ఇది తీవ్ర అవరోధంగా పరిణమిస్తుందని ఆయన చెప్పారు.

భాషా సమస్య

హిందీని అధికారభాషగా చేయటం హిందీయేతర భాషారాష్ట్రాల ప్రజల ఆమోదంతో మాత్రమే జరగాలి. అందులో నిర్బంధం వుండరాదు. విదేశ వాణిజ్యానికి మన భాషా విధానం వల్ల అవరోధం కలుగరాదు అందుకు ఇంగ్లీషు చాలా అవసరం అని ఆయన చెప్పారు

కాంగ్రెస్‌లో యునైటెడ్ డెమోక్రటిక్ పక్షం చేరిక మార్చి 3 వ తేదీన లాంఛనంగా జరిగే సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 20

కాంగ్రెస్‌లో కలవాలని కొంతకాలం క్రితం నిర్ణయించుకున్న యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ సభ్యుల్ని మార్చి 3 వ తేదీన జరిగే కాంగ్రెస్ శాసనసభాపార్టీ సమావేశంలో లాంఛన ప్రాయంగా శాసనసభ కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకుంటారని తెలుస్తున్నది

అయితే ఈ నెల 4 వ తేదీన శాసనసభ ప్రారంభమైనప్పుడు యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ సభ్యులు కాంగ్రెస్‌బెంచీలలోనేకూర్చుంటారని తెలుస్తున్నది.

గని కార్మికుల సమ్మెబ్యాలెట్

అడ్డుకొనేందుకు ఐ. ఎన్. టి. యు సి. విఫలప్రయత్నం

కొత్తగూడెం, ఫిబ్రవరి 20

బోనస్ వివాదం సందర్భంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన 17 వ తేదీన 6-7 నెంబరు బావుల వద్ద సమ్మె బ్యాలెట్ తీసుకోబడింది. ఈరెండుచోట్ల 4302 మంది కార్మికులు సమ్మెకు అనుకూలంగానూ, 83 మంది మాత్రం అందుకు వ్యతిరేకంగానూ ఓటు చేశారు.

ఈ నెల 11 వ తేదీన స్థానిక ఐ. యన్. టి. యు సి. యూనియన్ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు అయిన శ్రీ కోట పున్నయ్యగారు రామకృష్ణాపూర్‌లో ఒకసభజరిపి, ప్రభుత్వంఎలానూ బోనస్ ఇస్తూ వుంది. సమ్మె బ్యాలెట్ అనవసరమే లేదంటూ చెప్పారు

ఆయన యీ ప్రసంగాన్ని కార్మికులు నిరసించారు. ఐ యన్. టి. యు సి స్థానికశాఖ కార్మికులు గూడా సమ్మెకు అనుకూలంగా ఓటు చేశారు.

ఈ రోజు 2 వ యన్‌క్లైన్‌లో బ్యాలెట్ జరుగుతూ వుంది.

దుర్గాపూర్ కాంగ్రెస్ మహాసభకు ప్రభుత్వ ధనం దుర్వినియోగం

బెంగాల్ శాసనసభలో అనధికార తీర్మానం ఓటమి

కలకత్తా, ఫిబ్రవరి 19

దుర్గాపూర్ కాంగ్రెసు మహాసభ సందర్భములో రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చు న్యాయమైనది కాదని, అలాచేయటం పొరబాటని ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని బెంగాల్ రాష్ట్ర శాసనసభ 78 38 ఓట్లతో తిరస్కరించింది.

ఒక రాజకీయ పార్టీ మహాసభకు ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుబారా చేయటం అనుచితమని ఆ తీర్మానంలో వుంది.

ఈ తీర్మానంపై ప్రభుత్వపక్ష సభ్యుల ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్రవాదోపవాదాలు జరిగాయి. సుమారు 2½ గంటల సేపు జరిగిన చర్చకు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ సమాధానం యిస్తూ కాంగ్రెసు మహాసభకోసం ప్రభుత్వం ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టలేదని అన్నారు

మహాసభ కోసం వుపయోగించిన ప్రతి అంగుళం భూమికి అద్దె చెల్లించినదనీ, విద్యుత్, నీటి సరఫరాకు కూడా ఆహ్వానసంఘం డబ్బు చెల్లించిందని అన్నారు. లక్షలాది ప్రజలుకూడే అన్నిచోట్ల చేసే విధంగానే, ప్రజారోగ్యం రక్షణ దృష్ట్యా ఆరోగ్యశాఖ కొంత డబ్బు ఖర్చు పెట్టినదని అన్నారు.

ఫార్వర్డ్‌బ్లాకు సభ్యుడు శ్రీ వి. కె. రాయ్ చర్చను ప్రారంభిస్తూ కంట్రాక్టర్ల దగరనుండి దొంగవ్యాపారుల దగ్గరనుండి మహాసభలకు ప్రభుత్వపార్టీ డబ్బు వసూలు చేసిందని అన్నారు.

డబ్బు శాంక్షన్ కాకముందే ఏ విధంగా ఖర్చు పెట్టబడిందీ వివరిస్తూ అందుకుఆధారంగా కొన్ని లేఖలనుకూడా ప్రతిపక్ష సభ్యులు సభ వారికి చూపించారు.

గుజరాత్ మంత్రివర్గంపై అవిశ్వాసతీర్మానం ఓటమి

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 19

గుజరాత్ మంత్రివర్గంపై శాసనసభలో ప్రతిపాదించిన అవిశ్వాసతీర్మానం నేడు మూజువాణీ ఓటుతో వీగిపోయింది

బల్వంతరాయ్ మంత్రివర్గంమీద అవిశ్వాస తీర్మానం రావటం ఇది రెండవ దఫా.

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ మనోహర్ సింగ్‌జీ ప్రతిపాదించిన ఈ తీర్మానంలో ఆహారం, అధిక ధరలు వంటి అతి ముఖ్య సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలమయ్యిందని పేర్కొన్నారు.

ప్రకృతి వైపరీత్యాలవల్ల మండలాలమధ్య ఆహారధాన్యాలరవాణాపై నిషేధం వుండటం వల్ల ఏర్పడిన ఆహార సంక్షోభానికి మంత్రివర్గాన్ని విమర్శించటం న్యాయంకాదని ముఖ్యమంత్రి తన సమాధానంలో అన్నారు.

భాషా సమస్య

'నెహ్రూ హామీలను చట్టబద్ధం చేయాలి'

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో పలువురు సభ్యుల డిమాండు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

హిందీని అధికారభాషగా చేయడంలో తొందరపాటు కూడదనీ హిందీయేతర రాష్ట్రాల ప్రజలకు నెహ్రూ యిచ్చిన హామీలను చట్టబద్ధం చేయాలనీ నిన్న ఇక్కడ జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పలువురు సభ్యులు కోరారు.

ప్రధాని శాస్త్రి సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమావేశం యీరోజు కూడా జరుగుతూ వుంది

నిన్నటి సమావేశంలో మద్రాసుకు చెందిన శ్రీ యస్. పట్టాభి రామన్, మైసూరుకు చెందిన కె హనుమంతయ్య ఆంధ్రసభ్యులు శ్రీ తిరుమలరావు, పశ్చిమ బెంగాల్ సభ్యురాలు శ్రీమతి రేణుకారే మహారాష్ట్ర సభ్యులు శ్రీ యస్. యస్. మోరే, ప్రసంగించారు.

మద్రాసు రాష్ట్రంలో జరిగిన భాషాఆందోళనను అపార్థం చేసుకోరాదు. హిందీకి ఇంగ్లీషుకు మేము పోటీ పెట్టటంలేదు. ఆ రెండుభాషలూ వుండాలనే మా కోరిక అని శ్రీ పట్టాభిరామన్ చెప్పారు. మద్రాసు ముఖ్యమంత్రి సూచించిన పద్ధతిలో భాషా సమస్య పరిష్కారం కావాలని ఆయన సూచించారు.

శ్రీ హనుమంతయ్య (మైసూరు) మాట్లాడుతూ హిందీని సంధాన భాషగా స్వీకరించడానికి అభ్యంతరం లేదన్నారు. అయితే యే భాషయినా అభివృద్ధి చెందడానికి అనేక తరాల కృషి అవసరం అవుతుందని మరచిపోరాదు. ఆచార్య భావే సూత్రాన్ని పాటిస్తే దేశం ఛిన్నాభిన్నమౌతుంది. జాతీయ సమైక్యతా సాధన కోసం, విద్యను కేంద్రవిషయంగా మార్పు చెయ్యాలి అని ఆయన సూచించారు.

శ్రీ యస్ యస్. మోరే (మహారాష్ట్ర) హిందీ సమస్యను ఉత్తరాది, దక్షిణాదిరాష్ట్రాల మధ్య తగాదాగా చూడరాదని చెప్పారు.

రాజ్యాంగాన్ని గానీ, భాషాచట్టాన్ని గానీ మార్చరాదు. అలాచేస్తే ప్రభుత్వం బలహీనమైనదనే అభిప్రాయం కలుగుతుంది. అని ఆయనచెప్పారు, హిందీని అఖిలభారత భాషగా అభివృద్ధిపరచాలి అని ఆయనచెప్పారు.

కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వమూ కలిసి అన్ని పార్టీల అభిప్రాయాలనూ సేకరించి ఒక నిర్దిష్టపథకాన్ని తయారుచేయాలని శ్రీ తిరుమలరావు (ఆంధ్ర) చెప్పారు.

దేశమంతటా హిందీ భాష బోధనను నిర్బంధం చేయాలి. అలా చేస్తేనే కొంత కాలానికి హిందీ యింగ్లీషు స్థానాన్ని పూరించ గల్గుతుంది. అని ఆయన చెప్పారు

బీహార్‌కు చెందిన శ్రీ బ్రజేశ్వర్ ప్రసాద్ మధ్యలో జోక్యం కల్పించుకొని రాజ్యాంగ నిర్ణాయక సభ స్వయంగా హిందీని అధికార భాషగా ఆమోదించింది అప్పుడు దక్షిణాది సభ్యులెవ్వరూ అందుకు అభ్యంతరం చెప్ప లేదని అన్నారు.

శ్రీమతి రేణుకారే (ప. బెంగాల్) మాట్లాడుతూ రాజ్యాంగ సభలో అన్ని రాష్ట్రాలవారూ హిందీని ఆమోదించిన మాట నిజమే అయితే ఆ తదుపరి హిందీవాదుల [illegible] కారణంగా వారిలో అసంతృప్తి ప్రబలింది. నెహ్రూ యిచ్చిన హామీలు ఆ అనుమానాలను కొంతవరకు నివారించాయి. అందుకని ఆ హామీలను శాసన బద్ధం చేయాలి అని ఆమె చెప్పారు.

'ఆంధ్ర ప్రజల ప్రయోజనాలకు విఘాతం కల్గనీయం'

ముఖ్యమంత్రి రేడియో ప్రసంగం

హైదరాబాద్, ఫిబ్రవరి 19

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటిరాత్రి హైదరాబాదు నుంచి రేడియో ప్రసంగం చేస్తూ భాషా సమస్యపై ఆంధ్రరాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు ఎట్టి విఘాతం కల్గదని, విద్యార్థుల భవిష్యత్తుకు ఎట్టి హాని కల్గదని హామీ ఇచ్చారు.

హిందీని అధికార భాషగా ప్రవేశపెట్టినందుకు నిరసనగా కొన్ని ప్రాంతాలలో చెలరేగిన ఆందోళన పట్లఆయన విచారం వ్యక్తం చేశారు. హిందీ యేతర ప్రజలకు నెహ్రూ ఇచ్చిన హామీలను అమలుజరిపేందుకు కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు గైకొంటున్న ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు ఆందోళనకు గురికావలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

హిందీయేతర ప్రజలకు నెహ్రూ ఇచ్చిన హామీల ప్రాతిపదికపై భాషావివాదాన్ని పరిష్కరించాలని ఆయన అన్నారు. రాష్ట్రపతి రాధాకృష్ణ, ప్రధాని శాస్త్రి, నెహ్రూ హామీలను అమలు జరుపుతామని పునరుద్ఘాటించారని ఆయన పేర్కొన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు.

"భాషా వివాదం చాలా చిక్కు సమస్య. ప్రశాంత వాతావరణంలో ఈ సమస్యను పరస్పరం అభిప్రాయాలను మార్పిడి చేసుకుంటూ చర్చలు జరపటంద్వారా పరిష్కరించవలసి వుంటుంది దేశప్రజ లందరికీ ఆమోద యోగ్యమైన ఒకఅంగీకారానికి నాయకులు వచ్చేందుకు తగిన వాతావరణాన్ని కల్పించటం దేశంలోని ప్రతిఒక్క పౌరుని బాధ్యత".

పాకిస్తానుకు వడ్డీలేకుండా అరకోటి డాలర్ల ఋణం ఇస్తున్న ఒప్పందంమీద చైనా పాకిస్తానులు సంతకాలు పెట్టేయి.

కెక్కొనెన్ అజంతా, ఎల్లోరా గుహల సందర్శనం

ఔరంగాబాద్, ఫిబ్రవరి 19

ఫిన్లాండ్ అధ్యక్షుడు కెక్కొనెన్ అజంతా ఎల్లోరా గుహలను సందర్శించారు. ఈ గుహలను రెండు గంటలసేపువుండి పరిశీలించారు. ఆయన బొంబాయినుండి జలగావ్‌కు ప్రత్యేక రైలులోవచ్చి, తరువాత కారులో ప్రయాణం చేశారు. గుహలనుచూసి తిరిగి బొంబాయి వెళ్ళిపోయారు.

సింహళ జౌళిమిల్లుకు సిరిమావో ప్రారంభోత్సవం

కొలంబో, ఫిబ్రవరి 19

సింహళంలో పుగోడా దగ్గర చైనా సహాయంతో నిర్మిస్తున్న జౌళిమిల్లుకు సింహళ ప్రధాని శ్రీమతి బండారునాయకే శంకుస్థాపన చేశారు ఈ ప్రదేశం కొలంబోకు 25 మైళ్ళ దూరంలో వున్న వేంగో నియోజకవర్గంలో వున్నది. చైనా ఆర్థిక సహాయంతో దీని నిర్మాణం జరుగుతున్నది.

దొంగ హుండీదార్ల, బ్రోకర్ల యిండ్లలో తనిఖీ

బెంగుళూరు ఫిబ్రవరి 19

ప్రచారంలోవున్న దొంగ కరెన్సీ నోట్లను పట్టుకొనేకార్యక్రమంలోదొంగహుండీవాలులను బ్రోకర్లను గత కొద్దిరోజులలో ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్లు తనిఖీ చేశారు. దీనికి సంబంధించిన పుస్తకాలు కాగితములు సమాధార పత్రాలు వీరి దగ్గర దొరికాయి 30 లక్షల దొంగ కరెన్సీని అరికట్టడానికి ఈ ప్రయత్నం జరుగుతుంది.

సాహితీస్రవంతి

కథానిక

క్యూ

నథూ రామన్ సంచి చేతబట్టుకొని వీధిలో కొచ్చేసరికి యింకా బాగా చీక గానేవుంది. ఆకాశంలో అక్కడక్కడా ఒకటీ అరా నక్షత్రాలు మిణుకు మిణుకుమంటూనే వున్నవి. మందిరంలో యింకా ఘంటానాదం ప్రారంభం కాలేదు. మసీదుల్లో ముల్లాసాహెబ్ భక్తుల్ని దైవప్రార్థనకు రండంటూ 'అజా' మొదలు పెట్టలేదు.

చలి ఎముకల్ని కొరికేస్తున్నది. ఎక్కడో బాగా వడగండ్లవాన పడ్డట్టుంది చలిగాలి ముమ్మరంగా వీస్తూ వుంది ఆ గాలి సోకిన శరీరం అంగాంగాలన్నీ మొద్దుబారి పోతున్నాయి. ఆ మాటకొస్తే ఆగాకి రక్తమే గడ్డకట్టి పోతున్నట్లుంది. అయినా నథూ ఆ వాతావరణపు బీభత్సాన్నేమీ లెక్కచేయలేదు. చినుగులు పట్టి పీలికలు, పీలికలుగా వున్న పాతకంబళి ఒకటి ముసుగుపెట్టుకొని వీధిలోకొచ్చేవాడు. హుషారుగా పెద్దపెద్దఅంగలేస్తూ ముందుకు సాగాడు. అతనీరోజు అంత హుషారుగా వున్నాడంటే కారణం ఒక్కటే. వారానికో రోజు అందరికంటే ముందుగా ధాన్యం దుకాణాన్ని చేరుకుంటాడు. పోయినవారం జరిగినట్లు పెద్ద క్యూలో నిల్చి ఖాళీసంచితో కాళ్ళీడ్చుకుంటూ యింటికి తిరిగిరానవసరం వుండదు. తన యింటావిడ ఆకలితో అలమటిస్తూ ఎదురుచూడాల్సిన అగత్యం వుండదు. పిల్లలిద్దరూ వస్తుండిపోవాల్సిన పనిలేదు. ఈ రోజు ఆ దరికంటే ముందుగానే తను రేషన్ తీసుకొస్తాడు. నథూ క్రితం రాత్రికూడా ఏమీ తినలేదు, రాత్రంతా జాగారమే చేశాడు. కాని యివ్వాళ అలా జరగదు. జరక్కూడదు. ఈ మధురాలోచనల ప్రవాహంలో మునిగి తేలుతూ నథూ దుకాణం దగరకు చేరాడు. అప్పటికే అక్కడో పెద్దక్యూ-తన లాగే [illegible] చీకటి నెత్తి నేసుకొనివచ్చి, గిద్దెడు గింజలకోసం పడిగాపులు పడివున్న జనం వరుస ప్రత్యక్ష మయ్యేసరికి అతని పంచప్రాణాలు నిలువునా లేచి పోయినంత పనైంది. సుందర స్వప్నం కరిగిపోయినట్లయింది... ఆ ఆ క్యూ ని చూస్తుంటే, ఆ జనాన్ని చూస్తుంటే వాళ్ళంతా తనను గేలిచేస్తున్నట్లనిపించింది అతనికి.

"అయ్యా క్యూలోకి దయచేయండి.. తమ కోసే చెబుతుంట" ముగురు నలుగురు ఒకే సారి గద్దించారు. చిత్తరపోయి ఎడంగా నిల్చొని ఆ క్యూను చూస్తున్న నథూని.

ఆ వ్యంగ్యానికి మరింతగా చిక్కబడ్డిన నథూ క్యూ చివర వెళ్ళి నిలబడ్డాడు.

"అబ్బా! ఎముక కొరికేస్తోందిచలి" ముందు వరుసలోవున్న వృద్ధుడొకతను గట్టిగా బీడీ దమ్ము లాగుతూ అన్నాడు.

"చలేమిటి అర్కా? మంచువర్షం కురుస్తూంటే" నథూ చినుగుల కంబళిని తలకూ చెవులకూ గట్టిగా చుట్టుకుంటూ జవాబిచ్చాడు.

ఇంతలోనే సాహెబుగా రొకాయన ఠీవిగా నథూని సమీపించాడు. మధ్యవయస్సులోవున్న ఆయన పొడుగుపాటి గెడ్డాం పెంచుకున్నాడు తలకి తెల్లటి పాగావుంది. కొత్త కంబళి ఒకటి కప్పుకొన్నారు ఆ జనం వరుస చూచేసరికి ఆయన నిలువునా నీరైపోయి "హాయ్‌అల్లా" అంటూ ఒకగావుకేక వేశాడు

పక్కనేవున్న షోకిల్లా ఒకడు వ్యంగ్యం విసిరాడు "హాయ్‌గల్లా (ధాన్యం)"

వరుసలోవున్న వాళ్ళంతా కిలకిలా నవ్వేశారు, నిరాశా నిస్పృహలు అలుముకున్న ఆ హృదయాలలో ఒక అనంత తరంగంలేచి చిరునవ్వుగా మారిపోయింది. కొత్త హృదయం కలవాళ్ళు దాన్నే అట్టహాసంగా మార్చేశారు. ఆ పకపకలతో వాతావరణానికి జీవంవచ్చింది. రకరకాల నవ్వులు కిలారింపులు భిన్నభిన్న స్వరాలు. బాధతోకూడిన స్వరాలు క్రమేపీ ఆ క్యూలాగే పెరిగి పోతున్నాయి ఆ క్యూలోంచే ఇంకో క్యూ పుట్టింది.

కాస్తంత ఎడంగా ఆడవాళ్ళు మరోవాయి తీరారు

సూర్యోదయమైంది లేఎండ వచ్చింది. చలి కాస్త సద్దుమణిగింది. ప్రపంచం నిద్రమేల్కొన్నట్లుంది. రేషన్ కొట్టుముందు దృశ్యం మారింది. ఇప్పుడక్కడ అంతా పెద్ద గల్లంతులా ఒక సంతలావుంది.

ఆడగొంతుకలు...పిచ్చుకల కిచకిచలాడుతున్నట్లు యువతుల గుసగుసలు...

పసివాళ్ళ కేరింతలు ..మధ్య మధ్య వాళ్ళ శోకాలు ముసలి దగులు...అతి బలహీనంగా.

వాళ్ళమధ్యనే యువకులు...

వందల సంఖ్యలో పురుషులు వందలాది స్త్రీలు...బలహీనులు ..బలిష్ఠులు పిల్లాపిక్కి ముసలా ముతకా అంతా ఒకే వరస...

హిందువులు - సిక్కులు ముసల్మానులు క్రైస్తవులు, నానాజాతి మిశ్రమం ... అంతా ఒకే వరుసలో నిల్చున్నారు.

అన్నార్త భారతావని కథను అంతా ముక్తకంఠంతో గానం చేస్తున్నట్లుంది...

"ఆ క్రాఫింగాయన్ని లైన్లోకి రమ్మనవయ్యా!"

"లైన్లో నిలబడితే ఆయనకు నామోషీ కాదూ!"

"వాళ్ళ అమ్మ నిలబడొచ్చూ?"

"వాళ్ళావిడ నిలబడలేదూ!"

"రావయ్యా రా! దిక్కులు చూస్తావేం... మాతోపాటే నీవూ"

"హరి భగవంతుడా!"

"ఏం గవర్మెంటండీ!"

"వెనకటికి ఆ తెల్లవాడే నయం."

"కళ్ళుమూసుకు పోయాయా! నా కాలు తొక్కేస్తున్నావ్!"

ఇంతకూ ఆ సాహుకారు ఎప్పుడువస్తాడో కదా?

"వస్తానే వుందొమ్మ. టైమైంది. మన లానే ఏ బస్సు స్టాప్‌లోనో లైన్లో తగలడి వుంటాడు."

"భారత దేశం రైతుల దేశం ....."

"అన్నపూర్ణ యింటిలోనే అన్నమే కరువాయెరా!"

"సుజలాం"

"సుఫలాం"

"సస్య శ్యామలాం"

"ఆ తపందుతోందిగదా! ఏమైపోతున్నట్లూ అంటా?"

"ఇన్ని బియ్యమూ ఎవరు తినేసినట్లు"

"షాహుకార్ల చీకటి కొట్లలో మూత పడింది."

ఏమండో-కొంచెం జాగ్రత్త"

"అబ్బ ఏమిటయ్యా ఈ తోపిడి, ఎందుకిలా మీదిమీదికి వస్తారు"

'అయ్యా క్షమించాలి. వెనుకనుండే తోసేస్తున్నారు."

"దేశమంతా ఒకటే గోల: బియ్యం లేవు. గోధుమలేవు. చక్కెర లేదు ఏమైపోయింది! ఏనోటవిన్నా అదే ప్రశ్న. జనాబ్! అసలు మీ నీతి ఏమైపోయిందని నేనంటాను. సోదరులారా! మీ ధర్మం ఏమైంది! మీ సత్యం ఏమైంది! అదికూడా తిండిగింజల్లాగే షావుకార్ల గోదాముల్లో మూతపడిపోయిందా?"

ఉర్దూ మూలం:

శ్రీ మోహన్‌సింగ్ చౌహాన్

అనువాదం:

శ్రీ టి. ఎల్. నరసింహారావు

"అయ్యా అది ఈ క్యూకు గురైంది."

"అరే అన్నం, చూడుచూడు హనీఫ్ పెళ్లాం. అక్కడ నిలబడింది పర్దాలేదు."

ఇంతలోనే ఆ రద్దీలో, ఆ గొడవలో అల్లరిలో సువార్త వచ్చింది, దుకాణం తెరిచారు!!

వంద గొంతులు గొల్లుమన్నాయి. దుకాణం తెరిచారు, ప్రభుత్వ చౌకదుకాణం, తిండిగింజల కొట్టు.

సువార్త విని, క్యూలో తొక్కిడి ఎక్కువయింది అంతాసర్దుకొని నిలబడుతున్నారు ఒకాయన చంకలోవున్న సంచీజాగ్రత్తగాఅదిమిపట్టుకున్నాడు ఇంకొకాయన జేబులోవున్న డబ్బు తడిమి చూచుకున్నాడు ఒకడు రేషన్ కార్డు గుండెలకు అదిమి పట్టుకుంటే ఇంకొకడు పాగ సర్దుకున్నాడు కొందరుచెప్పులు. కొందరుటోపీలు సరిచేసు కుంటున్నారు. ఒకామె నెత్తిమీద కొంగు సవరించుకుంది, ఇంకొకామె తొలిగిన బురఖా సరిచేసుకుంది. అయితేనేం ఒక్క దెబ్బతో అంతా సఫా......తొక్కిసలాట తోపులాట ... .. తొడతొక్కిడి. ఒకాయన పాగా ఎగిరిపోయింది. ఇంకొకాయన రేషన్ కార్డు చిరిగిపోయింది ఒకామె బురఖా జారి పోతే యింకొకామె తలకొంగు జారిపోయింది. చొక్కాలు చిరిగిన వాళ్ళు. చీరెలు నలిగి కుచ్చిళ్ళు జారుతున్నవాళ్ళు .పేలికలు పేలికలైన పెజాములు.

భారత దేశాన్ని వివస్త్రను చేసి దాని నగ్న రూపం చూపిస్తోందా "క్యూ" ఇదా భారత సభ్యతను అన్నార్త దేశంలోని ఇదార్త ప్రజల, వాళ్ళ హృదయాలలోంచి విన వచ్చే ఆర్తధ్వనుల హృదయ విదారకరమైన దృశ్యాలను చూపిస్తుందా క్యూ.

స్వేచ్ఛాభారతం యొక్క పదిహేడేళ్ల ప్రగతిని నేటిలో కనిపిస్తున్న. రేపటి చిత్రాన్ని ఆ క్యూ ప్రదర్శిస్తుంది. క్యూ, బిగరగా గొంతెత్తి పిలుస్తూంది నాయకులారా, రండి మీకు గర్వకారణమైన మన భారతదేశం నిజ స్వరూపాన్ని చూడండి."

ఆ గల్లంతులోనే క్యూ నథూను బైటికి విసిరేసింది

అతని చొక్కా చినిగిపోయింది. పై జామా ఒకవైపు పేలికలు పేలికలై వేళ్లాడుతోంది. రేషన్ కార్డు .. క్యూలో నిలుచున్న జన సమూహం కాళ్ళకింద నలిగి తుంపులుతుంపులై పోయింది. తన చిన్నచిన్న పిల్లలు ముఖ్యంగా నఘాయే అలా ఆ పాదాలకింద నలిగిపోయి నట్లు. వాళ్ళ ఆత్మలు. ఉజ్వలమైన శ్రామిక, హస్తాల ధూళిలో భారతదేశపు బంగారుపంటలు తాండవమాడుతున్న చోటికి ఎగిరిపోతున్నట్లు అనిపించింది అతనికి.

స్వీకారం

బాపు చిత్రకళా ప్రదర్శనము

ప్రత్యేక సంచిక వెల 50 పై.
ప్రచురణ: ఫ్రండ్స్ రిక్రియేషన్ క్లబ్బు గుంటూరు.

శ్రీ బాపు (సత్తిరాజు లక్ష్మీనారాయణ) వివిధ పత్రికలలోనూ పుస్తకాల టైటిల్ పేజీలకూ వ్రాసిన చిత్రాలను [illegible] సూచించే ప్రత్యేక సంచిక ఇది. బాపు చిత్రకళ గురించి శ్రీ కొడవటిగంటి కుటుంబరావు, కరుణశ్రీ, శ్రీ పచ్చిపులుసు రామలింగంగారి రచనలున్నాయి

* * *

అసోసియేటెడ్ ఆర్వేదిక్ ఫార్మసీస్ సావనీర్ (1964-65)

ప్రచురణ నాగార్జున భవన్,
బకింగ్‌హామ్‌పేట - విజయవాడ - 2

* * *

పిట్టకథలు

(నవ్వులు. పువ్వులు)
రచయిత: శ్రీ కె వి నాగయ్య
వెల: 75 న. పై.
ప్రచురణ: శ్రీ రేవతీ పబ్లిషర్సు
రాజరాజేశ్వరీపేట, విజయవాడ-1

* * *

సంఘర్షణ (నవల)

రచయిత: హంసరాజ్ రహబ్బర్
అనువాదం: మహాకవి పుట్టపర్తి
వెల: రు. 2-50

* * *

హక్కులూ - విధులూ

రచయిత:
డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి
వెల: రు 1 40
ప్రచురణ: శ్రీ రంగనాథ పబ్లికేషన్స్, కడప.

* * *

ఋతుచక్రం

రచయిత: శ్రీ సి నారాయణరెడ్డి
వెల: రు 2
ప్రచురణ: కొండా శంకరయ్య
పబ్లిషర్ అండ్ బుక్ సెల్లర్సు,
సికింద్రాబాద్ 3.

* * *

హృదయకుసుమాలు (నవల)

రచన: శ్రీ "హరికిషన్"
వెల: అయిదురూపాయలు
ప్రచురణ సుబ్బరాయ, పబ్లికేషన్స్
సత్యనారాయణపురం: విజయవాడ 2

* * *

విజ్ఞానవిశేషాలు

రచయిత: శ్రీ సి.వి. రామన్
అనువాదం శ్రీ విస్సా అప్పారావు
వెల: రు 1.50

గంగు (నవల)

రచయిత: శ్రీ పట్టికోట ఆళ్వారుస్వామి.
వెల: ఐదు రూపాయలు. పై రెండు పుస్తకాలు: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-4.

* * *

వైద్యశ్రీ ప్రకాశచంద్రశతపథి రచనలు

కుంబుర్లు, భవబీజం, వయస్థా, ధవలా, వజ్రకండం, కృకవాకు, కుంభపుటం, గుర్వోక్తా - చక్రికా.
వెల: ఒక్కొక్కటి 50 పైసలు
ప్రచురణ: వైద్యశ్రీ ప్రచురణలు
గూడవల్లివారి వీధి, విజయవాడ-2.

కథానిక

ఇదీ వరస...

మహమ్మద్ ఇస్మాయిల్

"ఎట్టుబట్ట!"

"రంగయ్యేనా!"

"అవును సార్"

"ఇంత రాత్రపుడు ఇంకెవరు వస్తారులే!"

"రంగయ్యగారు వచ్చారు సార్!"

"రండి! రండి! రంగయ్యగారు! కూచోండి... ఒరేయ్... బోయ్... నువ్వెళ్ళి చక్రకేళిలు తేరా!"

"వెళ్తున్నా సార్"

"ఊఁ ఏమిటి విశేషాలు రంగయ్యగారూ"

"ఏం లేవు ..ఎవరూ లేరా లోపల!"

"ఎవరో వచ్చారు లెండి ... ఉండండి, సీతను పిలుస్తా...సీతా!...సీతా..."

"ఆఁ !"

"వెర్రిపుగాని ఇటురా ... రంగయ్యగారు వచ్చారు... అన్నట్టు మీరు స్టేషన్ నుంచే వస్తున్నారా రంగయ్యగారూ!"

"ఊఁ "

సీత వస్తుంది . . మాట్లాడండి కొంచెం సేపు ... ఉండండి రంగయ్యగారూ...మళ్ళీ వచ్చేస్తా."

"ఏం రంగయ్యగారూ! మత్తులో ఉన్నట్లున్నారు. చుక్కపడిం దేమిటి!"

"హేఁ!"

"అబ్బ! భలే నున్నగా ఉందండీ మీ గెడ్డం!"

"ఊఁ!"

"కంపెనీ కొచ్చిన కొత్తపిల్ల రొమ్ములా నున్నగా ఉంది!"

'కొత్తపిల్లొచ్చిందా...మీ ప్రొప్రైటర్ చెప్పనే లేదే!"

"చెప్తారులెండి. అబ్బ! నిజంగా భలే నున్నగా ఉందండీ మీ గడ్డం...గడ్డం చేసింది అతనికి డబ్బులిస్తారా రంగయ్యగారూ!"

షటప్."

"అరెరె! అంతకోప మెందుకండీ !..."

"అబ్బ! అట్లా గట్టిగా ముద్దుపెట్టకు... నవ్వు రాగాదా!... కంపు!"

"తాగకపోతే ఇక్కడి బ్రతుకులు ఛీ అని మీకు తెలుసుగా... అయినా మీకంటే ఎక్కువేం తాగలేదు."

"హూఁ!?"

"మీరు తాగినా. తూగినా మిమ్మల్నేం చేయరుగా మీ ఎట్టుబుట్టవాళ్ళు .. ఎటు తిరిగి ఏం చేసినా మాకే దావు."

"నోర్ముయ్"

"కోపమెందుకండీ రం...గయ్యగా...రూ! సర్దాగా అన్నాను... ముద్దీనా!'

అన్నట్లు మీ కంపెనీ అమ్మాయిలంతా ఎక్కడ వచ్చారు!"

"బుక్కైకి దస్తున్నారు, బయట, ఎక్కడో"

"మరి నువ్వు..."

"నేనూ... ఇక్కడే"

"వాడెవడు!"

"కాలేజీ పరుకు...పోనీండి."

"నో! నో! వాణ్ణి లాక్కురా...ఏయ్... మిస్టర్...ఇటా!"

"పోనివ్వురూ! కొత్తవాడు ... తియ్యటి ముద్దిస్తాగా...ఏదీ..."

ఊఁ. .అరె"

"మీరు భలే అందమైన బోపీ వేస్తారండీ. ఎంత ముద్దుగా ఉంటుందో అది మీలాగా!"

"నోర్ముయ్...అరె ..వాడికాడు ... నీకు ఆట లెక్కువయ్యాయి...నవ్వేరా వెందుకు!"

"అరెరె! తూలుతున్నారు. పడతారు!"

"పడను."

"భలేవారే ... తూలుతూకూడా ఆడదాన్ని వాటేసుకోవడం బాగా వచ్చు మీకు!"

"వాణ్ణి పిలు!"

"మీ పట్టుమీదే...మీరే పిలవండి ఆ గది దగర నిలబడి."

"ఏయ్ మిస్టర్! నిన్నే ..బయటకురా "

"ఇట్రా! ఎందు కిట్లా భయపడతావ్? ... మాట్లాడవే!"

"ఏం లేదు "

"ఏంలేందే ఎందుకొచ్చా విక్కడికి!"

"ఎందుకొస్తాడేమిటి రంగయ్యగారూ! మీరు రాలా!"

"నువ్ నోర్ముయ్ సీతా... ......" వాట్ మిస్టర్ స్టేషన్‌కు వస్తావా!...తలవ దిటు... మాట్లాడు."

'ఏవండీ మా రంగయ్యగారు అటాగే అంటారులెండి. ఆయన చాలా మంచిమనిషి ఏదీ ..మీ దగ్గర అయిదుంటే ఇటు పడేయండి!"

"నాలుగే ఉన్నాయి నా దగ్గర"

"సరే! అవే ఇటివ్వండి..."

"నీకు రెండివ్వాలిగా!"

"ఊఁ!"

"ఆ రెండ్రూపాయలతో కలుపుకునే నాలుగున్నాయ్ నా దగిర...తతిమ్మా రెండూ ఆయన కివ్వనా!"

"మిస్టర్! నువ్ స్టేషన్‌కు నడు! "

"పోనీండి రంగయ్యగారూ! ఎప్పటికప్పుడు సర్దుకోకపోతే ఎట్లా!"

'షటప్ "

"ఏమండీ మీరు ఆ నాలుగు రూపాయలిటిచ్చి గదిలోకి వెళ్ళండి."

సీతా! ఏమిటది!"

"ఇదిగో నాలుగు"

"ఊఁ! మీరు గదిలోకివెళ్లి ఉండండి. వస్తా"

"సీతా! ఏమిటీ అధికారం!"

"మీకు ముష్టి రెండ్రూపాయలిచ్చి పంపటం నాకు మాత్రం ఇష్టమా రంగయ్యగారు! మీరిట్లా సంపాయించే డబ్బులో రెండ్రూపాయలు ఏమూల! ఎక్కడి కక్కడ అందింది పుచ్చుకోవడంలో అందం ఉంది. అందులో మీ కెట్లాగూ నేర్పుందికదా. మరేదో సరిపెట్టుకోవాలి... ఆ కుర్రాడు లోపలి కెళ్ళాడు... ఏదీ మాంచి ముద్దిస్తాగా .. భలే నున్నగా ఉందండీ మీ గెడ్డం...నిజం!"

"నోర్ముయ్.

"నోరు మూస్తే సారా కంపు రాదు... ఆ కంపు నా కిష్టంబాబు. సారా తాగారని తెలీకుండా ఉండటానికి మీరు నోరుమూసుకోవాలి గాని నాకా అవసరంలేదు."

"షటప్."

"సర్లెండి. రెండ్రూపాయలు జేబుకోవేశా.. హుండీలో డబ్బులు మస్తుగానే ఉన్నాయే. మీ వంతుకొచ్చిన లాడ్జింగుల్లో మీకు మంచి సంపాదనే. ఆస్తి పంచుకున్నట్టే ఈ లాడ్జింగుల్లో డబ్బు సంపాయించటంకూడా, భలేపంచుకుంటారండీ మీరు!"

నోర్ముయ్."

"ఎన్ని సార్లు నోర్ముయ్య మంటారు! అరెరె ... తూలుతున్నారు ... కూచోండి... ఊఁ ... నా నడుమే దొరికిందా ఆధారం మీకు!"

"అ...వు...ను."

"మత్తుగా మీ మాట భలేగా ఉందండీ... దేవదాసులో నాగేశ్వరావ్ మాటలాగ!"

"సర్లే! మీ ప్రొప్రైటర్ ఇంకా రాలేదేం!'

"రాకపోతేయేం! నే నున్నాగా! ..... దబ్బిద్దాంగా ..తర్వాతరండి... నే నొక్కతెనే ఉంటామరి."

'ఊఁ! నే వెళ్తున్నా అయితే."

'మళ్ళీ వస్తారుగా......ఓహో భలేవారే మీరు! ముద్దుకావాలని చెప్పరాదూ...... ఇస్తాగా...వెళ్తున్నానని అట్లా నిలబడ్డం ఎందుకూ...ఏదీ . చాలా .అరె...అబ్బ .. అంత గట్టిగా గుండెల కదుముకుంటే ఊపిరాడక ఛస్తా."

"రోజూ చావటంలా!"

"అవును... అట్లా చచ్చే ఇట్లా బ్రతుకుతున్నా...నేననే ఏముంది ... మా లాంటి వాళ్ళంతా అంతే!"

"సరే...నేను వెళ్తున్నా."

"వెళ్ళండి. బాగా రాత్రయింది మరి... వస్తారుగా మళ్ళీ!"

"ఊఁ ,"

"అరెరె! తూలుతున్నారు ... రిక్షాని పిలవనా!"

"వద్దు .సైకిలుంది బయట."

"లైటుందా! సరిగా తొక్కగలరా! ఇంకెన్ని లాడ్జింగులకు వెళ్ళాలో మరి..."

"నోర్ముయ్."

"ఊఁ!'

'వె...ళ్తున్నా."

* * *

"వెర్రి దద్దినోడా! ఎప్పుడూ ఇదేవరస"!

ఎగరెయ్యి స్వాతంత్ర్య జెండా

— సి. విజయలక్ష్మి

దేశ దేశాలను దోచుకొని
జాతి వలస వర్గ దోపిడీల ద్వారా కొల్లగొట్టి
యుద్ధాలూ ఆయుధాలూ కుట్రాకుహకాల ద్వారా ఆర్జించి
తెగబలిసి కంటికీ ఒంటికీ పట్టిన కావరం
ప్రళయదారుణ బీభత్స నృత్యం చేస్తోంది
ఈ తెలుపూ ఈ నలుపూ ఈ కావరం కలిసి రూపుదాల్చి.
నిట్ట నిటారుగా నిలబడున్నవా డెవడు?
వాడు నీచత్వం కన్నా నీచుడు
కుట్ర కన్నా ఖూనీకన్నా హీనుడు
శ్వేతజాతి దురహంకారం నరనరాన
జీర్ణించుకపోయిన కటిక కుటిలుడు
అమెరికన్ సామ్రాజ్యవాద దుర్మదాంధత
అణువణువునా జీర్ణించుకపోయిన దుర్మార్గుడు
జీసస్ భక్తుని వేషంలోవున్న జూడాస్
గోండ్రు కప్పలా నోరు తెరచుకొని
నర రక్తం త్రాగేందుకు వ్యాఘ్రంలా గాండ్రిస్తున్నాడు
ఆగడంచేస్తూ కాగడాలా మండుతున్నాడు
మాక్స్‌వెల్ టేలర్ నామధేయుడు. నాజీ హిట్లరు అమెరికన్ శిష్యుడు
భూమీ భుక్తీ చదువూ సంస్కృతీ
పేద అబ్బగాడి సొమ్ము మాత్రమేనని ప్రకటిస్తున్నాడు

దక్షిణ వియత్నాం ఆ బాలగోపాలాన్ని ఆహుతి జేస్తానని హుంకరిస్తున్నాడు
తరతరాలు బానిసలుగా జాబాలి తనయులుగా
కటిక దరిద్రులుగా అతి నికృష్టమైన బతుకు బరువును
కంచర గాడిదల్లా మోసిన మీపైన
అబ్రహాం లింకన్నీ నీగ్రో బానిస విమోచనోద్యమాన్నీ
అమెరికన్ ప్రజాస్వామ్య వ్యవస్థా చరిత్ర నుండి తుడిచిపెట్టి
సిగ్గూ యెగ్గూ లేకండా స్వేచ్ఛా మంత్రాన్ని జపించే
ప్రపంచ గుత్తపెట్టుబడిదార్ల భూతల స్వర్గం
పరమోత్కృష్ట ప్రజాస్వామ్యదేశం
సమస్త సాయుధ సంపత్తిలో విరుచుక పడిందా?

నేటి అమెరికా వాషింగ్‌టన్ లింకన్‌ల దేశమా?
లేక మనుషుల్నినరపశువుల్లాకొని అమ్మే బానిస యజమానుల సొంతకోశమా!!
ముక్కు పచ్చలారని కన్నెల్ని నడిబజార్లలో చెరిచే నాగరికత
ప్రతి అయిదు నిమిషాలకి వొక్క హత్యగావించే జాతి
పట్టపగలే దోపిడీలూ దొమ్మిలూ గావించే దారిదోపిడీగాంగ
"జువినైల్ డెలిన్‌క్వెన్సీ" రంగరించుకొన్న సంస్కృతి
అర్ధదిగంబర శరీరాలతో రాత్రింబగళ్ళు
క్లబ్బుల్లో తాగి తందనాలు దొక్కే తాగుబోతుగాళ్ళు
మీరు హత్యలకి అనాగరికతకి
మారుపేరుగా మారారని కారుకూతలు కూస్తోన్నారా?
కొంపాగోడూ లేక కూడూ నీళ్ళులేక
మానాన్ని సైతం దాచుకోడానికి నోచుకోక
పెంటలోని పురుగుల్లా దీపంలో శలభాల్లా
అమెరికనుల మదోన్మత్త అధికారం బూట్లక్రింద
అనుక్షణం అణగారే వియత్నాం ప్రజలారా!
ఆ పేదవ అర్ధాకలి అనునిత్యం వెంటాడగ
అమానుషంగా దోచుకోబడి నగ్నంగా హింసింప బడుతోన్న
అశేష శ్రామికవర్గ వీరులారా నా సహోదరులారా
లుముంబా పాల్‌రాబ్సన్ హోచిమిన్ శిష్యులారా.

మీ గాధలు మీ బాధలు మీ బతుకులు నేనెరుగుదు
పత్రికల్లో చదివానయ్యా నేను జ్వలిస్తోన్న కళ్ళతో
నరరూప రాక్షసులు కత్తులతో మీ పొత్తికడుపుల్ని చీల్చుకొంటే
ఫోటోల్లో చూదానయ్యా మండుతూన్న వొళ్ళుతో
నా గుండెరక్తపూ కన్నీరూ కలిపిన కొత్త సిరాతో
మీ పరమ నికృష్ట బాధల కన్నీటిగాథ రాస్తున్నా
మానవ స్వాతంత్ర్య చరిత్రలో మాయని మచ్చగా మారిన
పైశాచిక దౌర్జన్యకాండని ప్రస్తావిస్తున్నా.

పోలీసు కుక్కల్ని వుసిగొలిపి
తేళ్ళనీ కోళ్ళనీ వేటాడినట్లు వేటాడు తోన్నారా?
అమెరికను సామ్రాజ్యవాదుల తెగబలిసిన దీర్ఘ కాయాల్లాంటి మోర్టారులతో
మీ కొంపాగోడుని దగ్ధపటలం గావిస్తోన్నారా?
జైళ్ళలోకుక్కి ఉక్కు బూట్లతో తొక్కుతున్నారా?
వెంటాడి వేటాడి కొట్టి తిట్టి తన్ని తగిలేస్తోన్నారా?
అమెరికన్ సామ్రాజ్యవాద కిరాతకులు కోట్లడాలర్లు కుమ్మరించినా
అనంతకోటి మారణాయుధాల్ని వొళ్ళుమ్మడిగా దిమ్మరించినా
ఏరోప్లేన్లు, టేలర్ ప్లాన్లు,
అమెరికన్ కబంధుల మోచేతి గంజినీళ్ళు తాగి బూట్లు తుడిచే
ప్రపంచ పరివ్యాప్తంగావున్న సైగాన్లు
దిష్టిబొమ్మల్లా నేల కూలిపోతాయని
ప్రజ గెలుస్తుందని ఇల నిజం నిలుస్తుందని
ప్రపంచ పీడిత తాడితులకి మీ విముక్త సమరం వేనోళ్ళ రుజువు చేస్తో.

యుగయుగాల దాస్యంలో భగభగమని మండినట్టి
మీ తాతల మీ తండ్రుల మీ తమ్ముల జీవితాలు
మీ అమ్మల అమ్మమ్మల మీ ఆలుల జీవితాలు
ఉగ్రంతో ఉరకలెత్తి నేటిరూపు దాల్చాయా?
రాబందులు కబంధులూ రక్తం పీల్చుక తాగగ
మీ తాతలు మీ తండ్రులు నిర్మించిన పసిడి భూమిని
పందికొక్కు మూకలన్ని పంచుక పడి తింటోంటే
డాలర్ విషకోరల్లో ధనస్వామ్య కీలల్లో
పడి నలిగిన ప్రవహించిన వేడి రుధిర ధారలన్నీ
మీ రూపం ఈ రూపం మీ రూపం ఎత్తినవా?
వియత్ కాంగ్ గెరిల్లాల్ని తుపాకులతో కాల్చినా
కత్తులతో కటార్లతో పొత్తికడుపు చీల్చినా
మీ స్వేచ్ఛాకాంక్ష నేటి పీడిత జాతికి మకుటం
మీ స్వేచ్ఛావాంఛ నేటి శ్రామికవర్గ కిరీటం
డాలర్ నరపశువులు ధనికవర్గ రాక్షసులు
సేనల తరలించినా విమానాల నురికించినా
ముక్తికోరకు భుక్తికోరకు మీరు సల్పు మహోన్నత పోరాటం
విశ్వ ప్రజా సాహితిలో రాస్తాను రాస్తాను
రక్తంతో కన్నీటితో రుధిరంతో రాస్తాను
విశ్వపు నలుదిక్కులన్నీ ప్రతిధ్వనించే పగిది
వీరుల్లా విజయుల్లా విప్లవ శంఖారావం
పూరించుడి వినదించుడి
మరణిస్తే స్మశాన భూగర్భపు స్వర్గం
జీవిస్తే వర్గరహిత సంఘ స్వర్గం
మిమ్మల్ని తుడిచివేయడానికి సిద్ధపడ్డ యుద్ధోన్మాదులు
ముడిచివేత కార్యక్రమంలో నిమగ్నమై వున్నారు
సమస్త జాతీయ విముక్తి ఉద్యమాల్ని రక్తపు టేర్లలో ముంచెత్తుతున్న
మానవ స్వాతంత్ర్య శత్రువుల్ని నిర్దాక్షిణ్యంగా తరిగివేయండి
ఆధునిక జాతీయ విముక్తి మహాప్రస్థాన యాత్రలో
అపూర్వ చరిత్రను సృష్టించిన దీన్-బీన్-పూని
మరపించే బీన్ హోవాల్ని వేలాదిగా సృష్టించండి
ఆసియా ఆఫ్రికా లాటిన్ అమెరికాల్లో సాగుతోన్న
భీషణ సమరాలకి కాంతిని ప్రసరింపజేయండి
అమెరికన్ సామ్రాజ్యవాదుల గులాం సైగాన్ ప్రభుత్వాన్ని కూలదోయండి
రెండు ముక్కలుగా చీల్చబడ్డ మీపవిత్ర మాతృభూమిని ఏకీకృతం చేయండి
రక్తాన్ని చిందించి నెత్తుర్ని పారించి
అడుగడుగునా రుధిర వారల్ని పోయండి
జాతి స్వాతంత్ర్యాన్ని రక్షించి తీరండి
భూమికై భుక్తికై పరదాస్య ముక్తికై
ప్రతి రక్త బిందువులో ప్రళయాగ్ని సృష్టించి
వీరులూ ధీరులూ విక్రమోన్నతులూ
యువకులూ యువతులూ గర్భిణీ స్త్రీలూ
ఈటెతో కర్రతో బల్లెంపుచేత్తో
జాతిమత భేదాల అడ్డుగోడలనన్ని
నిలువంత పెకలించి విర్చిపోరాడండి
ఒక అంగుళం భూమి చేజారిపోయినా
అడుగడుగునా పోరి హతమార్చి తీరండి
బొందెలో జీవమ్ము వున్నంత వరకూ
శాత్రవుల గుండెల్ని చీల్చి చెండాడండి

ఎగరెయ్యి స్వాతంత్ర్య జెండా - ఆ పిదప
తరిగెయ్యి శాత్రవుల గుండె
కట్టుమోయ్ వీర కంకణము - అపిదప
పట్టుకో తెగినట్టి శత్రు శిరము.

గ్రంథసమీక్ష

రంగభూమి

(నవల)
రచన: శ్రీ ప్రేమ్‌చంద్
అనువాదం:
శ్రీ సుంకర, శ్రీ ఆలూరి, శ్రీ కౌముది.
వెల: రు. 13-50 లు
ప్రచురణ:
విశాలాంధ్ర ప్రచురణాలయం విజయవాడ-2

మున్షీ ప్రేమచంద్ సుప్రసిద్ధులైన హిందీ రచయిత. గోదాన్, కర్మభూమి రంగభూమి వరదాన్, సేవాసదన్ మొదలయిన నవలలు రెండు వందల వరకు కథలు వ్రాశారు జాతీయ భావాలను సమర్థిస్తూ సమాజంలో కుళ్ళును, మనోమాలిన్యాన్ని విశేషించి నూతన విలువ కోసం పర్యవేక్షణ సాగించిన రచయిత.

ఆయన రచనలలో ఒకటయిన రంగభూమి అనే నవలకిది తెనుగు అనువాదం.

వారణాసి సమీప లోని పాండే పురాన్ని. ఆ గ్రామానికి చెందిన అంతిమకులజుడు సూరదాసు అనే గుడ్డివాని గుడిసెలోనూ ప్రేమ్‌చంద్ రంగభూమిగా తీసుకొన్నారు.

దాని చుట్టూ గ్రామీణ ప్రజల ఆశలు అభిమానాలు, మమతలు, ద్వేషాలు, వివరంగా చిత్రించారు

పాండేపురాన్ని ఆనుకొని సూరదాసుకు అయిదారెకరాల బంజరు వుంది. దానిని గ్రామస్థులు గ్రామ కంఠంగా ఉపయోగించుకొంటున్నారు ఈ పొలాన్ని కొనేసి అక్కడ సిగరెట్ ఫ్యాక్టరీ కట్టాలని జాన్ సేవక్ అనే దేశీయ క్రిస్టియన్ పెట్టుబడిదారు ఆలోచనా ప్రయత్నమూను

గ్రామస్తులకు ఎంతో ఉపయోగపడుతున్న తన పెద్దల ఆస్తిని సూరదాసు అమ్మడానికి నిరాకరిస్తాడు. ఆ ఘర్షణలో దేశీ - విదేశీ పెట్టుబడిదారీ భావాల సంఘర్షణం. జమీందారీ-పెట్టుబడిదారీ భావాల సంఘర్షణ, సామ్రాజ్యవాద-జాతీయ భావాల, ప్రాచ్య - పాశ్చాత్య సంస్కృతీ ప్రభావాల సంఘర్షణా వివిధ దశలలో ఆటు పోటులుగా పని చేస్తాయి

సూరదాసు భూమిని జాన్‌సేవక్ ఎట్టకేలకు స్వాధీనం చేసుకోగలిగేడు.

అతని దృష్టి పాండేపురం మీద నే పడింది.

ఒక్క వ్యక్తి భూమిని స్వాధీనం చేసుకోవడం వేరు, దానికి కలిగిన ప్రతిఘటన స్వభావంవేరు. గ్రామాన్నేఖాళీచేయించేటందుకు ప్రయత్నించడంలో వచ్చిన ప్రతిఘటన స్వభావం వేరు.

ఈ రెండో దశ నాటికి గ్రామీణ ఆర్థిక పరిస్థితులు మారేయి పట్టణ, పారిశ్రామిక ప్రాంతాల విశ్లథ నైతిక జీవిత ప్రభావాలు సమాజాన్ని అప్పుడే కమ్ముకున్నాయి. విదేశీ ప్రభుత్వమూ, దేశీ స్వార్థపరవరాలూ పరస్పరం పొత్తుతో దోపిడీ నడుపుతున్నారు.

అయినా ప్రతిఘటనకూడా మరో మెట్టు ఎక్కింది. దానికి రాజకీయ స్వభావం వచ్చింది దానిని నడిపేటందుకు రాజకీయాదర్శాలతో సేవాసమితి కూడా రూపొందింది.

పెట్టుబడిదారీ సమాజపు అవసరాలను భూస్వామ్య యుగ వ్యవస్థలతో కాలం గడిపి వుంచలేరు. పాండేపురం ఎత్తివేయబడింది. సూరదాసు భూమి లాగే అతని కుటీరం కూడా ఆ సమాజపు యంత్రపు కోరలకు చిక్కి గుండమైపోయింది.

తన భూమి కోసం, హక్కుల కోసం ఏకాకిగా చివరంటా నిలబడిన సూరదాసు విగ్రహం ఆ కుటుంబాలతో ఆ రంగ భూమి చరిత్రకు ప్రతిబింబంగా నిలబడి వుంది.

"మేము ఓడాం. కాని ఆట సలాన్ని వదిలి పారిపోలేదుగా. పిరికి పడలేదే. ఏడవ లేదే. మోసం చేయులేదే. కేవలం ఓడిపోయాం. అంతేగా. కొంచెం విశ్రాంతి తీసుకొని మళ్ళీ ఆడతాం. ఈ మాటూ ఓడతాం. మళ్ళీ ఆడతాం, అనేకమార్లు ఓడుతాం. ఓడుతూనే ఆటలోని మెలకువలను నేర్చుకుంటాం. ఒకనాడు నిన్ను ఓడించేస్తాం. "

— అంటూ మృత్యుముఖంలో సూరదాసు వెలిబుచ్చిన అనంత ఆశావాదానికి అది ప్రతిబింబం.

సూరదాసు భూమినీ, పాండేపురం గ్రామాన్నీ స్వాధీనం చేసుకొనడానికై విదేశీ ప్రభుత్వ చట్టాల సహాయంతో, పెట్టుబడిదారు జాన్‌సేవక్ సాగించిన ప్రయత్నాల ప్రాతిపదిక మీద శ్రీ ప్రేమ్‌చంద్ మన ప్రాచీన ఔన్నత్య ప్రబోధం వైపు తిరిగారు. హిందూమత, హిందూ ధర్మాల ఔన్నత్య ప్రకర్షను స్మరించేరు. భూస్వామ్య శక్తుల్నీ, ఆనాటి భావనల్నీ సమర్థించడంలో ఆయన తమ దృక్పథ వైశాల్యానికి పరిమితులు కల్పించుకొన్నారు. ఒకవిధంగా తమ ఆలోచనలకు తామే బంధాలు తగిలించుకొన్నారు. సేవాసమితి కార్యకలాపాలు, దాని నిర్వహణకై రావలసిన ధన-జనస్తోమకు విషయమై ఆయన తీసుకొన్న దృక్పథానికి వుదాహరణం.

—రామమోహన్

* * *

బ్రతుకు భయం

రచన: శ్రీ కొడవటిగంటి
ప్రచురణ నవోదయ, పబ్లిషర్స్ విజయవాడ 2
మూల్యం: రెండు రూపాయలు

బ్రతుకంటే చచ్చేంత భయంతో బ్రతుకుతుంటారు చాలామంది. షేక్స్‌పియర్ చెప్పినట్టు ఒక్కొక్కళ్ళు తమ జీవితకాలంలోనే ఎన్ని వందల, వేలసార్లు చస్తుంటారో చెప్పడం కష్టం. అలాంటివాళ్ళు బ్రతుకుతున్నారనటం కంటే (విధిలేక) చచ్చినట్లు బ్రతుకుతున్నారనడం మంచిది.

ఈ 183 పేజీల కథ అలాంటి ఓ సీతప్ప గురించింది.

అలనాడు పార్వతీదేవి ఒట్టి పిరికిముద్దతో వినాయకుణ్ణి సృష్టించినట్లే ఒట్టి పిండిముద్దతో యీమనిషిని రచయిత తయారు చేశారంటారు కుటుంబరావుగారి సీతప్పను పాఠకులకు పరిచయంచేసిన శ్రీమతి భానుమతి రామకృష్ణ.

సీతప్పవట్టి పిరికి సజ్జు పట్టపగలు కండ్లు తెరుచుకొని రోడ్డువెంట నడవడమన్నా అతనికి భయమే. అందుకని కండ్లుమూసుకొని వెళుతూ అంతా ఆ శ్రీరామ చంద్రుడి దయ (భానుమతి గారి అత్తగా రెదురొచ్చి శ్రీరామచంద్రుడేమిటి నీ పిండాకూడు, అంతా 'ఆ ఏడు కొండలవాడి మహిమ' అని దబాయించినా సీతప్ప గమ్మున ఒప్పేసుకోగల్డు) అనుకుంటూ పోయేతంటు.

సీతప్పకు దేవుళ్ళంటేనే కాదు, మనుషులన్నా భయమే. శకునాలంటే పట్టింపు జాస్తి, రమణమహర్షి ఆశ్రమంవాళ్ళురాకారు'అవటాని నవగ్రహ కూటమివచ్చి మద్రాసుమీదికి వెయ్యి నిలువుల ఉప్పు నీరొచ్చి పడుతుందని వూరు విడిచి ఉడాయిస్తాడు. అంత పిరికివాడుగదా, ఆశలూ, స్వార్థమూలేని మనిషి అనుకునేరు అతణ్ణి. నీరు తీశాక మద్రాసు తిరిగొచ్చి యిళ్ళస్థలాలు చౌకగా కొనేసి, యిళ్ళుకట్టి అద్దెకిచ్చి బాగుపడొచ్చని ఆశపడ్డాడు.

అపీసరుగారి పదివేల నగకట్టు ఒక్కరాత్రి తన యింట్లోఅట్టి పెట్టుకోవాల్సివస్తే. దొంగలొస్తారేమో నని తనూ తనభార్యా ఆ రాత్రంతా జాగారం చేస్తారు.

సీతప్ప తన కొడుకునూ కూతుర్ని కూడా అచ్చు తన లానే తయారు చేశాడు. అయితే వాళ్లిద్దరూ నిత్యజీవితం ప్రసాదించేగట్టి ముట్టి కాయలు తిని మనుషులవుతారు.

మన మధ్యమనకే తండలాల సీతప్పల్ని (మనలో దాగున్న సీతప్పల్నికూడా) అద్దంలో లాగా చూపెట్టారు రచయిత.

ముద్రణ, బాపూ రాసిన టైటిల్ కూడా ముచ్చటగా వున్నవి.

—కు.ల.

* * *

వక్రించిన సరళరేఖలు

రచన: శ్రీ కె. ఆర్. కె. మోహన్
వెల, 3-00

సరళంగా, సవ్యంగా సాగవలసిన జీవితాలు, ఏవో అవాంతరాలవల్ల వక్రించి, చివరకు తిరిగి సమరేఖలు కావటం ఇందులో ఇతివృత్తం.

కూతురు పెండ్లి ఎక్కడ తప్పిపోతుందో అనే ఆదుర్దాతో, వెంకట్రావు - బ్యాంకు కౌంటర్ వద్ద సుందరామయ్య చేతినుండి 15 వేలను అపహరిస్తారు. అధనం ఆఫీసులో జమ కట్టకపోతే తానే అపరాధినని అధికారులు అనుమానిస్తారనే భయంతో, సుందరరామయ్య పరారై, కథాంతానికిగాని, భువనేశ్వర్‌లో ప్రత్యక్షంకాడు.

ఈలోగా సుందరరామయ్య భార్యకాంతమ్మ కూతురు.అనూరాధ నానా బాధలు పడతారు తన వలనగదా ఈ కుటుంబం ఇంత బాధలు పడుతున్నదని పశ్చాత్తాపపడి వెంకట్రావు,రాజారావు

(మిగతా 4 వ పేజీలో)

శ్రీనివాస అమ్రుప్రొడక్షన్సు 'మాంగల్యమే మగువధనం'లో గీతగా దేవిక

మాంగల్యమే మగువ ధనం

దానధర్మాల మూలంగా తన ఆస్తి వంతా పోగొట్టుకొని, దొంగసరుకుల వ్యాపారంలో, ఒక పరిస్థితిలో, భాగస్వామియై తిరిగి లక్షాధికారిగామారి, అనుమానాస్పదపరిస్థితులలో హత్యారోపణకు గురైన భర్త పరమశివం (ఎస్. వి రంగారావు); భర్తను దైవసమానంగా భావించే భార్య గౌరి (ఎం. వి. రాజమ్మ) కథయిది. ఆరోపణలన్నీ అభియన అబద్ధమని తేలడంతో తమ ఇద్దరు కుమారులను, ఇద్దరు కోడండ్లతోసహా తిరిగి కలుసుకొనడంతో కథ ముగుస్తుంది.

పరమశివంగా రంగారావు, గౌరిగా ఎం. వి. రాజమ్మ నటన బాగుంది.

నిర్మాణం: శ్రీనివాస అమ్రుప్రొడక్షన్స్
దర్శకుడు: పి. మాధవన్
మాటలు, పాటలు: అనిసెట్టి
సంగీతం: కే. వి. మహదేవన్
పెండ్యాల, శ్రీనివాస్
ఛాయ: పి. ఎన్. సుందరం
విడుదల: అపరాజిత
నేపథ్యగానం: ఘంటసాల, సుశీల, కె. అప్పారావు. ఎల్. ఆర్. ఈశ్వరి.
నటీ నటులు: శివాజీ గణేశన్, దేవిక, ఎస్. వి. రంగారావు, ఎం. వి. రాజమ్మ, ఎం. ఎన్. నంబియార్, సుందరీబాయి, ఆర్. ముత్తురామన్, జయంతి, వి. కె. రామస్వామి, కుమారి దేవర్, సరస్వతి, కణ్ణన్ మొదలగువారు.

'అభిమన్యు'లో పెద్దఎత్తున యుద్ధదృశ్య చిత్రీకరణ

అభిమన్యుని వీరోచిత కార్యాలను, ధైర్య సాహసాలను విశదపరుస్తున్న రాజలక్ష్మీవారి పౌరాణికచిత్రం 'అభిమన్య' శరవేగంతోతయారవుతున్నది. మహాభారతగాథలోనిముఖ్యఘట్టాలను ఆధారం చేసికొంటూ, అభిమన్యుని ధైర్య పరాక్రమాలను యీ చిత్రంలో సజీవంగా సృష్టిస్తున్నారని అంటున్నారు.

తెలుగు చిత్రరంగంలో నాలుగు కాలాల పాటు నిలిచే కళాఖండంగా దీనిని రూపొందించేందుకు నిర్మాతలు, దర్శకులు తీవ్రమైనకృషిని కొనసాగిస్తున్నారని తెలుస్తున్నది.

నేత్రపర్వమైన, గంభీరమైన సెట్టింగుల తోను, చక్కని దృశ్య సంపదతోను ఈచిత్రం త్వరితగతిని ముస్తాబు అవుతోంది.

ఇందులో అభిమన్యుడుగా శ్రీ శోభన్‌బాబు, ఉత్తరగా కాంచన నాయకా నాయికి పాత్రలను ధరిస్తున్నారు.

కురుక్షేత్ర మహాసంగ్రామాన్ని, రమ్యంగా చిత్రీకరించేందుకు చురుకుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ యుద్ధ సన్నివేశాలు భారత దేశంలోని తెలుగు చిత్రరంగ చరిత్రనే తీర్చి దిద్దగలవని భావిస్తున్నారు. కౌరవ పాండవ సంగ్రామాన్ని చిత్రీకరించేందుకు, తొలిసారిగా ఇండియాలోని చిత్రపరిశ్రమకే గర్వకారణంగా దాదాపు పదివేలమంది నటులను ఎన్నిక చేసుకొంటున్నారు. ఇంకా, వందలాది గుర్రాలు, 50 ఏనుగులు 150 రథాలూ కూడా ఉపయోగించబడతాయి. ఈ సంగ్రామ సన్నివేశాన్ని ఇంకా హృదయంగమంగా చిత్రీకరించేందుకు ఆకాశంమీదినుంచి విమానంద్వారాకూడా కొన్ని భాగాలను చిత్రీకరించాలని నిర్మాతల యోచన

ఇంతవరకు 12 వేల అడుగుల చిత్రం పూర్తి అయింది. తెలుగు భాషలో నిర్మింపబడుతున్న యీ చిత్రంలో అగ్రశ్రేణి తారలు నటిస్తున్నారు. శ్రీ కె. వి. మహదేవన్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. శ్రీ సముద్రాల రచనచేశారు. శ్రీ వి. మధుసూదనరావు దర్శకులు, ట్రిక్ ఫోటోగ్రఫీ నిపుణులు శ్రీ రవి ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తున్నారు. నిర్మాతలు సుందరలాల్ నహతా, డూండీ.

ఈ నెల 26 న విడుదల కానున్న చందమామ ఫిలిమ్సువారి 'దొరికితే దొంగలు'లో జమున

సినిమా

ఆలయవారి 'పీలునామా'

తెలుగులో నిర్మించబడిన పూర్తి సస్పెన్స్, డిటెక్టివ్ చిత్రం 'పీలునామా' పూర్తి అయ్యే దశలో పడిందని తెలుస్తున్నది. ఇది తెలుగు భాషలో, డిటెక్టివ్ చిత్రంగా మంచి సంచలనం రేపగలదంటున్నారు ఇందులో జగ్గయ్య, బాలయ్య, ప్రభాకరరెడ్డి, పద్మనాభం, చదలవాడ, కృష్ణకుమారి, గీతాంజలి, స్వర్ణ మొదలగువారు నటించారు.

డిటెక్టివ్ చిత్రాలలో ఏదో ఒక నిగూఢమైన అనుమాన భావనం వుండట రివాజు అయినట్లే ఇందులోకూడా మోతీ మహల్ అనబడే భయంకరగృహంఒకటివుందట, ఇందులోనుంచి భయగీతం వినబడుతూ వుంటుందట, ఆ భవనంలో ఒకటి తర్వాత ఒకటిగా రెండుహత్యలు జరిగాయట, అసలు అవి హత్యలో కావో; ఎవరు వీటికి కారణమో ఆఖరుకుగాని దర్శకుడు "హమ్మయ్య" అనిపించిగాని మరీ తెలియజేస్తారట.

ఇందులో నైట్‌క్లబ్ నర్తకిగా గీతాంజలి ఒక మంచి చలాకీ వేషం వేసింది.

శ్రీ కె. హేమాంబరధరరావుగారు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి మాటలు: పినిశెట్టి; పాటలు: సి నారాయణరెడ్డి, కొసరాజు, దాశరథి; ఛాయ: ఎం. జి. సింగ్; కళ: రాజేంద్రకుమార్, నిర్మాత: ఎం. కె రెడ్డి. విడుదల: గౌతమి.

"కీలుబొమ్మలు"

హైదరాబాద్ మూవీస్‌వారు తయారుచేసిన "కీలుబొమ్మలు" చిత్రం తయారై విడుదలకు సిద్ధంగావుంది.

చేతిలో పైసా వున్నప్పుడు విలువకొనలేక చేతిలో లేనప్పుడు పైకి చెప్పుకొనలేక నలిగిపోయే మధ్యతరగతి ప్రజల మనస్తత్వం గురించిన ఈ చిత్రంలో జమున, జగయ్య, వాసంతి, గీతాంజలి, రాజబాబు మొదలగు వారు నటించారు.

శ్రీ సి. ఎస్. రావు దర్శకత్వాన తయారై 1964 ఆఖరులో సెన్సార్‌కూడ అయిన ఈ చిత్రం. నిరుపమాదేవి రచన "అన్నపూర్ణ మందిర్" అన్న బెంగాలీ నవలను ఆధారం చేసుకొన్నట్టిది

స్క్రీన్‌ప్లే: కె ఎస్. రావు; సంభాషణలు: డి. వి. నరసరాజు; నిర్మాత: గంగాధరరావు.

పోలిష్ నటి బీటా టిస్‌జ్కీవిట్ భారతదేశంలో తీస్తున్న చిత్రంలో అలెగ్జాండర్ కూతురుగా నటించుతోంది, పోలిష్ చలనచిత్రరంగంలో కొద్దికాలంలోనే ప్రఖ్యాతివహించింది.

బాంకాక్‌కు రాజకుమార్ పయనం

రాజశ్రీ ప్రొడక్షన్స్ డైరెక్టర్ శ్రీ రాజకుమార్ బర్జాత్యా బాంకాక్‌లో భారత్ చలనచిత్రోత్సవాలకు హాజరయ్యేందుకు బుధవారం నాడు వెళ్ళారు. అక్కడ వారి "దోస్తీ" చిత్రం ప్రదర్శిస్తారు. తిరుగు ప్రయాణంలో ఆయన ఇండో చైనా, మలేసియా, ఫిలిపీన్స్ మీదుగా స్వదేశం వస్తారు.

మధు పిక్చర్సువారి జానపదం షూటింగ్

శ్రీ విఠలాచార్య దర్శకత్వం క్రింద మధు పిక్చర్స్‌వారు నిర్మించ సంకల్పించిన రెండవ జానపద చిత్రానికి సంబంధించిన షూటింగు ఫిబ్రవరి 22 నుండి ప్రారంభించి ఈ నెలాఖరు వరకు జరుగుతుంది. ఇంతకుముందు ప్రధాన పాత్రధారి కాంతారావు, నెల్లూరు పహిల్వాన్ కాంతారావుల మధ్య ముష్టియుద్ధాన్ని చిత్రీకరించారు.

ఈ చిత్రంలో కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల బాలకృష్ణ, సూర్యకళ, ముక్కామల పహిల్వాన్ కాంతారావు, సత్యనారాయణ, విజయ మొదలగువారు నటిస్తున్నారు.

దర్శకత్వం: విఠలాచార్య, సంగీతం కోదండపాణి, రచయిత: జి. కృష్ణమూర్తి, పాటలు, దాశరధి, సి. నారాయణరెడ్డి, నిర్మాత: మల్లికార్జునరావు విడుదల నవయుగ.

విజయరాణి ఫిలింస్‌వారి 'ముగ్గురమ్మాయిలు. మూడు హత్యలు'లో నంబియార్, రాజసులోచన

'అంతస్తులు'

జగపతి వారి "అంతస్తులు" ముగింపు దశలో పడినా ఇది మే నెలలోగాని విడుదల కాదని తెలుస్తున్నది. మొత్తం ఎనిమిది పాటలున్న ఈ చిత్రంలో 6 పాట ఇక చిత్రీకరించబడవలసి వున్నవి. సంభాషణల భాగమంతా చిత్రీకరించబడింది. నిర్మాణమైనంతవరకు ఇప్పటి కిది 14 రీళ్ళు పూర్తి అయింది. చిత్రీకరించవలసివున్న ఆపాటలలోనూ 5 పాటలను వచ్చే ఏప్రిల్‌లో జరిగే షెడ్యూలులో చిత్రీకరించ వచ్చు. ఒకటి మద్రాసులో బోట్ దొర్‌లో చిత్రీకరిస్తారు.

ఇందులో నటీనటులు నాగేశ్వరరావు, కృష్ణకుమారి, భానుమతి, జగయ్య, జి వరలక్ష్మి, గుమ్మడి, రేలంగి, రాజబాబు, నాగరాజు మొదలగువారు. సంగీతం: మహదేవన్; ఛాయ: నాగేశ్వరరావు; నిర్మాత: రాజేంద్రప్రసాద్; దర్శకుడు: వి. మధుసూదనరావు.

'సత్య హరిశ్చంద్ర'

ఎన్. టి. రామారావు, ఎస్. వరలక్ష్మి చంద్రమతీ హరిశ్చంద్రులుగా విజయవారు నిర్మిస్తున్న 'సత్య హరిశ్చంద్ర' చిత్రం ముగింపు దశలోపడినది. మార్చి ఆఖరుకల్లా పూర్తికావచ్చని అంటున్నారు. శ్రీ కె. వి. రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో యింకా ముక్కామల, రేలంగి, రమణారెడ్డి గిరిజ, రాజనాల, నాగయ్య, మిక్కిలినేని, బాలకృష్ణ నల్లరామమూర్తి, మాస్టర్ బాబు నటిస్తున్నారు. మాటలు, పాటలు: పింగళి నాగేంద్రరావు; సంగీతం: పెండ్యాల; కళ: గోఖలే, కళాధర్; ఛాయ: కమల్ ఘోష్.

తెలుగులో 'దైవత్తాయ్'

ఎన్. టి రామారావు ముఖ్యపాత్రధారిగా, 'దైవత్తాయ్' అనే తమిళ చిత్రం ఆధారంగా విజయవారు తెలుగులో సాంఘిక చిత్రాన్ని నిర్మించనున్నారు. దీనికి తాపీ చాణక్య దర్శకత్వం వహిస్తారు. మాటలు: డి. వి. నరసరాజు; పాటలు, పింగళి నాగేంద్రరావు.

'రాజద్రోహి'

పి. ఎస్. ఆర్. వారి రాజద్రోహి "చిత్రం పూర్తి అయింది, ఇందులో సావిత్రి, శివాజీ గణేశన్, టి. కె. రామచంద్రన్, వి కె. రామస్వామి, రాజగోపాల్, కరుణానిధి, ఎస్. వరలక్ష్మి, ఎం. ఎన్. రాజం మొదలగు వారు నటీనటులు మాటలు: మహారథి, పాటలు వీటూరి; సంగీతం: మహదేవన్, కర్త: దర్శకుడు, ఎ. పి నాగరాజన్.

సీలేరులో 'అల్లూరి సీతారామరాజు' నాటకం

సీలేరు, ఫిబ్రవరి 19

సీలేరు ప్రాజెక్టు సెంట్రలు ఆఫీసు గ్రౌండ్సులో ఈ నెల 10వ తేదీన శ్రీపడాల రచించిన "అల్లూరి సీతారామరాజు" నాటకాన్ని ఉచితంగా ప్రదర్శించారు. నెల్లూరు నాగమణి లాంటి నటులు, గంగరాజు లాంటి సినీసంగీత దర్శకులూ పాల్గొన్నారు.

నాటకానికి ముందు శ్రీ పడాల దాదాపు గంటసేపు ప్రసంగించారు.

విరాళాలకు పిలుపు చేయగా, కంట్రాక్టరూ, కార్మికులు, ఇంజనీర్లు ఆఫీసు గుమాస్తాలూ, బంట్రోతుల వరకూ అందరూ. దాదాపు రు. 1100 లు విరాళా మిచ్చారు.

ఈ నాటక ప్రదర్శనాన్ని "అల్లూరి సీతారామరాజు చరిత్ర" ఆంగ్లగ్రంధ ప్రచురణార్థం శ్రీ పడాల ఏర్పాటు చేశారు. దీన్ని ఎలాగైనా జరక్కుండా చూడాలని స్థానిక పోటీకమ్యూనిస్టుపార్టీయవా ప్రయత్నించి విఫలమైనారు.

త్వరలో విడుదల కానున్న డి. వి. ఎస్. 'మంగమ్మశపథం'లో జమున

తీయనిసంగీతమయమైన ప్రశాంత కథనం క్షుధిత పాషాణ్

వందల సంవత్సరాలనాటి గాథను అలంబనగా తీసుకొని, శాస్త్రీయమైన సంగీతంతో, చక్కని సస్పెన్సుతో, ఉత్తమ తరగతికి చెందిన ఫొటోగ్రఫీతో, అడుగడుగునా ప్రేక్షకుని లోభావోద్వేగాలను ప్రేరేపణ చేస్తూ సుమారు 2 గంటలకాలం రసజగతులో విహరింపచేసే ఉత్తమ కళాఖండం - రవీంద్రనాథ ఠాగూర్ విరచిత-"క్షుధిత పాషాణ్" చిత్రం.

ఈ చిత్రాన్ని ఆంధ్రదేశంలో విడుదలచేయడానికి హక్కులుకొన్న శ్రీయుతులు టి. అప్పారావు, జి. రామారావుగారలు ఇటీవల రాజమండ్రి విజయా టాకీస్‌లో పత్రికా విలేకరులకు, మరికొందరు పెద్దలకు ప్రదర్శించారు.

ఎన్ని జన్మలెత్తినా పరపరంపరాను గతంగా ఆత్మలలో ప్రేమ, అనుభూతులు గుర్తుకొస్తాయనే విశ్వాసం ఈ కథలోని సారాంశం. ఇలాంటి చిత్రాలు లోగడ చాలావచ్చి ప్రజల మన్ననలను పొందాయి. అయితే "క్షుధిత పాషాణ్" వాటన్నికంటె భిన్నమైనది అసలు కథను రచించిన రవీంద్రనాథటాగూర్‌లోనే ఆ ప్రత్యేకతవుంది.

కథ క్లుప్తంగా ఇది.

ఒక వంగ యువకుడు హైదరాబాద్ వద్ద 'బా చ' వద్దకు ఉద్యోగ ధర్మంగా వచ్చాడు అతని ఆఫీసుకు దగ్గరలోనే గల ఒక పాత కోటలో మకాం పెడతాడు. కోటి ఉద్యోగులు అది మహాభయంకరమైన స్థలమని అతనిని "నివారిస్తారు". ఆ కోట 250 సంవత్సరాల క్రితం రెండవ మహమద్ షా చే నిర్మించబడింది. ఆ కోట పూర్వం ఒక విషాద గాథకు నిలయమైనదని ప్రతీతి. ఆ కోటలో మెహర్ అలీ అనే వ్యక్తి "వెళ్ళిపొండి - ఇదంతా అబద్ధం" అనివికృతాకారంతో అరుస్తూవుంటాడు.

ఎందరు వారించినా వినకుండా అయిదు రోజుల రాత్రులు ఆ కోటలోనే గడిపాడు ఆ



రవి శ్రీ వారి "ఉక్కుమనిషి"లో హెలెన్

వంగ యువకుడు. ఈ అయిదు రాత్రులూ పూర్వకాలపు సంగీతధ్వనులు, వాద్యధ్వనులు, నృత్యదృశ్యాలు కనిపిస్తూ వుంటాయి. ఒక పదారేళ్ళపడుచు వెన్నాడుతూవుంటుంది. యువకుడికి ఏదో గుర్తువస్తున్నట్లుంటుంది. అయిదో నాటిరాత్రి యువకుణ్ని ఆ సుందరి 250 సం॥ నాటి కథాకాలంలోకి లాక్కెడుతుంది. "ఈ కనిపించే పడుచు అరబ్ దేశీయురాలు. ఈ బెంగాలీ యువకుడు 250 సం॥ నాడు ఆ కోటలోనే మహమద్‌షా ఆ స్థానంలోని చిన్న సైనికాధికారి. పైన అరబ్ దేశీయురాలిని వేలంలో కొని భారతదేశానికి తెస్తాడు. దారిలో మాతృదేశంపట్ల మమకారంతో ఆమెఆత్మహత్య చేసుకోబోతుంది. కాని యువకుడు అలా జరగనీయక తామిద్దరమూ అరబ్‌దేశం వెళదామంటాడు. యువతి అంగీకరించింది. కాని, పీషాసైనికులు ఆవిధంగా జరగనీయలేదు. మహమద్‌షా వారి ప్రేమను అంగీకరించలేదు. ఆమెను బంధిస్తాడు. సైనికాధిపతిని గుర్రానికి కట్టించి ఆవిరిస్తాడు. దానిలో గుర్రంమీదనుంచి పడి సైనికాధికారి మరణిస్తాడు.

ఈచిత్రానికి 'కాబూలీవాలా' దర్శకుడు శ్రీ తపన్‌సిన్హా దర్శకత్వం వహించాడు. అమెరికాలో సైతం భారతదేశపు ప్రఖ్యాతిగాంచిన శాస్త్రీయ సంగీతము వినిపించి మెప్పుపడసిన ప్రసిద్ధ సరోద్ వాద్యకారుడు ఉస్తాద్ ఆలీ అక్బర్ ఖాన్ దీనికి సంగీతదర్శకత్వం వహించాడు.

సత్యజిత్‌రాయ్ 'అపూర్‌సంసార్'లో నటించిన సుమిత్రాఛటర్జీ వంగ యువకుడుగాను, శ్రీమతి అనందతీముఖర్జీ అరబ్ యువతిగాను శ్రీ ఛవి విశ్వాస్ పోస్టుమాస్టరుగాను అద్భుతమైన నటనను ప్రదర్శించారు.

ఈ చిత్రం బెంగాలీ, వురుదు సంభాషణలతో నడుస్తుంది.

కంట్లోకి కలికం పడినంత కూడా ఇందులో వెకిలి దృశ్య చిత్రీకరణ లేదు.

"కైసె కహూం సజీ" అన్న పాట మరువరానిది, పంక్తిత పాఠకులను వుత్తేజ పరిచే మధుర సంగీతమది "

ఈ చిత్రం వెనిస్, కార్లోవి, మాస్కో, కైరో, బాగ్దాద్, నగరాలలో ప్రదర్శింపబడి ప్రశంసలు పొందింది 1960 లో ప్రభుత్వంచే పోటీ చిత్రంగా ఎన్నిక కాబడింది.

—బ్రహ్మానందం

హిందీ చిత్రవార్తలు

'మమతానే పుకారా'

శ్రీ నిహార్‌రంజన్ గుప్త రచించిన 'ఉత్తర ఫల్గుణి" (బెంగాలీ నవల) ననుసరించి చారుచిత్ర వారు తీస్తున్న చిత్రానికి "మమతా నే పుకారా" అని నామకరణం చేశారు. దీని షూటింగ్‌ను చాల వేగంగా పూర్తిచేయాలని నిర్మాతలు చూస్తున్నారు.

ఇందులో అత్యంత కీలకమైన పాత్రను సుచిత్రాసేన్ ('సాత్ పాకే బంధా'లో నాయిక పాత్రధారిణి) ధరిస్తుందట. తల్లి గానూ, కుమార్తెగాను ఆమె ఈ కథలో చాల ముఖ్య పాత్రను పోషిస్తుంది. ఇంకా అశోక్‌కుమార్, ధర్మేంద్ర, పహాడిసన్యాల్, ఛాయాదేవి, కాశీపాద చక్రవర్తి మొదలగువారున్నారు.

దీనికి అసిత్‌సేన్ దర్శకత్వం వహిస్తారు. శ్రీ సేన్ దర్శకత్వం వహిస్తున్న మొదటి హిందీ, మొదటి రంగులచిత్రంకూడా ఇదేనట సంగీతం: రోషన్; పాటలు: మజ్రూహ్ సుల్తాన్‌పురి; మాటలు, కిషన్‌చందర్, ఛాయ: అనిల్‌గుప్త, కళ: సుధేందురాయ్.

మే నెలకల్లా ఈ చిత్రం పూర్తి చేయాలని నిర్మాతల సంకల్పం.

తెలుగులో 'ఉత్తరఫల్గుణి'

ఇదే కథను ఆధారంచేసుకొని భరణీ సంస్థ తెలుగులో చిత్రనిర్మాణాన్ని ప్రారంభించనున్నది. ఇందులో భానుమతి ప్రముఖ భూమికను నిర్వహిస్తుంది. శ్రీ రామకృష్ణ దర్శకత్వం వహిస్తారు.

'దిల్ రుబా'

నిర్మాత ఎస్. సి. సిప్పీ తీస్తున్న ఈస్ట్‌మన్ కలర్‌చిత్రం 'దిల్ రుబా'కు గాను ఇటీవల షిల్లాంగ్, మహాబలేశ్వర్‌లలో కొన్ని దృశ్యాలను చిత్రీకరించారు శ్రీ హృషికేశ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో రాజశ్రీ బిశ్వజిత్, మహమూద్, ముంతాజ్, అఘా సేన్. ప్రాణ్ మొదలగువారు నటిస్తున్నారు సంగీతం: హేమంతకుమార్; పాటలు: కైఫే ఆజ్మీ; మాటలు: రజ్వీ; కథ: సచిన్‌భౌమిక్.

"రాముడు - భీముడు"

తెలుగులోని "రాముడు-భీముడు" చిత్రాన్ని ఈస్టుమన్ కలరులో, ఎం. జి రామచంద్రన్ బి. సరోజాదేవి నాయకా నాయికలుగా విజయవారు "యంగ వీట్టు పిళ్ళై" పేరున నిర్మించారు, ఇది బాగా నడుస్తున్నందున, దిలీప్‌కుమార్ ముఖ్య పాత్రధారిగా హిందీలోకూడ ఈ చిత్రాన్ని విజయవారు నిర్మించనున్నట్లు తెలుస్తున్నది. దీనికి తాపీ చాణక్య దర్శకత్వం వహిస్తారట. నాయికగా ఎవరు నటిస్తారో యింకా తెలియరావడం లేదు,

'మేరేలాల్'

'దోస్తీ' కథా రచయిత శ్రీ నిహార్‌రంజన్ గుప్త వ్రాసిన మరొక కథ ఆధారంగా ఎస్. ఎస్. చిత్రమందిర్ వారు "మేరేలాల్" అనే చిత్రాన్ని నిర్మించనున్నట్లు తెలిసింది. వీ రిదివరకు కలకత్తాలో నిర్మాతలు, ప్రస్తుతం వీరు కార్యరంగాన్ని బొంబాయికి మార్చారు. "మేరేలాల్"కు కూడా "దోస్తీ" దర్శకుడైన శ్రీ సత్యేన్‌బోస్ దర్శకత్వం వహిస్తారు. దీనికి కూడ లక్ష్మీకాంత్, ప్యారేలాల్‌లు సంగీత దర్శకులుగా పనిచేస్తారు ఏప్రిల్ లో పని ప్రారంభించి నాలుగునెలల్లో ముగించాలని అభిప్రాయపడుతున్నారు: నిర్మాత: అనంత సింగ్.

'హకీకత్'

భారత-చైనా సరిహద్దు సంఘర్షణ ఇతివృత్తంగా హిమాలయ ఫిలింసువారు శ్రీచేతన్ ఆనంద్ దర్శకత్వాన నిర్మించిన యుద్ధ చిత్రమిది బలరాజ్ సహానీ, నూతన తార ప్రియ, ధర్మేందర్, విజయానంద్ ఇంద్రాణీ ముఖర్జీ జయంత్, చాంద్ ఉస్మానీ మున్నగువారు నటించిన ఈ చిత్రానికి కైఫీ ఆజ్మీ పాటలు వ్రాశారు, మదన్ మోహన్ సంగీత దర్శకుడు భూపేందర్ అనే కొత్త ప్లేబాక్ గాయకుని కూడా ప్రవేశపెట్టారు. త్వరలోనే విజయవాడలోని నవరంగ్, లీలామహల్ థియేటర్లలో శ్రీ రామాపిక్చర్స్ ద్వారా విడుదల కానుంది.

భారతీయ డాక్యుమెంటరీ చిత్రాలకు అమెరికాలో ఆదరణ లభ్యం

ఉత్తమ తరగతికి చెందినవి కావడం చేత భారతీయ డాక్యుమెంటరీ చిత్రాలు అమెరికాలో ప్రజాదరణ పొందగలవని ఇటీవల అమెరికాలో పర్యటన జరిపివచ్చిన భారతీయ చలనచిత్ర వ్యవహారాల ప్రతినిధివర్గం భారత ప్రభుత్వానికి అందచేసిన నివేదికలో తెలిపింది. ఎడిటింగ్ సంక్షిప్తంగా కథానువాదం జరిగినప్పటికీ అమెరికాలో భారతీయ కథా చిత్రాలకు పెద్ద గిరాకీ లభింపక పోవచ్చునని ఈ ప్రతినిధివర్గం తెలిపిందట

ఈ ప్రతినిధి వర్గంలో భారతీయ చలన చిత్రాల ఎగుమతి సంస్థ అధ్యక్షుడు శ్రీ పి ఎస్ నాయర్, ఈ సంస్థ డైరెక్టర్లు శ్రీ అశోక్‌బోస్ శ్రీ దిలీప్‌కుమార్, శ్రీ ఎ. ఎల్ శ్రీనివాసన్ సభ్యులు. వారు ఎన్నికచేసిన 12 కథాచిత్రాలు, డాక్యుమెంటరీలను అమెరికా తీసుకొనివెళ్ళారు

భారతీయ చలన చిత్రాలకు అమెరికాలో ప్రదర్శనావకాశాల విషయమై పరిశీలించేందుకుగాను వారి పర్యటన జరిపారు.

రాజశ్రీ, కాంతారావు నాయకీ నాయకులుగా నటిస్తున్న గౌరీప్రొడక్షన్ వారి ఆకాశరామన్న"చిత్రంలో, మందారవల్లి అనే నర్తకిగా గీతాంజలిపై ఇటీవల నృత్యాన్ని చిత్రీకరించారు

శ్రీమతి పుష్పవల్లి, శారద, శ్రీయుతులు రమణమూర్తి, సత్యనారాయణ, కాంతారావు (గెస్టు) వగైరా నటించుచున్న ఎన్. కల్యాణరావు అండ్ కంపెనీవారి "పుణ్యభూమి చిత్రం యిప్పటికి 5 రీళ్ళు ముగిసింది.

యుగోస్లావియా పర్యటన

(3వ పేజీ తరువాయి)

దేశాల కార్మిక వర్గం ఈ విప్లవ శక్తులలో చురుకైన భాగం.

సోషలిస్టుదేశాల పార్టీ ప్రతినిధివర్గాలు హృదయపూర్వక సందేశాలు ఇచ్చారు. యుగోస్లావియా సాధించిన సోషలిస్టు విజయాలను ప్రశంసించారు. రాజకీయ, ఆర్థికరంగాలలో యుగోస్లావియాకు తమ దేశాలకు మధ్య పెంపొందుతున్న సహకారంగురించి నొక్కిచెప్పారు.

బెల్గ్రేడ్‌లో, పెద్ద ట్రేడ్ యూనియన్ హాల్లో యీ కాంగ్రెస్ ప్రారంభమైంది వేదిక వెనుకభాగాన బూడిదవర్ణం సిల్కు గుడ్డపైన సమస్త దేశ కార్మికులారా ఏకం కండి!" అని అక్షరాలు వ్రాసిఉన్నాయి. మార్క్సు ఎంగెల్స్, లెనిన్‌ల చిత్రాలు పెద్దవి మూడింటితో మాత్రమే అలంకరించారు. కాంగ్రెస్‌లో నాల్గు నివేదికలు సమర్పించ బడ్డాయి కామ్రేడ్ టిటో రాజకీయ నివేదిక సమర్పించారు ఇతర రిపోర్టులు కామ్రేడ్స్ కార్డెలి, రాంకొవిక్, వ్లాహొవిక్‌లు ఇచ్చారు.

స్వయంపరిపాలనా పద్ధతి

సోషలిస్టు స్వయం పరిపాలనా (సెల్ఫ్ మేనేజ్‌మెంట్) పద్ధతి గురించి తెలుసుకోవాలని మేము చాలా ఆత్రుతతో ఉన్నాం. యుగోస్లావియా సమాజంలో ఇది ప్రత్యేకం యుగోస్లావియా పరిశ్రమ, వర్తకాలలో అపోహపడుతున్నట్లుగా ప్రయివేటు యాజమాన్యం లేదు. అలా ఉన్నదని చెప్పడం తప్పుడు భోగట్టావలననే. పరిశ్రమలు, రవాణా గనులు, బ్యాంకుల వర్తకం, భూమిలో చాలాభాగం సోషలిస్టు యాజమాన్యం క్రిందకు వచ్చాయి. పోతే ఇండ్లు. భవనాలు మాత్రమే వాటిలో ఉండేవారి ప్రయివేటుయాజమాన్యం క్రింద ఉంటాయి. అందుచేత ఇతర సోషలిస్టుదేశాలకు, యుగోస్లావియాకు ఉన్న భేదం ఉత్పత్తి సాధనాల యాజమాన్యం విషయంలోకాదు. వాటిని నిర్వహించే విషయంలో మాత్రమే భేదం ఫ్యాక్టరీలు, మిల్లులు లేక క్షేత్రాలు మొదలైన వాటిని (వీటిని సంస్థలని పిలుస్తారు) ప్రభుత్వం నియమించిన మేనేజర్లచే నిర్వహించబడవు. ఆయా సంస్థల కార్మికులే, కార్మిక సమితుల ద్వారా నిర్వహించుతారు ఈ సమితులు పెద్దవి. ఒక్కో సారి వీటిలో 60 లేక 70 మంది దాకా ఉంటారు ఆయాసంస్థల కార్మికులు, ఉద్యోగులు రహస్యంగా వోటు చేయడం ద్వారా ఈ సమితులను ఎన్నుకొంటారు, ప్రతిరెండేళ్ళకూఇందులో సగంమంది రిటైర్ అవుతారు, వారిస్థానేఎన్నికలు జరుగుతాయి. కార్మిక సమితి తిరిగి ఒక చిన్న కార్యనిర్వాహక కమిటీని ఎన్నుకొంటుంది. దీనినే మేనేజింగ్ కమిటీ అని పిలుస్తారు. దీనిలో సాధారణంగా 7 నుండి 9 మంది దాకా సభ్యులుంటారు. ఇవే స్వయం పరిపాలనా సంఘాలు సంస్థల వ్యవహారాలను ఇవి నిర్వహించుతాయి. ఉత్పత్తి పథకం. పని నిబంధనలు వేతనం రేట్లు ముడి పదార్థాలను కొనడం, యంత్రాలను కొనడం, బ్యాంకుల నుండి రుణాలను సేకరించడం, సంస్థల విస్తరణకు కార్యక్రమం రూపొందించడం మొదలైన విషయాలను అవి నిర్ణయించుతాయి. అవి ఉత్పత్తిచేసే వస్తువుల ధరలను నిర్ణయించి. వర్తక సంస్థతో ఒడంబడికలద్వారా వాటి అమ్మకం ఏర్పాట్లను ఈ కమిటీలు చూస్తాయి (వర్తక సంస్థలు కూడా సమాజపరమైనవే. అవి కూడా స్వయంపరిపాలనా సూత్రంపై నిర్మించబడినవే.)

ఒకానొక మిల్లు లేక ఫ్యాక్టరీలోని కార్మికులు దానిని నిర్వహించే సంఘంలోని భాగమే గాకుండా, తిన్నగా మేనేజర్లకూడా. యావత్ సమాజ సాధారణ ఆర్థిక పరిస్థితి అభివృద్ధిపైన మాత్రమేగాక, ఉత్పత్తి అభివృద్ధిపైన, ప్రత్యేకంగా తమ స్వంత సంస్థల పెంపుదలపైన తమజీవితాభివృద్ధిఆధారపడివుంటుంది. అందుచే ప్రతి సంస్థలో పనిచేసే కార్మికుడూ అందరి లాభనష్టాలు తమవిగా భావించవలసి వస్తుంది.

సంఘపు కేంద్రీకృత ఆదాలో వీరి వంతు రెండురకాలుగా ఉంటుంది. రుణాలకు బ్యాంకుకు వారు చెల్లించే వడ్డీ, అది 6 శాతం రెండవది వారి మొత్తం ఆదాయంలో 15 శాతం వారు సమాజానికి అంటే కేంద్రీకృత ఆదాకు చెల్లిస్తారు. (వేతనాలు మినహా ఉత్పత్తి ఖర్చులన్నీతీసివేసిన తర్వాత వచ్చేదే మొత్తం ఆదాయం)

పైన చెప్పిన మొత్తాలను చెల్లించిన తర్వాత కార్మిక సమితులు ఈ మొత్తాలను ఎలా ఖర్చు పెట్టాలో కార్మికులకు పూర్తిస్వేచ్ఛ ఉంది. కొంత సంక్షేమసంస్థలకు ఖర్చుపెట్టడం సహజమే. ఆదాయాన్నిబట్టి జీతాలు నిర్ణయించబడతాయి సంస్థలు తమ ఆదాయంలో కొంతభాగాన్ని కేటాయించి సంస్థల విస్తరణకు నిధిని నిల్వ చేస్తాయి కార్మికులదే తుదినిర్ణయం గనుక, ఆదాయమంతా వేతనాల క్రింద వారు పంచడం మూలంగా కార్మికుల మేనేజిమెంటుకు దెబ్బ తగలదా అని మేం అడిగాం. వాస్తవం దీనికి పూర్తి వ్యతిరేకంగా ఉందని వారు చెప్పారు. తాము పనిచేసే పరిశ్రమను అధునికం చేయడానికి లేదా విస్తృత పరచడానికి సముచితమైన దానికంటె కూడా ఎక్కువగా కార్మికులు నిల్వ చేయాలని భావించిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ఇది కొంతవరకుసోషలిస్టు చైతన్యంవల్లకొంతభౌతికంగా కలిగే లాభంవల్ల ప్రోత్సహించబడి చేస్తున్నారు. సంస్థ ఆదాయం పైనే వారు ఆధారపడతారు ఆదాయం పెరిగిన కొలదీ తమ జీతాలు పెరుగుతాయి. తమ పారిశ్రామికసంస్థ అభివృద్ధి చెందితే, దాని ఉత్పత్తి విస్తరించితే, ఆసంస్థ ఆదాయం పెరుగుతుంది తద్వారా భవిష్యత్తులో కార్మికుల వేతనాలు పెరగడానికి అది దారి తీస్తుంది. అందుచే ప్రోగుబడినది అంతా భవిష్యత్తులో కార్మికుల ఆదాయం పెరగడానికి దారితీస్తుంది. అందుచేతనే కార్మికులు తమ తక్షణ వేతనాల విషయంలో ఎంత ప్రాధాన్యం ఇస్తారో, సంస్థను విస్తరించే విషయంలోకూడా అంత ప్రాధాన్యం ఇస్తారు.

కేంద్రీకృత ప్రణాళికలో కార్మికులకు ఇలా స్వయం పరిపాలనాధికారం ఇవ్వడంఎలాసాధ్యమని మేము ప్రశ్నించాము, యుగోస్లావియాకు ఒక కేంద్రీకృత ప్రణాళికవుంది. అన్ని ఆర్థిక సంస్థలు దీంలో చేరితేగాని ఈ ప్రణాళిక పూర్తికాజాలదు, అవసరమున్న పరిశ్రమలు కన్నా ఉదాహరణకు పంచదార అవసరంఉన్నదనుకోండి. దానికన్నా ఇంకా ఎక్కువ లాభదాయకమైన పరిశ్రమలో కార్మిక సమితి పట్టుబడిని పెట్టవచ్చు. అందుచే కేంద్రీకృత నిర్వహణను ఎలా సాధించుతారని యుగోస్లావియా కామ్రేడ్‌లను ప్రశ్నించాము ప్రభుత్వ ఉత్తరువులద్వారా కేంద్రీకృత నిర్వహణను సాధించలేమని చెప్పారు. ప్రణాళికాబద్ధ పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడానికి ప్రోత్సహించే ఆర్థిక యంత్రాంగం నెలకొల్పబడింది. అవసరమైన పరిశ్రమలలో పెట్టుబడి పెట్టేందుకు ఆకర్షించబడేలా బ్యాంక్, ధరల విధానం రూపొందించ బడుతుంది. ప్రణాళికకు అనుగుణంగా కార్మిక సమితులుకూడా నడుచుకొనేటట్లు కమ్యూనిస్టుల లీగ్‌లు నాయకత్వపాత్ర వహించుతాయి. ప్రభుత్వ ఉత్తర్వులను జారీచేసేకన్నా ఇదే మంచి పద్ధతి అని వారు భావించుచున్నారు,

పారిశ్రామిక కార్మికుల జీవితం

బెల్గ్రేడ్‌కు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న "స్రెమ్స్కామిత్రోవిట్సా"అనే చిన్నపట్టణంలో ఒక పారిశ్రామిక కూటమిని (కంబైన్) చూశాం. ఈ పారిశ్రామిక కూటమిలో 1450 హెక్టార్ల క్షేత్రం వుంది. ఒక పంచదార ఫ్యాక్టరీ. మాంసం ఉత్పత్తిచేసే కర్మాగారం ఉన్నాయి. దీనిలో 2800 కార్మికులు పని చేస్తున్నారు, అందులో పై రెండు పరిశ్రమలలో 1350 మంది ఉన్నారు. ఈ వ్యవసాయ క్షేత్రంలో 387 ట్రాక్టర్లు 69నూర్పిడియంత్రాలు (హార్వెస్టర్స్). 278 ట్రక్కులూ (లారీలు) ఉన్నాయి. సగటున ఇక్కడ ఉత్పత్తి హెక్టార్‌కు 7 వేల కిలోగ్రాములు. ఈ ప్రాంతంలో సగటు ఉత్పత్తి 4 వేల కిలోగ్రాములు.

డైరెక్టర్, కార్మిక సమితి చైర్మన్, ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు, లీగ్ జిల్లాకమిటీ సభ్యులతో మేము దీర్ఘంగా చర్చించాము.

డైరెక్టర్‌ను కార్మిక సమితి నియమించుతుంది అపుడు అతడు సంస్థచేతిక్రింద పని చేసే ఉద్యోగి అవుతాడు కార్మికసమితి సమావేశాలకు హాజరవుతాడు. అతడు ప్రత్యేక నైపుణ్యం కలవాడు కాబట్టి కార్మిక కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పనిచేయవలసి యుంటుంది. కార్మిక సమితితో అతనికి విభేదం తలయెత్తితే ఆ సమస్యను ఉనాభిప్రాయం ద్వారా తేల్చుకొంటారు.

నైపుణ్యం లేని కార్మికులు నెలకు 35 వేల దీనార్లు (అంటే 233 రూపాయలకు సమానం) సంపాదించుచున్నారు. నైపుణ్యం గల కార్మికులు 75 వేల దీనార్లు (రు 500) సంపాదించుచున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లు వాళ్ళుచేసే పనినిబట్టి 25 నుండి 55 వేల దీనార్లదాకా సంపాదించుచున్నారు. డైరెక్టరుకు నెలకు 95 వేల దీనార్లు (రు. 650) ఇస్తారు

ఈ సంస్థలోని కార్మిక సమితిలో 61మంది సభ్యులున్నారు, ఇందులో 70 శాతం లీగ్ సభ్యులు. ప్రతి డిపార్టుమెంటు లేక ప్రతి ఆర్థిక యూనిట్‌కూ (అలా పిలుస్తారు దానిని) ప్రత్యేకంగాఒక్కొక్క కౌన్సిల్ వుంది సభ్యులలో రొటేషన్ ప్రకారం తీసుకొంటారుగనుక కార్మికులలో 80శాతం ఏదో ఒక కమిటీలోనో, కౌన్సిల్‌లోనో సభ్యులై ఉంటారు.

ప్రభుత్వ యాజమాన్యం కన్నా, కార్మికుల స్వయం పరిపాలనంవల్ల ప్రత్యేక లాభాలు ఏమిటని మేము ప్రశ్నించాము ఈ పద్ధతిలో ఉత్పత్తి ఎక్కువ చేయడానికి అవసరమైన భౌతిక ప్రోత్సాహం ఉన్నదని చెప్పారు. ఉత్పత్తిని పెంపొందించడంలో, సామర్థ్యంలో, ధరలను తగ్గించడంలో, దుబారాను అరికట్టడంలో కార్మికులు ఎక్కువ ఆసక్తిని చూపుతారు ఈ పద్ధతిలో. ఎందువల్లనంటే సంస్థ బాగోగుల పైన తమ భౌతికాభివృద్ధికూడా ఆధారపడి వుంటుంది. తాము కష్టపడి పనిచేయడమేగాక, సంస్థ వ్యవహారాలలోకూడా ఆసక్తిచూపుతారు. ఎందువల్లనంటే, మొత్తం సంస్థ సమర్థవంతంగా నడిస్తేనే తమ పరిస్థితి బాగుపడుతుంది. ఆ విధంగా మొత్తం పరిశ్రమ నిర్వహణ వ్యవహారాలలో కార్మికులు అభిరుచిని చూపిస్తారు.

ఈ స్వయం నిర్వహణ విధానం కార్మికులకు ప్రజాతంత్రంలో తర్ఫీదును ఇస్తుంది. నిరంకుశాధికారుల జోక్యాన్ని తగించుతుంది.

స్రెమ్స్కామిత్రోవిట్సాలో మేముకార్మికుల ఇంటిని సందర్శించాము. అతడు నిపుణుడైన కార్మికుడు, మాంసంకర్మాగారంలో అసిస్టెంటు నెలకు 60 వేల దీనార్లను సంపాదించుతాడు. అదే కర్మాగారంలో అతనిభార్య ఒక క్లర్కు. ఆమెకూడా 40 వేల దీనార్లు సంపాదించుతుంది ఇద్దరూ కలిసి లక్షదీనార్లు సంపాదించుతారు, అంటే సుమారు 660 రూపాయలు. సంస్థకు చెందిన ఇంటిలో ఆయన నివసించుచున్నారు అందులో అతిథిగది, పడకగది, వంట భోజనాలగది, స్నానాలగది ఉన్నాయి. ఆయనకు టెలివిజన్ సెట్టును వాయిదాలపై చెల్లించే పద్ధతిని కొన్నారు ఆయనకు ఒక రెఫ్రిజరేటరూ, బట్టలుతికే మెషిన్ ఉన్నాయి 400 ల పుస్తకాలతో ఒక లైబ్రరీవుంది. అతనికి ఇద్దరు చిన్న పిల్లలున్నారు. పిల్లల్ని చూడడానికి ఒక ముసలమ్మను పెట్టుకున్నారు. ఆమెకు 10 వేల దీనార్లు అంటే 80 రూపాయలు చెల్లిస్తారు. ఆమెకు రెండు పూటలా భోజనం పెడతారు. చలికాలం ఆమె ఇంటికి వెళ్ళడం కష్టం. అందుచే ఆయన ఇంట్లోనే ఉంటుంది. అమె మంచం, పరుపు భోజనగదిలో ఉన్నాయి. పరుపై పరిశుభ్రమైన దుప్పట్లు ఉన్నాయి.

రైతు జీవితం

అదే పట్టణంలో ఒక రైతు ఇంటిని మేం చూశాం. అయనకు 10 హెక్టార్లు (సుమారు 25 ఎకరాలు) ఉన్నది. భూమిపై గరిష్ట పరిమితికూడా అంతే. బాగా ఉన్నా ఆసామీక్రింద చెప్పవచ్చు. ఆయన తన పశువుల దొడ్లోకి మమ్మల్ని తీసుకు వెళ్లాడు. అయనకి 40 పందులు, రెండావులు. ఒకఖల్లు వుంది. భూమి మీదకన్నా పందుల పెంపకం ఎక్కువ లాభకరంగా ఉందని అయనచెప్పాడు. ఎందువల్లనంటే పంది మాంసానికి గిరాకీఉంది, ఎక్కువ పందులు కావాలని మాంసం ఫ్యాక్టరీలు కోరుతున్నాయి. తన భూమిని సహకార క్షేత్రానికి అమ్మాలని అనుకొంటున్నాడు. ఇదివరలో ఎవరైనా రైతు తన భూమిని అమ్మజూపినా సహకార క్షేత్రం తప్పక కొనాలని నిబంధనలేదు. అది కొన నిరాకరించవచ్చు. కానిఇప్పుడున్నచట్టప్రకారం తప్పక కొని తీరాలి.

ఈ రైతుక్రింద పనిచేసే కార్మికులులేరు. దున్నడానికి, మానూర్పుకు అతను సహకార క్షేత్రం నుండి ఒక ట్రాక్టరును అద్దెకు తీసుకొంటాడు. మిగతా పనంతా తనూ, తన భార్యా, వారికున్న ఒకే ఒక గుర్రంతో చేస్తారు. అతనికి ఒక యిల్లూ, గొడ్లచావడీ ఉన్నాయి. అయనకు టెలివిజన్ లేదు. తనపందుల్ని అమ్మి తర్వాత ఒక టెలివిజన్ కొంటానని చెప్పాడు. అతనికి లైబ్రరీ కూడాలేదు. దీనినిబట్టి ప్రావీణ్యమున్న కార్మికుల సాంస్కృతిక, భౌతిక స్థాయికన్నా అతని స్థాయి చాలా తక్కువ. ఇతనికి లక్ష దీనార్ల ఆదాయం ఉన్నా, మేము చూసిన నిపుణులైన కార్మికుల స్థాయికన్నా తక్కువే.

20 శాతానికిలోపు మాత్రమే భూమి సమాజపరం చేయబడింది. ఇంకా చాలా మంది వ్యక్తిగతంగా వ్యవసాయం చేసే రైతులున్నారు. సహకార సంఘాలలో చేరాలని వారిని నిర్బంధించడం లేదు. కాని సోషలిస్టు రంగం క్రమంగా పెంపొందుతున్నది. వ్యక్తిగత రైతుక్షేత్రాలలోకన్నా సహకార క్షేత్రాలలో పంట ఎక్కువగా ఉండటంవల్ల వ్యక్తిగతంగా వ్యవసాయంచేసే రైతులు క్రమంగా సహకార క్షేత్రాలలో చేరుతున్నారు.

పూర్వం తూర్పు యూరపులోకల్లా యుగోస్లావియా చాలా వెనుకబడివున్న రాజ్యం. యుగోస్లావియాలో చాలా భాగం 400 సంవత్సరాలు టర్కీపరిపాలన క్రిందవుంది. స్లొవేనియా క్రొషియాలు ఆస్ట్రియాక్రింద ఉండేవి. ప్రథమ ప్రపంచ యుద్ధానంతరమే యుగోస్లావియా ఒకరాజ్యంగా తలయెత్తింది. అతి వెనుకబడ్డ పీడించే రాచరికరాజ్యం అది. యుగోస్లావియా విముక్తమయే నాటికి 50 శాతం నిరక్షరాస్యులు. అప్పటికి వారి శ్రమలు దాదాపు శూన్యం. 80 శాతం ప్రజలు వ్యవసాయం చేస్తుండేవారు. పరిశ్రమలనుండి వచ్చే జాతీయాదాయం 9½ శాతం మాత్రమే.

యుగోస్లావియా సోషలిస్టుదేశంగా అవతరించిన తర్వాత అభివృద్ధి చాలా వేగంగా జరిగింది. 1950 నుండి మొత్తంపై అభివృద్ధి 9 శాతం, పారిశ్రామిక అభివృద్ధి 13 శాతం. 1961 నాటికి పరిశ్రమలనుండి వచ్చిన జాతీయాదాయం 47శాతం ఇప్పటికీ యుగోస్లావియా ఉన్నత పారిశ్రామిక దేశం కాదు. ఐతే వ్యావసాయక దేశమూ అనిఅనడానికివీలులేదు లారీలు మోటారుకారులు, రైల్వే ఇంజన్లు, డీసెల్ ఇంజన్లు, టార్బైన్లు, ట్రాక్టర్లు, హెలికాప్టర్లు, సినీ ప్రొజెక్టర్లు మొదలైనవి యుగోస్లావియాలో ఉత్పత్తి అవుతున్నాయి వీటితోపాటే ప్రజల జీవన ప్రమాణంకూడా పెరుగుతోంది.

కమ్యూనిస్టులలీగ్ ప్రముఖ నాయకులతో మేము చర్చలు జరిపాం, చర్చలు సుహృద్భావ వాతావరణంలో, నిర్మొగమాటంగాను జరిగాయి. అంతా ఆదర్శవంతంగా సంతంగా ఉందని చిత్రించడానికి వారేమీ ప్రయత్నించలేదు. సోషలిజాన్ని నిర్మించడానికి వారు అవలంబించిన పద్ధతి తమ దేశానికి మంచిదని వారన్నారు. ఇతరులకు కూడా అలాగే అనిపించుతుందో లేదో చెప్పవలసింది తాము కాదన్నారు. ఈ పద్ధతే అన్నిదేశాలకూ "సర్వరోగ నివారిణి"గా చిత్రించే ప్రయత్నం చేయలేదు.

చైనా కమ్యూనిస్టు పార్టీ వైఖరిని గురించి కొంతమంది కామ్రేడ్స్‌తో మేము చర్చించాం. చైనా కమ్యూనిస్టు పార్టీ వైఖరిని వారు విమర్శించారు. కాని ఆశ్చర్యకరమైన విషయం మేమంటే వారి యెడల శాత్రవ ధోరణిని ప్రదర్శించలేదు. చైనా కమ్యూనిస్టు పార్టీ పేడివాద భావాలను యుగోస్లావియాలో బలపరచే వారు లేరు. బహుశా ఇక ఉండరు కూడా. కాని చైనా పై అతి ప్రచండం మొత్తంమీద తీవ్రమైన దుష్ఫలితాలను కలుగజేసింది.

మేము వెళ్ళినచోటల్లా, మేము కల్సుకున్న ప్రతివారూ అత్యంత హృదయపూర్వక స్వాగత మిచ్చారు. మనదేశంపట్ల, మన పార్టీ పట్ల ఎంతో ఆసక్తిని ప్రదర్శించారు. యుగోస్లావియాలో మా పర్యటనఇంకా కొన్నాళ్లు లేక పోయిందనే విచారాన్ని మేము కల్సుకొన్న ప్రతివారూ దాదాపు వ్యక్తం చేశారు.

బాబూమూవీస్‌వారి "తేనెమనసులు" చిత్రానికి ఈ నెల 5, 6 తేదీలలో ఔట్‌డోర్ షూటింగ్సు జరిగేటప్పుడు సుకన్య, రామమోహన్‌లు కారు ప్రమాదానికిలోనై మూర్ఛిల్లిపోయారు. ఆ కారు కూడా ధ్వంసమయిందట. చికిత్సానంతరం తిరిగి వారు షూటింగ్ జరిపారు.

చిలకలూరిపేట హయ్యర్ సెకండరీ స్కూలు వార్షికోత్సవం

చిలకలూరిపేట, ఫిబ్రవరి 17

చిలకలూరిపేట ఆర్ వి.యస్ వి.వి.యస్ హయ్యరు సెకండరీ స్కూలు 24వ వార్షికోత్సవం ఈనెల 11, 12, 13 తేదీలలో జరిగింది 11వ తేది ఉదయం జిల్లా విద్యాశాఖాధికారి యుతు శ్రీ జనాబ్ ఖంజర్డిన్ సాహెబ్‌గారిచే జెండా ప్రతిష్టాపన జరిగింది, సాయంత్రం 5 గంటలకు పార్లమెంటు సభ్యులగు శ్రీ కాసు వెంగళరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన సభలో గుంటూరు జిల్లాకలెక్టరు శ్రీసి. శ్రీనివాసాచార్యులుగారు శ్రీ పొట్టివెంకటేశ్వర్లుగారు కట్టించిన స్కూలు పై అంతస్తును తెరిచారు

రాత్రి నాటకాలు ప్రదర్శింపబడినవి. శ్రీ కిలారు కోటయ్య స్కూలుకు వందరూపాయలు, శ్రీ శాస్త్రి వెంకటనరసయ్య రెండువందలు యిచ్చారు.

భారత స్వాతంత్ర్య పోరాటమూ, స్వతంత్రభానూదయమూ:

కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమంలోని వివిధాంశాల వివరణ

దాదాపు రెండు దశాబ్దాలవరకు పార్టీలో చెలరేగిన వివిధ వివాదాలను పర్యవసానం తేల్చిన విధానం భారత కమ్యూనిస్టుపార్టీ నూతన కార్యక్రమంలోని ప్రముఖ సుగుణాలలో ఒకటి. ఖచ్చితమైన పరిశీలన, మార్క్సిజాన్ని సృజనాత్మకంగా వర్తింపచేయడం ఈ రెండు పనులనూ ఒకేసారి కొవించుతూ, మన ప్రజలలోని చైతన్యవంతులైనవారిని ఆందోళన పరచుతున్న సమస్యలకు అది సమాధానమిస్తున్నది మరింత పరిశోధనకు, సృజనాత్మక అభివృద్ధికి తప్పనిసరిగా మార్గ సూచికలను అందచేస్తూనే వుంటుంది.

మరింత అధ్యయనం, చర్చను ప్రోత్సహించేందుకుగాను, పైన చెప్పిన గీటురాయి ఆధారంగా పార్టీ కార్యక్రమం యొక్క కొన్ని వ్యాఖ్యల గురించి చెప్పడానికి ప్రయత్నించడమే ఈ వ్యాసపరంపర ఉద్దేశం.

పార్టీ కార్యక్రమంలోని మొదటి అధ్యాయంలోని మూడు ముఖ్య అంశాలతో ప్రారంభింపదాం. మన ప్రజల స్వాతంత్ర్య పోరాటం, 1947 ఆగస్టులో వచ్చిన గుణాత్మకమైనమార్పు మొదలైనవి ఈ అధ్యాయంలో ఉన్నాయి.

• మొదటిది: మన స్వాతంత్ర్యం స్వభావం గురించి అంటనా, 1947 లో సాధించినది బూటకపు "స్వాతంత్ర్యం" అనీ, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తమ తొత్తుల ద్వారా పరోక్షంగా మునుపటిలాగానే పరిపాలించుతున్నారని కమ్యూనిస్టుపార్టీ కొంతకాలం భావించింది.

భారతదేశాన్ని 1936 నాటి ఈజిప్టుతోను, దక్షిణ కొరియా దక్షిణ వియత్నాంలలో నెలకొల్పబడిన కీలుబొమ్మ ప్రభుత్వాలతో పోల్చింది.

పూర్తి పొరపాటయిన ఈ అవగాహనఫలితం అతివాద ఒంటెత్తు పోకడతో కూడిన రాజకీయపంథా పెంపొందడం. "జాతికి ద్రోహం చేసిన ప్రభుత్వాన్ని" విప్లవం ద్వారా కూలదోయవలసిందిగా ఆ పంథా కోరింది. ఈ పంథాతోటి ప్రజలనుండి దూరమై దుస్సాహసిక విధానం అవలంబించి చేసిన తప్పులవల్ల చాలా నష్టం వాటిల్లింది.

ప్రతికూల ఫలితం

జాతీయ పెట్టుబడిదారీ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి బదులుగా, ఈ మార్గం భారత ప్రజలపై తన అధిపత్యాన్ని సుస్థిరం చేసుకోడానికి, వివిధ అభివృద్ధి నిరోధకశక్తులు బలపడటానికి ఇది వాస్తవంలో తోడ్పడింది.

మరొక పొరపాటు ధోరణికూడా తలెత్తింది. ఐతే అది పైదానికి విరుద్ధస్వభావమైనది. స్వాతంత్ర్యం సంపాదించిన ఫలితంగా ఏర్పడినభారత విప్లవ నూతనదశను ఈ ధోరణి అర్థం చేసుకోలేదు. బ్రిటిష్ సామ్రాజ్యవాద కాలంలో స్వాతంత్ర్యం సంపాదించడానికి తగిన పరిస్థితులకు సరిపోయే సాధారణ జాతీయైక్య సంఘటన పంథానే సూచించ మొదలు పెట్టారు.

నూతన పాలకవర్గమైన జాతీయ పెట్టుబడిదారీ వర్గంయొక్క, కొత్త పరిస్థితిని వీరు గ్రహించలేదు.

ఈ తప్పుధోరణులు రెండింటినీ పార్టీ కార్యక్రమం తిరస్కరించుతూంది. 1947 ఆగస్టు 15 న సామ్రాజ్యవాద పరిపాలన నుండిభారతదేశం విముక్తమైన విషయంలోని చారిత్రిక ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం నొక్కి చెప్పింది.

మనకది ఒక నూతన శకమనీ, మానవజాతియావత్తుకూ అది ఒక చారిత్రికఘటన అనీ ఈ కార్యక్రమం ప్రశంసించింది.

సామ్రాజ్యవాదం నుండి జాతీయ స్వాతంత్ర్యాన్ని సాధించడంతో భారతదేశ విప్లవంలో ఒక దశ పూర్తి అయిందనికూడా అది తెలియజేసింది.

అసందిగ్ధంగాను అస్పష్టంగాను లేకుండా ఉన్న ఈ వైఖరికి విరుద్ధంగా పోటీపార్టీ కార్యక్రమం ఉంది. "అధికారం మాత్రం బదిలీ అయింది" అనే పాత పొరపాటు అవగాహననే అది పట్టుకొని ప్రేలాడుతూంది.

సామ్రాజ్యవాద ఓటమిని అది గుర్తించ నిరాకరించుతోంది. తత్ఫలితంగా, దాదాపు రెండు శతాబ్దాల తర్వాత మన ప్రజలు స్వతంత్రదేశంలో నివసించుచున్నామని పొందుతున్న గాఢ సంతోషాన్ని పంచుకోలేక పోతున్నారు.

అనుభవం ద్వారా నిరూపణ

1947 ఆగస్టు 15 న నూతన భారతప్రభుత్వం ఏర్పడిందనీ, పాలక ప్రభుత్వంలో వర్గ స్వభావంలో గుణాత్మకమైన మార్పు వచ్చిందనే సిద్ధాంతాన్ని 1947 తర్వాత ఘటనలన్నీ-ఆవేశాలవిషయం అలా వుంచి-రుజువు చేశాయి.

• రెండవది. ఈ స్వాతంత్ర్యం ఎలా సాధించబడింది? సామ్రాజ్యవాదుల ప్రచారం చేసే సిద్ధాంతం ఇది: అజ్ఞానులైన క్రైస్తవేతరుల"కు క్రమక్రమంగా తాము జ్ఞానోదయం కల్గించామనీ, వారికి ప్రజాస్వామ్యం నేర్పామనీ, బాధ్యత కలియుండటంలో తర్ఫీదు నిచ్చామనీ, కాలం పరిపక్వం కాగానే వారికి స్వాతంత్ర్యాన్ని ఉదారంగా "ప్రదానం" చేశామనీ చెప్పుకుంటారు.

స్వాతంత్ర్యం కోసం భారత ప్రజలు అంతగా పోరాటం జరపలేదనీ, గాంధిజీనిగూఢ శక్తివలనా, ఆయన అహింసా సిద్ధాంతంవలనా స్వాతంత్ర్యం వచ్చిందనే కట్టుకథను కాంగ్రెస్‌లోని అధికార నాయకత్వం ప్రచారంచేస్తున్నది గాంధీగారి మాజిక్ భారతప్రజలను, నైతికంగా జాగృతపరచిందనీ, వారి అహింసాత్మకంగా ఉండేటట్లు నేర్పిందనీ, బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు హృదయ పరివర్తన తెప్పించి వారిలో మార్పు వచ్చేటట్లు చేసిందనీ ఆ సిద్ధాంతం.

ఒంటెత్తు పోకడ చాలా కాలంగా పాతుకుపోయిన కొంతమంది "అతివాద నాయకులు" కాంగ్రెస్ నడిపిన జాతీయోద్యమం పెద్ద బూటకమనీ, విప్లవోద్యమాన్ని అణగదొక్కడమే దాని పని అనీ, బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో రాజీపడటం, దాని సంరక్షణకు రావడంకూడా దాని పని అనీ నమ్ముతారు.

ఈ మిధ్యలనన్నిటినీ పార్టీ కార్యక్రమం కూలద్రోస్తుంది. మన ప్రజలు సుదీర్ఘకాలం వివిధరూపాలలో తీవ్ర పోరాటం దేశవ్యాపితంగా చేశారనీ 1857 స్వాతంత్ర్య పోరాటంతో ప్రారంభించి ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం, మహోజ్వలమైన నావికా తిరుగుబాటు, భారత సాయుధ సేనలలో కొన్నిభాగాల తిరుగుబాటుతో సహా సమరశీల ప్రజా వెల్లువతో అంతమైందని అది తెలియజేసింది.

శ్రీ మోహిత్ సేన్

1920 ప్రాంతాలలోను, 1930 ప్రాంతాలలోను, 1942 లోను కాంగ్రెస్ నాయకత్వాన జరిపిన ప్రజా జాతీయ పోరాటాల గొప్ప పాత్రను గుర్తించుతూనే అది విప్లవకారుల సాయుధ చర్యలను పోరాటాలనూ కార్మికుల రైతుల వీరోచిత ప్రజా పోరాటాలనూ తిరుగుబాట్లనూ, ఆజాద్ హిండ్ ఫౌజ్ (ఐ. యన్. ఎ.) సాయుధ పోరాటాన్ని కూడా దృష్టికి తెస్తుంది.

మన ప్రజలు తమ స్వాతంత్ర్యం కోసం పోరాడి తమ రక్తాన్ని ధారపోశారు. ఈ పోరాటం ప్రత్యేకంగా కొన్ని నిర్దిష్ట స్వభావాలను కల్గియున్నప్పటికీ, అన్ని మహా విప్లవ స్వాతంత్ర్య పోరాటాలలో ఉండే సామాన్య లక్షణాలను కూడా కల్గివుంది.

అది బలోపేతమైన స్వాతంత్ర్యనది. అందులో అనేక ఉపనదులు కలిశాయి భారతదేశాన్ని ప్రేమించే వారందరికీ దాని వారసత్వంలో ఉమ్మడిగా భాగంవుంది.

మన స్వాతంత్ర్య పోరాటంతో అంతర్జాతీయ సంబంధాలను - ముఖ్యంగా యుద్ధానంతరకాలంలో సంబంధాలను - పేర్కొనడంలో పార్టీ కార్యక్రమం మరచిపోలేదు.

1917 లోని మహోజ్వల అక్టోబరు సోషలిస్టు విప్లవం, తాను ముఖ్యపాత్ర వహించి సోవియట్ యూనియన్ ఫాసిజాన్ని ఓడించడం, ఆసియా ఆఫ్రికాలలో సామ్రాజ్యవాద వ్యతిరేక వెల్లువ ద్వారా ముఖ్యంగా చైనా వలస విధానాన్ని విస్తృత భాగంలో నశింపచేయడం-ఇవన్నీ స్వాతంత్ర్యం కోసం పోరాడే మన ప్రజలకు సహాయం చేశాయని పార్టీ కార్యక్రమం సరిగానే గుర్తించుతోంది.

సుదృఢమైన అంతర్జాతీయత

మన స్వాతంత్ర్య పోరాటం ప్రపంచమంతా ప్రజా స్వాతంత్ర్య ఉద్యమాన్ని బలపరచినట్లుగానే, ఆ ఉద్యమం కూడా మన స్వాతంత్ర్య పోరాటానికి సహాయం చేసింది. మన స్వాతంత్ర్య పోరాట వారసత్వంలో, సుదృఢమైన సామ్రాజ్యవాద వ్యతిరేక అంతర్జాతీయత ఒకభాగమే.

జాతీయ దురహంకారాన్ని ప్రబోధించే వారిపైన, ఆఫ్రికా-ఆసియా సంఘీభావమంటే అపహాస్యం చేస్తూ సోషలిస్టు దేశాలతో స్నేహాన్ని న్యూనత పరచేవారిపైన, నేటి భారతదేశ అభివృద్ధి కోసమేగాక మన భూమి నుండి సామ్రాజ్యవాదులు తొలగిపోవడానికిగాను చేసిన పవిత్ర పోరాటం స్మృత్యర్థంగా కూడా పోరాడాలి.

మూడవది: 1947 ఆగస్టునాటి పరాకాష్ఠ సమయంలో ముఖ్యమైన భిన్నభిన్న పార్టీల పరిస్థితి ఏమిటి? చారిత్రక నిర్ణేతల వైఖరు లేమిటి? తర్వాత ఫలితం ఏమిటి?

భారత దేశంలో ప్రజావెల్లువను, ఇతర చోట్ల వలస విధానం కూలి పోవడమూ ఎదుర్కొవలసి వచ్చిన బ్రిటిష్ సామ్రాజ్యవాదులు రాజీపడాలని అనుకున్నారు, తాత్కాలికంగా వెనుకడుగువేసి, ఆ తర్వాత దెబ్బతీయడానికి తిరిగి రావాలని అనుకొన్నారు

ఎంతటి నీచమైన ఎత్తుగడయైనా వారికి నిషిద్ధంకాదు.

సంపూర్ణ జాతీయ స్వాతంత్ర్యం, లౌకిక విధానం, సామాజిక ప్రగతికి దృఢమైన స్పష్టమైన సిద్ధాంత ప్రాతిపదిక తయారు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ నాయకత్వ సిద్ధాంత సూత్రాలను ఆధారం చేసుకొని, సామ్రాజ్యవాదులు మత కలహాలనే ఆటవిక ఆయుధాన్ని ఉపయోగించారు జాతీయ వెల్లువను విధ్వంసం చేసే హిందూ ముస్లిం హత్యలను ప్రేరేపించి దేశాన్ని చీల్చారు

సామ్రాజ్యవాదులు ప్రేరేపించిన భ్రాతృహత్యలలో లక్షలాది ప్రజలు చనిపోయారు దేశమే ముక్కచెక్కలయింది.

భారత పాకిస్తాన్‌లను ఒకదాని కొకటి పోటీగా నిలబెట్టారు. ముఖ్యంగా కాశ్మీర్ సమస్యను పాక్ సేనల దాడి తర్వాత తెలివితేటలతో ఉపయోగించుకొన్నారు.

భూస్వామ్య సంస్థానాధీశులను దేశంనుండి విడిపోయి తమ "స్వతంత్ర" రాజ్యాలను ఏర్పరుచుకోవలసిందిగా ప్రోత్సహించారు స్వతంత్ర భారత ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి వాటిని తమ బలమైన కీలక కేంద్రాలుగా అట్టిపెట్టుకోడానికి ప్రయత్నించారు కాశ్మీర్, హైదరాబాద్, తిరువాంకూర్-కొచ్చిన్‌లలో ముఖ్యంగా ఈ సామ్రాజ్యవాద వ్యూహం అతి నగ్నంగా ప్రదర్శింపబడింది.

స్వాతంత్ర్యానంతరం కొద్ది కాలంలోనే మహాత్మా గాంధీ హత్య జరిగినపుడు, గందరగోళం ఏర్పడి జాతీయ విమోచన శక్తులలో విధ్వంసం కల్గించుతుందని భావించారు

ప్రజల ప్రతిఘటన

ఈ సాధనాల ద్వారా నామకః స్వాతంత్ర్యం ఉంచి ఉపగ్రహ ప్రభుత్వ స్థితికి దానిని తయారు చేయాలని సామ్రాజ్యవాదులు ఆశించారు.

వాటికి వ్యతిరేకంగా భారత ప్రజానీక బలోపేత శక్తులు నిలిచాయి. సామ్రాజ్యవాదులను నాశనంచేసి, సామ్రాజ్యవాద వ్యతిరేక భూస్వామ్యవ్యతిరేక విప్లవాన్ని పూర్తిచేసి నూతనభారత దేశాన్ని నిర్మించేందుకు పోరాడానికి నిశ్చయించుకొన్నారు.

స్వతంత్ర జాతీయ ఆర్థిక విధానం, భూసంస్కరణలు, కొన్ని ప్రాథమికహక్కులు, కష్టజీవుల సంక్షేమం పార్లమెంటరీ ప్రజాతంత్రం మొదలైన కాంగ్రెస్ వాగ్దానాలను అమలు జరపడానికి వారు కృతనిశ్చయులయ్యారు.

భారతదేశ చరిత్రలో ఎన్నడూ ఎరుగని బలోపేతమైన వెల్లువతో, దృఢత్వాన్ని పట్టుదలను అత్యద్భుతంగా ప్రదర్శించుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలు ముందుకు సాగారు.

ఈ వెల్లువ ముఖ్య స్వభావంలో ఒకటి ఏమంటే సంస్థానాలను ముఖ్యంగా హైదరాబాద్, తిరువాంకూర్, కాశ్మీర్‌లను రద్దుపరచాలనే ప్రజాఉద్యమం.

పున్నప్రవాయలార్ (కేరళ) తెలంగాణా మహా పోరాటాలలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రముఖ పాత్ర వహించింది. సంస్థాన ప్రజా ఉద్యమాల్లో కూడా గమనించదగిన శక్తిగా వుంది.

భారత దేశంలోని మాజీ ఫ్రెంచి ప్రాంతాలలో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన సాగిన ప్రజా స్వాతంత్ర్య ఉద్యమాలు, ప్రభుత్వం ఊగిసలాడినప్పటికీ విజయం పొందాయి.

రాజీ ధోరణి

స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన జాతీయపెట్టుబడిదారీవర్గం అనగా కాంగ్రెస్ నాయకత్వం ఈ క్లిష్టసమయంలో ఊగిసలాడి రాజీచేసుకుంది.

ఈ విప్లవ వెల్లువకు అది సరియైన నాయకత్వం వహించక పోవడమేగాక తన అదుపు నుండి జాతీయ స్వాతంత్ర్య ఉద్యమం తప్పిపోతుందని భయపడింది.

అదే సమయంలో రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడంద్వారా, ఒక ప్రక్క సామ్రాజ్యవాదానికీ మరొక ప్రక్క ప్రజలకూ వ్యతిరేకంగా తనవర్గస్థానాలనుస్థిరపరచుకోగలమని అది విశ్వసించింది.

అందుచే బ్రిటిష్ సామ్రాజ్యవాదులు సూచించిన పరిష్కార షరతులను అది అంగీకరించింది. ఈ షరతులలో కొన్నిస్పష్టంగా సామ్రాజ్యవాద ప్రయోజనాలను కాపాడటానికీ, స్వాతంత్ర్యాన్ని బలహీనపరచడానికి ఉద్దేశింపబడాయి మరోసారి దాని ద్వంద్వపాత్ర బహిర్గతమైంది.

పార్టీకార్యక్రమంలో వివరించినట్లు ఇది 1947 లో సంక్లిష్టమైన బలాబలాల పరిస్థితి.

బ్రిటిష సామ్రాజ్యవాదులు అవలంబించిన ఎత్తుగడలను, వారి లక్ష్యాలను మరచిపోవడం శ్రేయస్కరం కాదు.

కార్మికులు, రైతులు, పట్టణ మధ్యతరగతి ప్రజలు చూపిన ప్రజావిప్లవ శౌర్యాన్ని మరచి పోరాదు జాతీయ పెట్టుబడిదారీవర్గం రాజీ ధోరణి అదే సమయంలో నూతనంగా సంపాదించిన ప్రభుత్వ అధికార ప్రాతిపదికపై సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాలనే నిశ్చయాన్నికూడ మరచిపోరాదు.

మన "అతివాద" స్నేహితులు జాతీయ పెట్టుబడిదారీవర్గంయొక్క రాజీ ధోరణిని మాత్రమేచూసి, సామ్రాజ్యవాదం యొక్క జాతీయ పెట్టుబడిదారీవర్గంయొక్క విభిన్నలక్ష్యాలను అనగా రాజీలోనే అంతర్గతంగావున్న వైరుధ్యాన్ని గమనించలేకపోతున్నారు.

స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలోని ఘటనలను సామ్రాజ్యవాదానికి రాసురాసు గొప్పవిజయాలుగాను మన ఆర్థిక విధానం ఎక్కువగా పరాధీనమైనదిగానూ వికదీకరించ దానికి వారు తంటాలు పడుతున్నారు. ఇది పూర్తిగా అసంబద్ధమైన విషయం.

జాతీయ పెట్టుబడిదారీ నాయకత్వపు రాజీధోరణిని, ప్రజావిప్లవ వెల్లువ అంటే దాని కున్న భయాన్ని గురించి మితవాద పెడత్రోవ (డీవియేషన్) పట్టినవారు పూర్తిగా మరచిపోతున్నారు.

అందుచేతనే కాంగ్రెసు నాయకులు స్వాతంత్ర్య ఉద్యమం వెల్లువ చాలా ఉవ్వెత్తుగా ఉన్నప్పటికీ, ప్రజానీకంలో ఆ నాయకుల పట్ల ఎక్కువ విశ్వాసాన్ని ప్రదర్శించుతున్నప్పటికీ, మౌంట్‌బాటన్ ఆవార్డును ఎందుకు అంగీకరించిందో వారు వివరించలేక పోయారు.

మన ప్రజలకు సుఖమయ జీవితాన్ని సామాజిక న్యాయాన్ని కలుగచేయడానికై పోరాటం సాగిస్తామనే వాగ్దానాన్ని భారతదేశం సంపాదించుకొన్న స్వాతంత్ర్యం ఎందుకు చెల్లించలేకపోయిందో అది వివరించలేకపోయింది.

ప్రజా వెల్లువ, సామ్రాజ్యవాదం పట్ల జాతీయ పెట్టుబడిదారీ వర్గం ప్రతికూల ధోరణిని కొనసాగించడం ఈ రెండూ కలిసి సామ్రాజ్యవాద ఎత్తుగడలను ఓడించాయి భారత దేశ స్వాతంత్ర్యం నెలకొల్పబడింది. అది యింకా బలపడటానికి ప్రాతిపదిక ఏర్పడింది.

సార్వభౌమాధికార రిపబ్లిక్

భారతదేశం సామ్రాజ్యవాదానికి ఉపగ్రహ ప్రభుత్వంగా తయారు కాలేదు. పైగా 1950 జనవరి 26 వ తేదీన పార్లమెంటరీ ప్రజాతంత్ర విధానంతో సార్వభౌమాధికార రిపబ్లిక్ అయింది

జాతీయ పెట్టుబడిదారీవర్గంయొక్క రాజీ ధోరణి, సామ్రాజ్యవాదంతో అది చేసుకొనే ఒడంబడిక, ప్రజా విప్లవ ఉద్యమాలంటే దాని కున్న భయాలు గమనించితే, సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక ప్రజాతంత్ర విప్లవం ఇంకా పూర్తిచేయవలసి వుంది

ప్రజలు తమ స్వాతంత్ర్యం పోరాటం యొక్క ఈ లక్ష్యాన్ని చేరుకోడానికి సోషలిస్టు పంథాను చేరడానికి ముందుకు పోదలచారు సామ్రాజ్యవాదంతోను, భూస్వామ్య విధానంతోను రాజీపడి భారతదేశాన్ని ఒక స్వతంత్ర పెట్టుబడిదారీ రాజ్యంగా నిర్మించే విధానాన్ని అధికార కాంగ్రెసు నాయకత్వం అవలంబించింది.

తత్ఫలితంగా జాతీయ స్వాతంత్ర్య ఉద్యమంలోని అతివాదశక్తులకు, కాంగ్రెసు నాయకత్వానికి మధ్య స్వతంత్ర భారతదేశ అభివృద్ధినంతా గురించి ఘర్షణ పెంపొందింది.

1947 తర్వాత [illegible] ప్రజాతంత్ర వెల్లువ కొనసాగింది అధికార కాంగ్రెస్ నాయకత్వం పాలకవర్గ పార్టీనుండి అతివాద వ్యక్తులను బయటకు వెళ్లగొట్టింది. కార్మికుల ఐక్య ప్రజాసంస్థను అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌ను చీల్చ ప్రారంభించింది

అధికార కాంగ్రెస్ నాయకత్వం జాతీయ ఐక్యసంఘటనను ఆవిధంగా చీల్చి, జాతీయ పెట్టుబడిదారీవర్గం యొక్క వర్గ స్థానాన్ని సుస్థిరం చేసుకొనే ప్రయత్నానికి ముందుకు పోయింది.

భారత విప్లవంలో నూతన దశ ప్రారంభమైంది. అదికూడా ప్రపంచశక్తుల బలాబలాలు సోషలిజంపై పుట్టుమొగ్గిననమయంలో, ప్రపంచ పెట్టుబడిదారీ విధానం తన సార్వత్రిక సంక్షోభంలో నూతన దశలో ప్రవేశించిన కొత్త శకంలో ఇది సంభవించింది

ఈ పరిస్థితులలో స్వాతంత్ర్యానంతర పరిణామాల గమనాన్ని పార్టీ కార్యక్రమం తర్వాత అధ్యాయాలలో పరిశీలించుచుంది.

గమ్యం

—శ్రీ మురారి

★

మెరుపువలె హుషారుగా
తలవంచక నిటారుగా
మనిషీ నీ గమ్యానికి
మడిమ తప్పకుండ నడూ!

విన్న కన్న మనిషి గుండె
వెన్నలాగ మారుతుంది
బాధపడే జగమంతా
బోయీ బోయౌతున్నది.

మనిషి విలువ గుర్తించని
మటి బొమ్మ నాటి రుషి
అమృతాన్ని ప్రతి నోటికి
అందించును నేటి మనిషి.

వర్ణాశ్రమ ధర్మాలిక
వర్ణ మాశ్రయించి మనవు
మతం పేర కులం పేర
కుతంత్రాలు చెల్లబోవు.

సోమ సుర్గ మన లోకం
చోపే కేటాయించదు
పనికి దగ్గ ఫలం పొంది
ప్రజలంతా సుఖిస్తారు.

ప్రజల బాధ చెవి యొగ్గని
ప్రభుత్వాలు నిలవ లేవు
మారణాయుధాల కొరకు
మనిషి మేధ వృధా కాదు.

వృద్ధుల యువకుల భేదం
బుద్ధులతో వేరుపడును
ఆర్థిక వ్యత్యాసాలను
వర్ధమాన మానించదు.

పిరికి పంద చావు జూచి
బ్రతికి రో జేడ్చే దెవ్వరు?
ఉరి కొయ్యలు తుపాకీలు
ఉద్యమాల నడ్డ లేవు.

కనుచూపు మేరైన నీ
కాళ్ళ ముందర జేరు
కాలం నీ శక్తి కొంగి
కరిగి చేతి కంది తీరు.

మెరుపువలె హుషారుగా
తలవంచక నిటారుగా
మనిషీ నీ గమ్యానికి
మడిమ తప్పదు నడూ.

విశాలాంధ్ర

విజ్ఞాన శాస్త్రం:

మానవుని సేవలో పరమాణువు

గత సెప్టెంబరు 29 వ తేదీన ఆ కొత్త యంత్రం పని ఆరంభించింది. ఏ పొరపాటు వచ్చినా దాని తాలూకు అణు రియాక్టరును నిలిపివేయాలని ఆదేశింపబడింది.

ఆపరేటరు కంట్రోలు పానల్‌మీదవున్న నల్లని చిన్న పిడిని వుండివుండి పైకీ క్రిందికీ ఆడిస్తున్నాడు. కంట్రోలింగ్ కడ్డీలు మెల్లగా పైకి లేచాయి నిశ్శబ్దంగావున్న ఆ గదిలో వెండిలాగ తళతళ మెరిసే లౌడ్‌స్పీకర్‌లోనుంచి టిక్‌టిక్‌మని వచ్చే శబ్దాలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. రియాక్టరులోని న్యూట్రానుల సంఖ్యను రికార్డుచేసే కౌంటర్లు చేసే శబ్దాలే అవి.

రియాక్టరులో జరిగే పరిణామాలన్నిటినీ అక్కడున్న పరికరాలు కంట్రోలు పానల్‌కు తెలియజేస్తూ వుంటాయి. ఆ రియాక్టరులోపల 3 వేలకు పైగా యురేనియం డయాక్సైడ్ బిళ్ళలతో నింపబడిన సన్నని జిర్కోనియం గొట్టాలున్నాయి. ఆ యురేనియం డయాక్సైడే దానికి న్యూక్లియర్ ఇంధనం. రియాక్టరు పనిచేస్తున్నప్పుడు ఆ బిళ్ళలమధ్య ఉష్ణోగ్రత 2 వేల సెంటిగ్రేడ్ డిగ్రీలకు పెరుగుతుంది.

వి. గొలపచేవ్

దాన్ని చల్లబరిచేటందుకుగాను రెండుసార్లు బట్టీపట్టిన 35 వేల ఘనపు మీటర్ల నీరు ప్రతి గంటకీ ఒకసారి ఆ రియాక్టరుగుండా పంపబడుతుంది. శక్తివంతమైన పంపులు ఆ నీటిని పంపుచేస్తూ వుంటాయి. వేడిగా వుండే ఆ రేడియో యాక్టివ్ నీరు 100 వాతావరణాల పీడన శక్తితో ప్రవహిస్తూ దాని ప్రక్కనే వున్న మరొక నీటి గొట్టాల వరసకు ఆ వేడిమిని ప్రసారంచేస్తూ వుంటుంది. ఆ రెండవ గొట్టాల వరుసలోనున్న నీరు ఆవిరై టర్బయినులలోకి వెళుతుంది.

అక్కడ 70 వేల కిలోవాట్ టర్బయినులు మూడున్నాయి. ఆపరేటరు వాదిమిర్ ఫ్రాంకొవిస్కీ నీటి ఆవిరిని ఆ టర్బయినులలో ఒక దానిలోకి పంపాడు. టర్బయినులోని షట్టరు ఎన్నిచుట్లు తిరుగుతున్నదీ తెలిపే ముల్లు పైకి ఎక్కడం మొదలు పెట్టింది.

అందరికీ ఆవేశం ఎక్కిపోయింది. కాళీగా వున్న ఇంజనీర్లూ మేనేజర్లూ నిపుణులూ అణు విద్యుత్ కేంద్ర నిర్మాణంలో పాల్గొన్నవారూ, ఇతర కేంద్రాల ప్రతినిధులూ అందరూ కంట్రోలు రూములో గుమిగూడారు. ఇదివరలో రైలు ఇంజను డ్రైవరుగా పనిచేసి ఇప్పుడీ కేంద్రంలో ప్రధాన ఎలక్ట్రికల్ ఇంజనీరుగా పనిచేస్తున్న ఎల్. విట్కోవిస్కీ ఈ కేంద్రాన్ని విద్యుత్‌గ్రిడ్‌తో కలిపే తైమను స్విచ్ ఆన్ చేశారు. ఈ అణువిద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుండి ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి మిగిలిన విద్యుత్ ప్రవాహంలో కలిసింది.

ఆ వి. నొవొవొరొనెజ్‌స్కీయా అణు విద్యుత్ కేంద్రపు మొదటి విభాగం. దాని ఉత్పాదన శక్తి 2 లక్షల 10 వేల కిలోవాట్లు. ఆ విభాగంలో పని చేసే వారంతా యువకులే వారి దామాషా వయస్సు 30 సంవత్సరాలుంటుంది. ఆ కేంద్రపు రెండవ విభాగం కూడా నిర్మాణంలో వుంది. దాని ఉత్పాదన శక్తి 3 లక్షల 65 వేల కిలోవాట్లు. సోవియట్ యూనియన్‌లో యూరపియన్ భాగానికి చెందిన విద్యుత్ గ్రిడ్‌కు ఇది జత చేయబడింది.

మామూలుగా 2 లక్షల 10 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి నుత్పత్తి చేయడానికి రోజుకి 2 వేల టన్నుల రాతి బొగ్గు కావలసి వుంటుంది. అదే విద్యుచ్ఛక్తి ని ఉత్పాదనచేసే యీ కొత్త యంత్రానికి 300 గ్రాముల యురేనియం 235 అయితే చాలు

సోవియట్ యూనియన్‌లో అణు విద్యుత్ ఇంజనీరింగును అభివృద్ధి చేయడానికి నిర్ణయించిన కార్యక్రమాన్ని అనుసరించి యీ కేంద్రం నిర్మింపబడింది. అలాగే బైలోరష్యాలో నిర్మింపబడుతూన్న కుర్చాటోవ్ అణు విద్యుత్ కేంద్రంలో మొదటి విభాగంకూడా మొన్న నే పని ఆరంభించింది. అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకోసం వినియోగించడానికి ఇంకా కొన్ని పథకాలుకూడా వేయబడుతున్నాయి.

ఆ విద్యుత్ కేంద్రపు ఇంజనీర్‌తో కలిసి దాని తాలూకు రియాక్టరును చూడటానికి వెళ్లాను. దళసరి కాంక్రీటు గోడల వెనుక వుంది రియాక్టరు కంట్రోలు. రక్షణ ఏర్పాట్లతో సహా అది 18 మీటర్ల ఎత్తు వుంది. ఉపయోగింపబడిన కడ్డీలను, దానికి దూరంగా నీటిలో చల్లార్చుతున్నారు. వాటి రేడియో యాక్టివిటీ పూర్తిగా పోయేంతవరకూ వాటిని ఆ నీటిలో వుంచుతారు. ఆ కడ్డీలను తిరిగి చార్జి చేయడం అనే పనికూడా నీటి క్రిందనే జరుగుతుంది. కనుక ప్రమాదం ఏమీ వుండదు.

ఆ కేంద్ర నిర్మాణంలో తమంతటవి పని చేసే యంత్రాలూ సెల్ఫ్‌యంత్ర శాస్త్రం విరివిగా ఉపయోగించబడ్డాయి. పొరపొచ్చాలు లేకుండా జరగవలసిన పనులనన్నిటినీ ఆ యంత్రాలే చేస్తూ వుంటాయి సాంకేతిక పురోగమనంలో యీ అణువిద్యుత్ కేంద్రాలు ఒక నూతన దశను తెలియజేస్తున్నాయి.

బ్యూటిరేట్
పౌడర్ పెన్ను
తయారు చేయువారు.
ప్రసాద్ పెన్ వర్క్సు,
తెనాలి-1. (ఆం. ప్ర.)

నారసింహలేహ్యం
బంగారు వంటిది. మేహము, నిస్త్రాణ, విస్తృత్వము హరించి బలమును, రక్తవృద్ధిని కలిగించును. 20 రో డబ్బీ రు. 3-50
రోజాపుష్ప లేహ్యము
అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి దక్కగా విరేచనమును, జీర్ణశక్తి కలిగించును. 15 రో. డబ్బీ రు. 1-25. పోస్టేజి రు. 1-25.
మా క్యాటలాగు, క్యాలండరు ఉచితం.
పి.సి.పి. అండ్ కో., ఆయుర్వేదసమాజం.
పెరిదేపి, నెల్లూరుజిల్లా.

యుగోస్లావియాలో మా పర్యటన

ఫ్యాక్టరీలలో కార్మిక స్వాయం పరిపాలనా పద్ధతులెలా ఉంటాయి?

యుగోస్లావియా కమ్యూనిస్టుల లీగ్ 8 వ కాంగ్రెస్‌కు, భారత కమ్యూనిస్టుపార్టీ తరపున నన్నూ, కామ్రేడ్ హెచ్. కె. వ్యాస్‌నూ సౌహార్ద ప్రతినిధులుగా పార్టీ నియమించింది. కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తిరువనంతపురంలో సమావేశమైనపుడే, యుగోస్లావియా లీగ్‌తో పార్టీ సంబంధాలు పెట్టుకోవాలనీ, మన పార్టీ కాంగ్రెసుకు దానిని ఆహ్వానించాలనీ నిర్ణయించబడింది. చైనా కమ్యూనిస్టు పార్టీ, ఆ పార్టీ సిద్ధాంతాలతో ఏకీభవించే మరి కొన్ని పార్టీలు మినహా ఇతర సోదర కమ్యూనిస్టు పార్టీలన్నీ యుగోస్లావియా లీగ్‌తో, ఒక సంవత్సరానికి క్రితం పైగానే, అలా సంబంధాలు నెలకొల్పుకొన్నాయి.

యుగోస్లావియా పరిస్థితుల గురించిన మన పరిజ్ఞానం ఎంత తక్కువంటే, యుగోస్లావియా సోషలిస్టు దేశం కాదనీ, ఆ దేశంలో పెట్టుబడిదారీ విధానం తిరిగి తలయెత్తుతున్నదనీ చైనా కమ్యూనిస్టుపార్టీ చేసే ప్రచారానికి మన పార్టీలోని అనేకమంది కామ్రేడ్‌లుఆహుతయ్యారు. యుగోస్లావియాను గురించి వక్రంగా చిత్రించిన భావాలు ఆంతగాఢంగా మనలో నాటుకుపోయాయి. అందుచే స్వయంగా వాస్తవ విషయాలను చూడడానికీ, సాధ్యమైనంత మేరకు విషయాలను స్వయంగా చూచి, మన పార్టీకి, ప్రజలకు నివేదించడానికి అర్హత చెందాము

సౌహార్ద్ర ప్రతినిధులు

మేము బెల్గ్రేడ్‌లో డిసెంబర్ 7 వ తేదీ రాత్రిని దిగాము. తిరిగి 11 వ తేదీకే భారతదేశం వెళ్ళవలసి వచ్చింది. భారత కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్‌కు సకాలంలో హాజరు కావలసియున్నందున ఇలా త్వరలో వెళ్ళవలసవచ్చింది. అందుచేత మేము యుగోస్లావియాలోఉన్నది ఐదురోజులుమాత్రమే. వివాదానికి, వైవిధ్యానికి అస్పదమైన యుగోస్లావియా గురించి తెలుసుకోడానికి ఇది చాలా స్వల్పకాలం. అందుచే ఉన్న స్వల్ప వ్యవధినీ సాధ్యమైనంత బాగా ఉపయోగించుకోవాలి. అలాగే ఉపయోగించుకున్నాం. యుగోస్లావియా కమ్యూనిస్టుల లీగ్ కాంగ్రెస్‌కు 30 దేశాలనుండి సౌహార్ద ప్రతినిధులువచ్చారు. అలా వచ్చినవారిలో సోవియట్ యూనియన్, అల్బేనియా తప్ప తక్కిన సోషలిస్టుదేశాల కమ్యూనిస్టు పార్టీలవారున్నారు. మంగోలియా, ఫ్రాన్సు, స్పెయిన్, ఇటలీ, చిలీ, ఫిన్లాండ్, మొరాకో ఇంకా తదితర దేశాల ప్రతినిధులు హాజరయ్యారు.

శ్రీ నీలం రాజశేఖరరెడ్డి

ఇటలీ, జపాన్ సోషలిస్టుపార్టీల ప్రతినిధులుకూడా హాజరయ్యారు. ఇటలీ సోషలిస్టు పార్టీలలో అత్యంతఅతివాదపార్టీ ప్రొలిటేరియన్ యూనిటీ సోషలిస్టుపార్టీ. ఇది ఇటలీ కమ్యూనిస్టుపార్టీతో సన్నిహితంగా ఉంటున్నది. ఈ ప్రతినిధివర్గం సందేశం కూడా ఇతర సోదరపార్టీల ప్రతినిధుల సందేశాలతోను, కాంగ్రెసుకూ అనుగుణంగా వుంది. ఇంకొకసోషలిస్టుపార్టీ నెన్నీపార్టీ. ఇది మోరో మిశ్రమ ప్రభుత్వంలో భాగస్వామిగా వుంది. ఈ పార్టీ సందేశం లాంఛనప్రాయంగా మాత్రమే వుంది.

సౌహార్ద ప్రతినిధివర్గాలలో, నూతనంగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికా, అరబ్ ప్రపంచ ప్రతినిధులు, స్వాతంత్ర్యోద్యమ ప్రతినిధులు ఆసక్తి కలించారు.

ఆల్జీరియా విమోచనోద్యమం (యఫ్. యల్. యన్.) ఘనా ప్రజా కన్వెన్షన్, గినీ డెమాక్రటిక్ పార్టీ, సూడాన్, మాలీయూనియన్, అరబ్ సోషలిస్టు యూనియన్ ప్రతినిధులు వచ్చారు.

వీరు కమ్యూనిస్టులో కాదో మాకు తెలియదు. కాని వారి సందేశాలు పూర్తిగా మనఃపూర్వకమైన సామ్రాజ్యవాద వ్యతిరేక ధోరణితోనూ నిండివున్నాయి.

తమ ప్రజల లక్ష్యమైన సోషలిస్టు ధ్యేయాల గురించి వారు చెప్పినపుడు కాంగ్రెస్ ప్రతినిధులు మిన్నుముట్టేటట్టు హర్షధ్వానాలు చేశారు. యుగోస్లావియా కమ్యూనిస్టుల లీగ్‌తో వారు సత్సంబంధాలు కల్గియున్నట్టు కన్పించుతుంది, తగినంత గౌరవాన్ని కూడా దానిపై మొదల కల్గియున్నట్లు కన్పించుతోంది.

మార్షల్ టిటోను గురించి, యుగోస్లావియా కమ్యూనిస్టుల లీగ్‌ను గురించీ ఆల్జీరియా విమోచనోద్యమ (యఫ్. యల్. యన్.) ప్రతినిధి మాటలు ఇందుకు దక్కని నమూనా. ఆయన ఇలా అన్నారు:

"ల్యూబ్లానాలో ఏడవ (యు. క. లీ.) కాంగ్రెస్‌కు విమోచనోద్యమ ప్రతినిధివర్గం 1958 లో హాజరయింది. జాతీయ స్వాతంత్ర్యం కోసం జరిపిన కఠినమైన పోరాట క్రమంలో ఏర్పడిన సంబంధాలు, ఆల్జీరియా స్వాతంత్ర్యం పొందిన తర్వాత మరింత బలపడ్డాయి.. వలస విధానానికి వ్యతిరేకంగా పోరాట కాలంలో యుగోస్లావియా మాకు నైతికంగాను భౌతికంగా ఇచ్చిన సహాయం గురించి ఈసారి కూడా ప్రస్తావించడంఅవసరమనిభావిస్తున్నాం."

బెన్ బెల్లా పంపిన టెలిగ్రామ్ మరింత సుస్పష్టంగా వుంది.

ఆయన ఇలా అన్నారు:

"సామ్రాజ్యవాదానికి, నయావలస విధానానికి వ్యతిరేకంగా, ప్రపంచంలో శాంతి కోసంచేసే పోరాటంలో నిశ్చితంగా నిమగ్నమైన దేశాలలోకి మీ దేశాన్ని దూరదృష్టిగల మార్షల్ టిటో నాయకత్వాన మీ పార్టీ చేర్చింది."

ఈ ప్రతినిధివర్గాలు ప్రాతినిధ్యంవహించిన పార్టీలు లేక సంస్థలు కార్మికవర్గ పార్టీలుకాదు, మార్క్సిస్టు - లెనినిస్టు సిద్ధాంతాన్ని అవలంబించిన పార్టీలంతకన్నా కాదు. ఈ కాంగ్రెస్‌కు వారినెందుకు ఆహ్వానించారని యుగోస్లావియా కామ్రేడ్‌లను కొందరిని మేం అడిగాం. ఇలా ఆహ్వానించడం మాకు అసాధారణంగా కన్పించింది.

వారు చెప్పిన సమాధానం ఇది:

ఈ ప్రతినిధివర్గాలు తమ ప్రజల నిజమైన సోషలిస్టు ధ్యేయాలను ప్రతిబింబించే సంస్థలకు చెందినవారు. ఈ సంస్థలు పెట్టుబడిదారీయేతర అభివృద్ధి పంథా దిశలో పనిచేస్తున్నాయి ఐతే వీటికింకా స్పష్టమైన శాస్త్రీయ దృక్పథం లేదు. మార్క్సిస్టు - లెనినిస్టు పార్టీలతో సన్నిహిత సంబంధంవల్ల శాస్త్రీయ సోషలిజాన్ని స్పష్టంగా అవగాహన చేసుకోడానికి తోడ్పడుతుంది. తమతమ దేశాలలో ఈ సంస్థలు, అత్యంత విప్లవ శక్తులకు ప్రాతినిధ్యం వహించుతున్నాయి. ఆ యా

(మిగతా 8 వ పేజీలో)

హంగరి దళం 18 వ తేదీన హైదరాబాద్ వచ్చింది. రవీంద్ర భారతిలో 19 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు సాంస్కృతిక ప్రదర్శన లిస్తున్నది.



విజ్ఞులైన తల్లిదండ్రులు కుటుంబ నియంత్రణకై కాన్‌టాబ్
గర్భనిరోధక సురుగుమాత్రలనే వాడుతారు.
వాడకం అతి తేలిక, నమ్మకమైనవి, చౌకకు చౌక.
ఇండియా ప్రభుత్వం అధికారపూర్వకంగా అనుమతించినవి.
వాడక విధానం వివరంగా పెట్టెలోపలి కాగితంలో పేర్కొనబడింది.
స్మిత్, స్టానిస్ట్రీట్ & కం., లిమిటెడ్
హైదరాబాద్ . విజయవాడ

హోల్ సెల్లింగ్ ఏజంట్లు
నాగి సేల్సు కార్పొరేషను,
177, జగన్నాథ్ శంకర్ సేట్‌రోడ్, బొంబాయి

నేటి ప్రపంచం

టర్కీ విదేశాంగవిధానంలో వస్తున్న మార్పులకు కన్నుకుట్టిన అమెరికా

టర్కీలో ఇస్మత్ ఇనోను ప్రధానిగా ఉన్న మంత్రివర్గం ఈనెల 14 వ తేదీని పతనమయింది. బడ్జెట్‌పై ఓటింగ్‌లో ప్రతిపక్షాలన్నీ ఏకమై ఈ మంత్రివర్గాన్ని ఓడించాయి. ఇది అమెరికా కుట్రఫలితమే అని ఖండిస్తూ మరొక రెండు మూడు రోజుల్లో టర్కీ రాజధాని అంకారాలో విద్యార్థులు ప్రదర్శన జరిపారు. కరపత్రాలుకూడా ప్రచురించారు.

ఇటీవలి పరిణామాలు కొన్ని పరిశీలిస్తే, ఈ విమర్శ ఎంత సత్యమో స్పష్టమవుతుంది.

"టర్కీ సోవియట్ సంబంధాలలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభమవుతున్నద"ని, ఉభయ దేశాల మధ్య కుదిరిన సాంస్కృతిక ఒప్పందంపైమాస్కోలో ఇటీవలసంతకాలుజరిగినప్పుడు, సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రి గ్రోమికో అన్నారు.

ఏదో మాట వరసకి అన్నమాటలు కావివి. టర్కీ విదేశాంగ విధానంలో కొద్దికాలంగా కానవస్తున్న పోకడలను గమనించి అన్నమాటలే ఇవి. సోవియట్‌తో టర్కీ సాంస్కృతిక ఒడంబడిక ఒకటి చేసుకోవడమే ఈ నూతన పోకడకు ఒక విస్పష్టమైన నిదర్శనం. అంతే కాదు, ఉభయదేశాలమధ్య వర్తక ఒడంబడికకు కూడా సంప్రతింపులు ప్రారంభమయాయి.

ఉభయ దేశాలమధ్య పార్లమెంటు ప్రతినిధుల రాకపోకలు జరిగాయి. సాంస్కృతిక ఒడంబడికపై సంతకాలు జరిగిన తరువాత సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకులలో ఒకరయిన పోద్గోర్నీ నాయకత్వాన సోవియటు పార్లమెంటు ప్రతినిధివర్గం టర్కీ వెళ్లింది. టర్కీ పార్లమెంటు సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ "లెనిన్, కమాల్ అటాటర్కులు ప్రారంభించిన సత్సంబంధాలను తిరిగి నెలకొల్పుకోవలసిన సమయమాసన్నమయింద"ని, మరొక సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నారు: "లెనిన్, కమాల్ అటా టర్కు రోజుల్లో మన ఉభయ దేశాలమధ్య ఉన్న సన్నిహిత మైత్రిని టర్కీ ప్రజల్లాగానే, సోవియట్ ప్రజలుకూడా ఎంతో సంతోషంతో జ్ఞాపకం చేసుకుంటారు. మన ఉభయదేశాల ప్రజలకూ ఎంతో అవసరమయిన ఆసత్సంప్రదాయాలను తిరిగి నెలకొల్పుకోగలము; ముమ్మాటికీ నెలకొల్పుకోగలము; నెలకొల్పుకోవాలి."

అధునిక టర్కీ నిర్మాత అయిన కెమాల్ అటా టర్కు రోజుల్లో సోవియట్, టర్కీ దేశాలమధ్య ఏర్పడిన ప్రగాఢమైత్రి, దానివల్ల టర్కీ ప్రజలకు చేకూరిన మేలు, టర్కీ ప్రజల మనస్సుల్లో ఇటీవల అంతకంతకు ఎక్కువగా మెదల నారంభించాయనేందుకు స్పష్టమయిన నిదర్శనాలున్నాయి.

"సోవియట్ యూనియన్‌తో మైత్రి అనేది కమాల్ అటాటర్కు మనకిచ్చిన ఆదేశం"అని అహ్మద్‌సుక్రీ ఎస్మర్ అనే సుప్రసిద్ధ పత్రికా రచయిత 'ఉలుస్' అనే పత్రికలో ఇటీవల రాశారు. 1921 వ సంవత్సరంలో యమ్. వి. ఫ్రుంజ్ నాయకత్వంకింద అంకారా వచ్చిన సోవియట్ ప్రతినిధివర్గాన్ని సన్మానించేందుకు జరిగిన సభలో కమాల్ అటాటర్కు చేసిన ప్రసంగం పూర్తి పాఠాన్ని "మిల్లియత్" అనే పత్రిక పునర్ముద్రించింది. సోవియట్ ప్రజలతో మైత్రిని పటిష్టం చేసుకోడానికి నిర్విరామంగా కృషిచేయగలనన్న దృఢసంకల్పాన్ని అటాటర్కు ఆ ఉపన్యాసంలో మరొకసారి వ్యక్తం చేశారు.

సోవియట్‌తో తిరిగి మైత్రికై ఈ విధంగా టర్కీలోవ్యక్తమవుతున్నఆకాంక్ష శాంతికాముకులకు సంతోషమూ, సామ్రాజ్యవాదులకు కలవరమూ కలిగించింది. "చాలకాలంగా అమెరికా తోక పుచ్చుకు పోతూన్న టర్కీ, సైప్రెస్ అనుభవం తరువాత, పశ్చిమ రాజ్యాలపై ఆధారపడి బ్రతకడం లాభం లేదని గ్రహించింది పాత మిత్రుల పట్లా ఇరుగు పొరుగు దేశాలపట్లా, సంబంధాల విషయంలో కొంత స్వాతంత్ర్యం కనబరచ నారంభిస్తూంద"ని "అల్ అలమ్" అనే మొరాకో పత్రిక హర్షంతో వ్యాఖ్యానించింది.

టర్కీ విధానాల్లో మార్పు ఈ ఒక్క విషయంలోనేకాదు. అమెరికావారి అట్లాంటిక్ కూటమి, ఉమ్మడి అణ్వస్త్రబలగంలో పాల్గొనేందుకు కూడా టర్కీ ప్రభుత్వం నిరాకరించింది. అంతేకాదు, మొన్నమొన్న అణుశక్తి చోదిత అమెరికా నౌక నౌకాదానికి తన ప్రాంతీయ జలాల్లో ప్రవేశించడానికి అనుమతిని నిరాకరించింది.

సామ్రాజ్యవాద కూటమి ప్రభావం నుండి టర్కీ ఏ కొద్దిగా బయటపడినా, శాంతికాముక దేశాలకది సంతోషదాయకమే, సందేహంలేదు.

కాని, సామ్రాజ్యవాద శక్తులకూ, వారి గులాములకూ అది అంత కంటకం అనేది కూడా నిస్సందేహం. సోవియట్‌తో టర్కీ సాంస్కృతిక ఒడంబడిక కుదుర్చుకోవడం తనకు కంపరం కలిగించిందని, ప్రధాన ప్రతిపక్షమయిన జస్టిస్‌పార్టీ ప్రతినిధి ఒకడు అన్న మాటలే ఈ వర్గాల వైఖరికి ప్రతిబింబం. దేశద్రోహులుగానూ ప్రజాహంతకులుగానూ లోగడ న్యాయవిచారణల్లోరుజువయిశిక్షలుపొందినమాజీ ప్రధాని మెండెరిస్. మాజీఅధ్యక్షుడు బయార్ లపార్టీ ఈ జస్టిస్‌పార్టీ. టర్కీ రాజకీయాల్లో ఇది అమెరికా సామ్రాజ్య వాదుల కీలుబొమ్మ.

భౌగోళికంగా టర్కీ దేశం ఉన్నకీలక స్థానాన్ని బట్టి అది సామ్రాజ్య వాదుల వ్యూహాల్లో ముఖ్య స్థానం అలంకరిస్తూ ఉంది, దానిని స్థావరంగా చేసుకుని పశ్చిమాసియాలో ఉత్పాతాలకోసం తమదుష్టపన్నాగాలు సాగించుకోవచ్చునన్నది. అమెరికా ఉద్దేశం.

ఇటువంటి టర్కీ, ఇంతకాలం తమకు నమ్మిన బంటులాగా ఉన్న టర్కీ, ఉన్నట్టుండి చేయిజారిపోవడం సామ్రాజ్యవాద శక్తులకు ముఖ్యంగా అమెరికావారికి ఏమాత్రం సహింపరాని విషయమయింది. తమ కీలుబొమ్మలన్నింటినీ పోగుచేసి రంగంమీదికి వదిలారు. డబ్బుపెట్టి పార్లమెంటు సభ్యులను కొన్నారు. మొన్నటి పార్లమెంటు సమావేశానికి ముందు టర్కీలోని అమెరికా రాయబారి పనిగట్టుకొని అన్ని ప్రతిపక్ష ప్రధాన కార్యాలయాలకు వెళ్లి రహస్య మంతనాలు సాగించాడు మంత్రివర్గాన్ని కూలద్రోశారు. ఈ విషయాలన్నిటినీ అంకారా విద్యార్థులు తమ కరపత్రంలో వివరించారు.

ఇవి సామ్రాజ్యవాద కుట్రదారులకు ఒక విజయంగానే పైకి కనపడవచ్చు. కాని, టర్కీకి సంబంధించినంతవరకు, వారి అంతిమ పరాజయం ప్రారంభ మయిందనేందుకు పైని పేర్కొన్న పరిణామాలే నిదర్శనం. అమెరికా కుట్రలు చివరకు భగ్నం కాగలవనీ, టర్కీలో ఇటీవల కానవచ్చిన కొత్త పోకడ ముందు ముందు మరింత బలీయం కాగలదనేందుకు టర్కీ విద్యార్థులు అమెరికా కుట్రలను వెల్లడి చేసి, ప్రజలను హెచ్చరించడమే ఒక ప్రబల నిదర్శనం.

బల్గేరియా బడ్జెటు

బల్గేరియా జాతీయ శాసనసభ తొమ్మిదవ సమావేశంలో దేశ ఆర్థిక ప్రణాళికను 1965 బడ్జెటును చర్చించి ఆమోదించింది.

1964 సంవత్సరంలో ఉత్పత్తి అంచనాల కంటే, 1963 సంవత్సరంలో దాదాపు 9.8 శాతం ఎక్కువ ఉత్పత్తి చేయుటకు వీలుగా ఈ జాతీయ ఆర్థిక ప్రణాళికలో నిర్దేశింపబడింది. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి లక్షలక్షల కిలోవాట్లకు, బొగ్గు ఉత్పత్తి 290 లక్షల టన్నులకు, ఉక్కు ఉత్పత్తి 575,000 టన్నులు, ఇనుముతప్ప మిగతా లోహాల ఉత్పత్తి 180,000 టన్నులు, సీసము నిలవయుంచే బ్యాటరీల సంఖ్య 840 000 (ట్రాక్టరు ఉత్పన్నమయినవి 4,000 విద్యుచ్ఛక్తితో నడుపబడే ట్రక్కులు తదితర సామగ్రి 40,500 ఇంకా నత్రజని, భాస్వరపు ఎరువులను 356,000 (నత్రజని, భాస్వరాముల రూపంలో) టన్నులు. సిమ్మెంటు 28 లక్షల టన్నులు, ప్రత్తి (నూలు) ఉన్ని వస్త్రములు 3000 లక్షల మీటర్లు, డబ్బాలలో నిలవయుంచే కూరగాయలు, పండ్లు, మొదలైనవి 422,000 టన్నులు ఉత్పత్తి చేయాలని ఈ ఆర్థిక ప్రణాళికలో నిర్దేశింపబడింది.

వ్యవసాయోత్పత్తులు కూడా దాదాపు 8 శాతం ఎక్కువ చేయబడతాయి. కేపిటల్ పెట్టుబడి పద్దు క్రింద దాదాపు 11,890 లక్షల లీవా ఖర్చు పెట్టడానికి నిర్ణయించారు. ఇందులో పరిశ్రమలను అభివృద్ధిచేయడానికి 7930 లక్షల లీవా ఖర్చు పెడతారు.

ఇక ప్రజోపయోగకరమైన కట్టడాలకు సాంస్కృతిక సంబంధమైన కట్టడాలకు గృహ నిర్మాణ పథకాల నిర్వహణకుగాను 620 లక్షల లీవా ఖర్చుపెట్టాలని నిర్ణయం తీసుకోబడింది. ఇక రహదార్లు ప్రయాణ సౌకర్యాలు అభివృద్ధిచేయడానికిగాను 1,100 లీవా ఖర్చు పెట్టుటకు నిర్ణయించారు.

వ్యవసాయ రంగం అభివృద్ధి పరచుటకుగాను దాదాపు 3 540 లక్షల లీవా ఖర్చు పెడతారు. ఇందులో దాదాపు 1,250 లక్షల లీవా పెట్టుబడి క్రిందను, అప్పుల క్రిందను ఖర్చుచేయవలసి వుంటుంది.

ఉగాండాపై అమెరికా దాడి: ఆఫ్రికా దేశాల్లో ఆగ్రహావేశం

కాంగో జాతీయ విముక్తి పోరాటాన్ని అణచటంలో షోంబే మూకలకు తోడ్పడుతున్న అమెరికా యుద్ధ విమానాలు పొరుగునున్న ఉగాండాపైకి కూడా తమ దురాక్రమణ చర్యలను విస్తరింపచేశాయి. ఉగాండా సరిహద్దులను అతిక్రమించడమే కాక, రెండు గ్రామాలపై బాంబులనుకూడా కురిపించాయి.

బుద్ధిపూర్వకంగా ఒడిగట్టిన ఈ దురాక్రమణచర్యకు బాధ్యత అంతాఅమెరికాదేననీ, దీనివల్ల కలిగే పరిణామాలకు కూడా అమెరికాయే బాధ్యత వహించవలసి ఉంటుందనీ ఉగాండా ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది. తన భద్రతకు అవసరమయిన సైనికచర్యలను తీసుకోవడం కూడా ప్రారంభించింది.

అమెరికా సామ్రాజ్యవాదులు ఒడిగట్టిన ఈ దురాగతం స్వతంత్ర ఆఫ్రికా దేశాలన్నిటిలోనూ పట్టరాని ఆగ్రహావేశాన్ని పెల్లుబకజేసింది. ఆ దేశాలన్నీ అమెరికా యుద్ధోన్మాదుల చర్యను ముక్తకంఠంతో ఖండించాయి. స్వతంత్ర ఆఫ్రికా దేశాల స్వాతంత్ర్యాన్ని హరించి, వలస దాస్యాన్ని తిరిగి తెచ్చిపెట్టాలనే ఉద్దేశంతోనే అమెరికా ఇటువంటి చర్యలకు పూనుకుంటున్నదని ఆదేశాల నాయకులు స్పష్టం చేశారు. ఈచర్య ఒక్క ఉగాండా స్వాతంత్ర్యానికి మాత్రమే కాకుండా, ఆఫ్రికాదేశాలన్నిటి స్వాతంత్ర్యానికి కూడా ప్రమాదకరమని హెచ్చరించారు. తన స్వాతంత్ర్యాన్నికాపాడుకోవడంలో ఉగాండాకు అవసరమయిన సహాయం అంతా అందజేస్తామని విస్పష్టమయిన ప్రకటనలు చేశారు.

ఉగాండాపై అమెరికా ఈ దౌష్ట్యానికి ఒడిగట్టడానికి కారణం ఏమిటి? కాంగో జాతీయ విముక్తి పోరాటానికి తన సానుభూతిసహకారాలను అందజేయడమే ఉగాండా చేసిన పాపం. అందుకు కక్షబూని ఉగాండా భద్రతను, సార్వభౌమాధికారాన్ని దెబ్బ తీయబూనుకుంది.

కాంగో జాతీయ విముక్తికి సానుభూతి సహకారాలను అంద జేస్తున్నది ఉగాండా ఒక్కటే కాదు, కాంగో జాతీయ విముక్తి సంఘటనకు మొదట్లో కాంగో (బ్రజావిల్), ఆ తరువాత ఉగాండా ప్రధాన కార్యాచరణ స్థానంగా ఉన్న మాట నిజమే. కాని, కాంగోలోనే విశాలమైన ప్రాంతం విముక్తమయిన తరువాత ఈ అవసరం లేకపోయింది. కాంగో గడ్డమీదనే తన కేంద్రాన్ని ఏర్పరచుకుని, స్వతంత్ర కాంగో ప్రభుత్వాన్ని కూడా స్థాపించుకొని, విముక్తి పోరాటాన్ని కొనసాగిస్తూంది, ఆ జాతీయ విముక్తి సంఘటన. ఈ పోరాటాన్ని కాంగో (బ్రజవిల్లి) ఉగాండా దేశాలతోపాటు స్వతంత్ర ఆఫ్రికా దేశాలన్నీ-ఏ ఒకటో రెండో మినహాయించి తమ సానుభూతి సహకారాలను ప్రకటించాయి.

ఈనాడు షోంబే మూకను అడ్డంపెట్టుకొని కాంగో ప్రజలపై యుద్ధాన్ని ప్రధానంగా సాగిస్తున్న అమెరికా సామ్రాజ్య వాదులకు ఈ పరిణామం ఏంతమాత్రం రుచించలేదని వేరే చెప్పనక్కరలేదు. ఉగాండాపై చిన్నదెబ్బతీస్తే సైనికంగానూ, ఇతర విధాలా ఎంతో దుర్బల స్థితిలో వున్న ఈ స్వతంత్ర ఆఫ్రికా దేశాలన్నీ హడలిపోయి, కాంగో విముక్తి పోరాటాన్ని బలపరచడం మాని వేస్తాయని అంచనా వేసుకున్నారు. అతరువాత ఒక్కకాంగోలోనేకాకుండా మెల్లమెల్లగా తమ ఆధిపత్యాన్నీ, ఏదో ఒక రూపంలో వలస వ్యవస్థనూ తిరిగి నెలకొల్పుకోవచ్చని ఊహాసౌధాలు నిర్మించుకున్నారు. ఆ ప్రకారంగానే ఉగాండాపై చిన్న దెబ్బతీశారు.

కాని వారు ఆశించినదొకటి, జరిగినది వేరొకటి. అమెరికావారి ఈ దుష్టపన్నాగాన్ని అభివృద్ధి కాముక ఆఫ్రికా దేశాలన్నీ ఒక్కటై ఎదుర్కొని భగ్నం చేయ నిశ్చయించుకున్నాయి.

ఈ నాడు ఆఫ్రికా ఖండంలో అమెరికా సామ్రాజ్య వాదులు, వారి గులాములూ ఒంటరి వాళ్ళయి పోయినంతగా ఇదివరకెన్నడూలేరు.

ఈ పరిణామాలకూ, వియత్నాం రంగంలో అమెరికా పన్నాగాల పరిణామాలకూ సారూప్యం ఎంతైనా ఉంది, దక్షిణ వియత్నాంలో జాతీయ విముక్తి పోరాటాన్ని అణచడానికి అమెరికా సాగిస్తున్న యుద్ధం విఫలమయినట్లుగానే కాంగోలోకూడా జరుగుతూ ది. దక్షిణ వియత్నామ్ పోరాటాన్ని పొరుగుదేశాలకు విస్తరింప చేయజూసినట్లుగానేఇక్కడా ప్రయత్నిస్తున్నారు. వియత్నామ్ రంగంలో ఆ ప్రయత్నాలకు ప్రపంచమంతటా వ్యతిరేకత ఎదురైనట్లుగానే ఇక్కడా జరిగింది. వియత్నామ్ రంగంలో అమెరికా పన్నాగాలకు ప్రాప్తించనున్న పరాజయమే ఇక్కడాతథ్యం.

— తాపీ మోహనరావు

తెలుసుకోతగ్గ విశేషాలు

అరబ్బు దేశాలపై అమెరికా కసి

"గతకాలపు అవశేషాలనుండివిముక్తి కలిగించి, నూతన స్వతంత్ర దేశాలకు ఆర్థిక సామాజిక అభివృద్ధిని సాధించేందుకు తోడ్పడటం" తమ విదేశాలకు సహాయ పథకం లక్ష్యాలలో ఒకటని, అమెరికా అధ్యక్షుడు జాన్సన్, ఇటీవల అమెరికా పార్లమెంటుకు పంపిన ప్రకటనలో పేర్కొన్నారు. 'ఆకలితో అలమటించే వారికి సహాయంచేయడం" కూడా ఒక లక్ష్యమన్నారు

అమెరికా వారు బయటికి ప్రకటించే ఆశయాలకూ, అసలుఉద్దేశాలకూ వ్యత్యాసం ఉన్న విషయం జగద్విదితం. ఇప్పుడీ ఆశయ ప్రకటన విషయంకూడా అంతే అన్నది ప్రస్ఫుటంగా తెలిసోడానికి అట్టేరోజులు పట్టలేదు.

ఆ ప్రకటన జరిగి రెండువారాలయినా తిరగకముందే, అందుకు పూర్తిగా భిన్నమైన ధోరణిని నగ్నంగా ప్రదర్శిస్తూ అమెరికా ప్రతినిధుల సభ ఒక నిర్ణయం చేసింది.

ఐక్య అరబ్బు రిపబ్లిక్ (ఈజిప్టు)కి మిగులు ఆహార పదార్థాల అమ్మకాన్ని వెంటనే నిలిపివేయాలన్నది ఈ నిర్ణయం. ఈజిప్టుపై ఎందుకింత కోపంవచ్చిందో 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక బయటపెట్టింది. "అధ్యక్షుడు నాజర్‌పట్లా, అయనచేస్తున్న విధానాలపట్లా ఈ దేశం (అమెరికా) అంతటా పెల్లుబుకుతున్న ఆగ్రహాన్ని ఈ నిర్ణయం ప్రతిబింబిస్తున్నద"ని ఆపత్రిక వెల్లడించింది

ఇంతకూ నాజర్ చేస్తున్న ప్రకటనలు, అనుసరిస్తున్న విధానాల సారాంశం ఏమిటి? తన దేశంలో మునుపటి వలస వ్యవస్థ అవశేషాలను నిర్మూలించడమూ, తిరిగి ఏనాటికీ దాసత్వం దాపురించకుండా ఉండేందుకయి ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను పటిష్టం చేసుకోవడమూ, దేశాభివృద్ధికి అంతరాయం కలగకుండా ఉండేందుకు అంతర్జాతీయ రంగంలో శాంతికాముక విధానాలను అనుసరించడమూ, ఆఫ్రికా ఖండంలో కొత్తగా స్వాతంత్ర్యం సాధించుకున్న సోదర దేశాలు కూడా ఇవే లక్ష్యాలను సాధించుకొనేందుకు తన శక్తికొలది తోడ్పడడమూ - ఇదే దాని సారాంశం. నిజానికి ఈ లక్ష్యాలు జాన్సన్ పైకి ప్రకటించిన లక్ష్యాలకు భిన్నమేమీ కావు. ఆ విధాన ప్రకటనలో అమెరికా పాలక వర్గానికి చిత్తశుద్ధి ఏమయినా వుంచే, నాజర్‌కి, అటువంటి ఆశయాలతోనే పని చేస్తున్న ఇతర దేశాధినేతలుకూ శక్తి కొలది తోడ్పడాలి. కాని, అమెరికా పాలక వర్గం ఉద్దేశం అదికాదు కదా!

కార్మికుల పొట్టగొట్ట జూచిన ఇటలీ మంత్రికి గుణపాఠం

ఎన్ని విధాల చెప్పినా లెక్క చేయకుండా పనివారి పనిభారం పెంచడానికే నిశ్చయించుకొన్నాడు ఇటలీ తంతి తపాలా శాఖ మంత్రి కార్లో రుస్సో. క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీకి చెందిన ఈ ప్రబుద్ధుడు, పొదుపు కార్యక్రమాన్ని ఏమయినా సరే అమలు జరిపి తీరుతానంటూ బయలుదేరాడు అయితే అయిన కంటికి పనివారి వేతనాలే కనిపించాయి. పొదుపు చేయడానికి పనివారికి చాల ఎక్కువ జీతాలిస్తున్నా మనుకున్నాడు. అయినా, పనిభారం పెరిగిపోయిందన్న ఆందోళన అతని దృష్టికి ఘోరం అనిపించింది, ఇంకా ఎక్కువమందిని చేర్చుకోవాలన్న సూచన అర్థం లేనిదని తోచింది ఎక్కువమందిని చేర్చుకొంటే ఖర్చు పెరిగిపోతుందేగాని, పొదుపు ఉండదుకదా అనుకున్నాడు అది జరగకూడదని నిశ్చయం చేసుకున్నాడు

డిపార్టుమెంటుకి అవసర మయినదానికన్నా 35 వేల మంది తక్కువ ఉన్నారన్న విషయం ఆయనకు అక్కర లేకపోయింది. ఇంకెవ్వరినీ పనిలోకి తీసుకోకూడదని శాసించాడు. అంతే కాదు, ఉన్నవారికి ఓవర్‌టైంకూడా చెల్లించకూడదన్నాడు.

ఇక లాభంలేదు - ఈయనకు తగిన గుణపాఠం నేర్పవలసిందే అని పనివారు నిశ్చయించుకున్నారు. తంతి తపాలా ఉద్యోగులు 1,40 000 మంది ఒక నిర్ణయానికి వచ్చారు. నిబంధనలనుపాటిస్తూఖచ్చితంగా పనిచేయడం-కాని. ఏమైనాసరే ఓవర్‌టైమ్ పనికి ఒప్పుకోకుండా ఉండటం, ఇదీ వారి నిర్ణయం.

దీనిని అమలు జరిపారు కొద్దిరోజులకే తపాలా ఆఫీసుల్లో డెలివరీకాని ఉత్తరాలూ, బంగీలూ పేరుకుపో నారంభించాయి చివరకు 75 టన్నుల పత్రికల కట్టలూ ఎనిమిది టన్నుల ఉత్తరాలూ మిలాన్ పోస్టాఫీసులనూ, 80 వేల రిజిస్టర్డు ఉత్తరాలూ 110 టన్నులకు పైగా ఇతర తపాలా నేపుల్స్‌లోనే పేరుకుపోయాయంటే పరిస్థితిని ఊహించవచ్చు. రోమ్‌లో నయితే, పేరుకుపోయిన ఉత్తరాలు వగైరాలతో భూగర్భ స్టోర్‌రూమ్‌లు భర్తీ అయిపోయాయి.

ఈ రూపంలో పోరాటం కొన్ని వారాలు సాగింది ప్రభుత్వం కొన్నిరోజులు మొండి కేసింది. నేపుల్స్ మొదలయిన చోట్ల సైనికుల చేత ఉత్తరాల బట్వాడా చేయించ జూచింది. చివరకు దిగిరాక తప్పింది కాదు. తాను చాలా దూరం పోయానన్న జ్ఞానోదయం రుస్సోకి కలిగినట్లుంది. ఇంకా బిగుసుకు కూర్చుంటే, దేశవ్యాపిత సమ్మె రావచ్చునన్న కంగారు కూడా కలిగినట్లుంది. తంతి తపాలా పనివారి కోర్కెలన్నిటికి అంగీకరించాడు. గుణపాఠం నేర్చుకున్నాడు.

మరొక మాజీ నాజీకి ఉన్నత పదవి

మరొక మాజీనాజీకిరాతకునికి అట్లాంటిక్ కూటమిలో ఉన్నత సైనికాధికార పదవిని కట్టబెట్టారు. అతనిప్పుడే అధికారం చెలాయించేది కూడా మరెక్కడో కాదు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో నాజీ మూకల దురాక్రమణకు గురిఅయిన డెన్మార్కు గడ్డమీదనే.

డెన్మార్కులోని జట్‌లాండ్, ష్లెస్విగ్-హోల్‌స్టీన్ మండలంలో అట్లాంటిక్ కూటమి సైన్యంలో భాగంగా కొంత డెన్మార్కు సైన్యం వుంది దానికింతవరకు జనరల్‌లార్సెన్ అనే డెన్మార్కుదేశస్థుడు సైనికాధికారిగా ఉండేవాడు. అతనిని తొలగించి అస్థానంలో, పశ్చిమజర్మనీకి చెందిన లెఫ్టినెంట్ జనరల్ కార్ల్‌వాన్ పోల్జేని అక్కడసైన్యాధిపతిగానియమించినట్లు యూరప్‌లోని అట్లాంటిక్ కూటమి సర్వసేనాని జనరల్ లిమాన్‌లెమ్నిట్జర్ ప్రకటించాడు, డెన్మార్కులో తమ పలుకుబడి క్రింద సైన్యాన్ని ఉంచుకోవాలన్నది పశ్చిమ జర్మనీ సైనిక తత్వవాదుల చిరకాల వాంఛితము, ఇప్పటది నెరవేరింది. డెన్మార్కు గడ్డ మీద, డెన్మార్కు సైన్యంలో కొంత భాగానికి పశ్చిమ జర్మనీ సైనిక తత్వవాది సేనానిగా ఉంటాడు దీనిని డెన్మార్కు ప్రజలు ఎంత సహించగలరనేది అనుమానం.

గ్రంథ సమీక్ష

(రెవ పేజీ తరువాయి)

అనే మారు పేరుతో, ఈ కుటుంబాన్ని ఆదుకుంటాడు. అనూరాధను వివాహం చేస్తాడు. కాంట్రాక్టులు చేసి అపారమైన ధనం సంపాదించి, అదృష్ట వశాత్తు సుందరరామయ్యను కాంతమ్మలను తిరిగి కలిసి, అసలు నేరస్తుడను తానేనని, సుందరరామయ్య నిర్దోషి అని ప్రభుత్వానికి తెలియజేసి, కథాంతానికి అదృశ్యుడౌతాడు.

ఇదీ కథ సినిమా కథలా చివరకు సుఖాంతమౌతుంది రచన.

దీనిలో వాస్తవికత లేదు. నేరాలు చేయటం శిక్షను తప్పించుకోవటం, అపవాదులకు గురికావడం, వాటినుండి విముక్తికావటం, మొదలైనవన్నీ తేలికగా జరిగితే ప్రపంచంలో ఇంత దుఃఖం, బాధలు ఉండనే ఉండవు. హైస్కూలు విద్యార్థుల కథానిక రచన పోటీలలో మాత్రమే ఇంత విచిత్రంగా ఘటనలు జరుగుతూ ఉంటాయి.

రచన ప్రవాహంలాగా సాఫీగాసాగిపోవట ఒక్కటే విశేషం.

సుమ సౌరభాలు

సంకలనకర్త: శ్రీ కె. ఆర్. కె. మోహన్.
వెల 3.00 శ్రీముఖ ప్రచురణ,
పబ్లికేషన్స్, మచిలీపట్టణం

ఇందులో పదకొండుగురు రచయితల, కథానికలున్నాయి.

మొదటికథ పాప ఫలితం.

వేటలో అమాయకమైన, గర్భవతియైన లేడిని తుపాకితో కాల్చిన ఉద్యోగి ఇంటికి వచ్చేసరికి, అతనిభార్య ప్రసవ వేదనతో చనిపోయింది. ఆ పాపం అతనిని యావజ్జీవం వేధిస్తుంది. ఈబాధకథలోచక్కగాచిత్రితమైంది.

అడవి మల్లెలు అను కథలో ఒక యువతి విచిత్ర గాథ వర్ణితమైంది. చదువుకునేవయస్సులో ఆమె ప్రేమించిన యువకుడు, ఆమెను సోదరిగా మాత్రమే ప్రేమిస్తున్నానంటాడు. [illegible] అతడు మోసగాడని రుజువయింది. చివరకు తల్లిదండ్రులు కుదిర్చిన వ్యక్తిని వివాహం చేసుకుందామనుకుంటే పెండ్లికొడుకు రైలు ప్రమాదంలో మరణిస్తాడు. తగిలిన దెబ్బే తగిలే దురదృష్టవంతుల బాధామయ గాథను ఈ కథ హృదయంగమంగా చిత్రించింది.

మానవుడు, ప్రకృతి, నీలవేణి, ఆ కథల వెనుక, శరణార్థి, బంగారు సంకెళ్ళు, నేను చేసినపని, సౌందర్య కుసుమం, ఎడతెగని బంధం, కోర్టు రద్దుచేయలేని తీర్పు, విస్మృతి, మమత - ఇవి ఇతర కథానికలు.

యువరచయితలను ప్రోత్సహించటానికి ఉద్దేశింపబడినది ఈ సంకలనం.

ఆ కథల వెనుక, నీలవేణి, సౌందర్య కుసుమంవంటి కొన్నికథలలోని కల్పన నమ్మదగనంత అసహజంగా ఉన్నాయి మిగతాకథలలో మనస్తత్వ చిత్రణలో వర్ణనలో రచయితల శక్తి వ్యక్తమౌతున్నది.

ఇట్టి సంకలనాలు యువరచయితలను ప్రోత్సహించ గలవనటంలో సందేహంలేదు

వేలుపిళ్ళె

సి. రామచంద్రరావు
వెల 2-50
నవోదయ పబ్లిషర్స్, విజయవాడ-2

పరిస్థితుల చిత్రీకరణ, పాత్రపోషణ కళ్ళకుకట్టినట్లుండి, కథ చదివినంతసేపూ పాఠకుడు ఆ కథలో తన్మయుడయ్యేట్లుగా చేయటం ఉత్తమ కథా రచయిత లక్షణమని చెప్పవచ్చు.

ఆ దృష్ట్యా ఈ సంపుటిలో కథలన్నీ ఉన్నత శ్రేణికి చెందినవి.

మొదటి కథ నల్లదొర ఇంగ్లీషుదొరలతో పాటు సమాన స్థాయిలో జీవించే ఒక నల్ల దొర, అన్ని రంగాలలోనూ దొరలతో సమానంగా జీవిస్తూకూడా, ఒకసందర్భంలోనల్లవాడు, తెల్లవాడు అనే జాతిదురహంకారానికి గురైన ఘటన ఈ కథావస్తువు.

రెండో కథ ఏనుగులరాజు. నీలగిరిలోటీ తోటలుండేప్రాంతం. ఏనుగులసంచార కేంద్రం ఏనుగులంటే కొండజాతివారికిగల అభిమానం, వారిలో ఒక బాలుని సాహసగాథ ఇందులోని వస్తువు. ప్రేమ, సానుభూతిద్వారా, ఏనుగులను కూడా మచ్చిక చేసుకుని, ఆ కృషిలో మరణించిన కొండజాతి బాలుని కథ ఇది.

గాలిదేవుడు, పాప్సీ, డెన్‌పార్టీ-అనే కథలు కూడా టీతోటలలోని కుటుంబాల, అక్కడి పనివారలకు సంబంధించిన కథలు.

టెన్నిస్ టోర్నమెంటు, ఉద్యోగం ఈ రెండూ, ఉన్నతస్థాయికి చెందిన స్త్రీ పురుషుల మనస్తత్వాన్ని చిత్రించే కథలు.

అఖరుకథవేలుపిళ్ళె. నీలగిరి కొండలలో, చిన్న దుకాణం పెట్టుకుని కష్టపడి ధనార్జన చేసిన వేలుపిళ్ళె కొన్ని యాదృచ్ఛిక ఘటనల ఫలితంగా, మొదటి భార్యను వదలి సెందామల్లై అను మరొక స్త్రీని తెచ్చుకుంటాడు. ఆపిమ్మట నాలుగేండ్లపాటు జీవితంలో అంతకు ముందెన్నడూలేని తృప్తిని, ఆనందాన్ని అనుభవిస్తాడట.

తనను మాత్రమేకాక, ఇంకా అనేకులను కూడా సెందామల్లై ప్రేమిస్తున్నదని వేలుకు తెలుసు, అయినా బాధపడడు. తనకు కావలసిందేదో లభిస్తున్నది. ఇతర విషయాలు తనకెందుకు అనే ధోరణి ఏర్పరచుకుంటాడు. సెందామల్లై మృతి, వేలుపిళ్ళె విచారంతో కథ ముగుస్తుంది.

వేలుపిళ్ళె పాత్రద్వారా సామాజిక విలువలపై ఒక కొత్తతరహా వ్యాఖ్యను రచయిత ప్రవేశపెట్టాడు. ఇది ఈ కథ ప్రత్యేకత.

—బలరామమూర్తి

ఎర్రతేప

శ్రీ సోమంచి యజ్ఞన్న శాస్త్రిగారు రచించిన 'ఎర్రతేపు' అనే ఈ పుస్తకం, ప్రభుత్వ కార్యాలయాలలో జరిగే అనంతమయిన జాగును, వ్యంగ్యధోరణిలో వివరించుతుంది.

ప్రతి చిన్న పనికీ అనవసరమైన పైపై మూడే మూడడుగుల దూరంలోని మరొక టేబిల్‌మీదికి కాగితం వెళ్ళాలంటే నెలలపర్యంతం జరిగే ఆలస్యం, ప్రతిచిన్న వివరణకూ, సంశయానికీ క్రిందినుండీ పై వరకూ అనేక అంతస్తులలో కాగితాలు ప్రయాణించటాన్ని తప్పించలేని పరిపాలనా విధానం, సవాలక్షతప్పిశ్శతో ఏ పనీ సకాలంలో జరగనియ్యని అధికారుల ధోరణి, ప్రజలను ఎలా విసిగింపజేసి, వేధిస్తున్నాయో తెలిపేందుకు ఈ పుస్తకం వ్రాసినట్లుంది.

బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ పరిపాలనను, ఘటనలను దృష్టిలో వుంచుకొని, రచయిత ఉదాహరణలిస్తున్న తీరూ ఆయన వాడుతున్న వేదాంత శబ్దాలూ మొదలయిన వాటిని చూస్తే ఇంత కోపం కలిగించే విషయాలను ఇంత నవ్విస్తూ చదివించడంబట్టి ఇటువంటిది బాగా చెయ్యితిరిగిన వారికిగాని సాధ్యంకాదనిపిస్తుంది.

ఈ చిన్ని పుస్తకంలో పరిపాలనా యంత్రాంగం, ఎర్రతేపు పైశ్ర పరిభ్రమణం, మనము - మన ప్రభుత్వం, శ్రేయోరాజ్యం అనే అంకాలున్నవి.

వెల రు 1-25; ప్రచురణ; నవోదయ పబ్లిషర్సు, విజయవాడ-2.

దేవత

కష్టసహిష్ణుత కల్గి మగని చేత "దేవత" అని పిలిపించుకోదగిన ప్రవర్తనగల దుర్గ అనే యువతి కథయిది. అయితే తానంత కష్టం చెల్లించుకోలేక, అత్తంల కదలిపోతే దానిననుకొనే తల్లి దండ్రులు తెలిసి తెలిసి తమ పిల్లలు, తమ ఇష్టానికి, వారి ఇష్టానికి వ్యతిరేకంగా ఎలా ప్రవర్తించవలసి వస్తున్నదో ఈ కథలో ఒక అంశం. ఈ పుస్తకం (వెల రూపాయి) రచయిత శ్రీ కె. ఆర్. కె. మోహన్; ప్రచురణ: శ్రీముఖ పబ్లికేషన్సు పోర్టురోడ్, మచిలీపట్నం-1.

— రామప్ప

త్యాగం - ఫలం

రచన:
శ్రీ ముద్దంశెట్టి హనుమంతరావు,
వెల: రు 2/- లు.
నవోదయ పబ్లిషర్స్, విజయవాడ - 2.

దారిద్ర్యపోయిన కారణంగా, విధివల్ల వేశ్యగా మారిన సుందరమ్మను ఉంపుడుకత్తెగా వుంచుకొంటాడు శేషాచలం. వారికొక పుత్రిక కలుగుతుంది. గుండెజబ్బుతో సుందరమ్మ మరణించడంతో కూతురు గౌరిబాధ్యత శేషాచలం చూడవలసి వస్తుంది. ఇంతవరకు లోకానికి తెలియని యీ సంగతి తెలిస్తే యేమవుతుందోనన్న భయంతో, గౌరి పెంపకం గురించి ఆలోచిస్తాడు శేషాచలం గౌరిని యింకొక వేశ్య రుక్మిణి దగ్గర పెంపకానికి విడచిపెడతాడు. వస్తూపోతూ వున్న శేషాచలం మౌనం వహించి గుణాలకు దూరం కాలేక రుక్మిణిని ప్రేమించి కాలం గడుపుతుంటాడు

రుక్మిణి పెత్తనం సరిగాలేదని, గౌరిని కొట్టి నానాహింసలు పెడుతుందనీ విని ఆ ప్రదేశాన్నుండి వెళ్ళిపోవాలని శేషాచలం నిశ్చయించుకొంటాడు. స్నేహితుడు వెంకట్రావు సహాయంతో వున్న ఆస్తిని అమ్మి కొంత డబ్బు తీసుకొని, వంటమనిషితో గౌరితో మద్రాసు వెళ్ళిపోయాడు.

మద్రాసులో గౌరి, గిరిజగా మారి చదువు సాగిస్తుంది. తన విషయం యెక్కడ బయటపెడుతుందోనన్న రుక్మిణి మరణవార్త విని సంతోషిస్తాడుశేషాచలం. యుక్త వయసొచ్చిన గౌరికి తన కాలేజీవిద్యార్థియైన అనందరావుతో పరిచయం యేర్పడి ప్రేమగా మారుతుంది.

మొదట ఆనందరావు తల్లిదండ్రులు గౌరితో వివాహానికి ఒప్పుకోకపోయినా చివరకు అంగీకారం తెలపడంతో నవల సుఖాంతమవుతుంది.

నవలమొత్తంలో శేషాచలంనిండిపోయాడు గౌరిని కుమార్తెగా చెప్పుకోలేక, సమాజాన్ని యెదిరించి బ్రతకలేనన్న భయంతోనూ, 'అది నాలా తయ్యారవకుండా. ఓ యింటి దానిని చెయ్యండ'న్న సుందరమ్మ మాటలు నిలబెట్టుకోవడానికి ప్రయత్నించిన శేషాచలం పాత్రను చక్కగా సృష్టించాడు రచయిత. కుమార్తె సుఖంకోరి తండ్రి చేసిన త్యాగానికి ఫలితం దొరికినందుకు శేషాచలం సంతోషించడంలాంటి సందర్భం కథకు అనువుగా వుంది

సమాజాన్ని యెదిరించలేని యీనాటి మానవులు కొందరకు పరిష్కారమార్గాన్ని చూపుతూ నవలను కొనసాగించాడు రచయిత. గుణాత్మకమైన సందేశాన్ని సమాజానికి అందించాలన్న రచయిత కృషి కొంత ఫలించింది. పరిస్థితులు మానవుణ్ణి మారుస్తాయని ముందుగా చెప్పుకుని నిదర్శనాలుగా, సుందరమ్మ వేశ్యగా మారడం, శేషాచలం రుక్మిణి వలలో పడడంలాంటి ఘటనలు రచయిత నవలలో చూపిస్తాడు.

తనయుడు ఒకరిని ప్రేమించడం తండ్రి దానికివ్యతిరేకించడం ప్రేమపరమార్థంలోవున్న మహత్యంలో ఆ తనయుడు ప్రేమించిన వారికి అంకితమై ప్రేమ యుద్ధంలో తండ్రిని ఓడించి తండ్రి అంగీకారం పొంది కుమారుడు పెండ్లి చేసుకోవడం లాంటి మామూలు సంఘటనలను ఆనందరావు గిరిజ పాత్రలద్వారా తెలియజేస్తాడు రచయిత. అలాంటి మామూలు కథలలక్షణాలు యీ కథకుతగినట్లుగా లేదేమో ననిపిస్తుంది.

సమాజంలో నాశనం కోరేవారికన్నా శ్రేయస్సును కోరేవారు యెక్కువగా వున్నారని నిరూపిస్తూ రచయిత. వంటమనిషి వెంకట్రావు, జగన్నాథం పాత్రలద్వారా పాఠక లోకానికి అవగతం చేశాడు.

వేశ్యాలోలురకు నాశనం తప్పదని చెబుతూ వారు యెటువంటి దుర్మార్గానికైనా పాల్పడ తారని కొన్ని పాటల ద్వారా తెలియ జేశాడు రచయిత. రుక్మిణి పాత్రను సృష్టించడంలో ఒక ముఖ్యమైన వుద్దేశం వుంది. తన విషయం లోకానికి చాటుతుందేమోనన్న భయంవల్లనే శేషాచలం పూర్తిగా స్వస్థలం వదలి మద్రాసు పోవలసి వచ్చింది. తన కుమార్తె బాగుపడడానికి చేసిన ప్రయత్నానికి రుక్మిణి పాత్ర మొదటి కారణం. నవలలో రచనా సౌష్టవం బాగానే వుంది.

జీవితంలో త్యాగం చేసి కుమార్తె జీవితాన్ని సుఖమయం చేయాలి అన్న పట్టుదలను. వలచిన భార్య కోరికను మరచిపోక నిరంతరం ఆ మాటను నిలబెట్టుకోవడానికి ప్రయత్నించి సఫలీకృతుడైన శేషాచలం త్యాగానికి ఫలితం దక్కించిన రచయిత అభినందనీయుడు.

— పార్థసారథి

వ్యాధినివారణకు సుప్తావాహన

సుప్తావాహన అతిపురాతనమైన విద్య. ఒక మనిషితో మీరు విసుగు పుట్టించే గొంతుకతో చాలసేపు ఒకేధంగా మాటాడినా, వాడి దృష్టి ఒక విషయంమీద చాలసేపువరకూ కేంద్రీకరింపజేసినా వాడికి నిద్ర ఆవహిస్తుందని ప్రాచీన గ్రీకులు, ఈజిప్షియన్లు, తదితరులుకనిపెట్టేరు. అయితే అది సహజమైన నిద్ర కాదు. మెదడులోని యితర భాగాలు జాగ్రత్తంగానే వుంటాయి కాబట్టి సుప్తావాహన సమయంలో (హిప్నాసిస్) మనిషి తనపై నిద్ర ఆవహింపజేసే వానితో మాట్లాడ గలుగుతాడు వాడు ఆ మనిషికి ఆదేశాల్ని, అతడిపై ప్రభావం చూపగలుగుతాడు, ప్రాచీన కాలం నుండీ ఇంద్రజాలికులు యీ విద్యను ప్రదర్శిస్తూనే వున్నారు

అయితే సుప్తావాహన (హిప్నాసిస్)లో అసహజమైన విశేషమేమీలేదు. నిద్రను ఆవహింపజేసే వాడికి ప్రత్యేకమైన శక్తులుండ నవసరంలేదు. మానవ శరీరం సహజంగా పొందే మార్పే అది. జంతువులలో కొన్ని ఆత్మరక్షణకు స్వయంగా సుప్తావాహనకు లోనవుతూ వుంటాయి. అరచేతిలో నల్లిని వుంచితే అది చచ్చిపోయినట్లు పడివుంటుంది. ఇది ఒక విధమైన నిద్రావాహనస్థితి. కొన్ని రకాల పెద్ద జంతువులలోకూడా యిలాంటి నిద్రావాహనస్థితి కనిపిస్తుంది. ఉదాహరణకు కోడిపెట్టలను ఈస్థితికిగురిచేయడ సులభం. వాటిని ఒక టేబులుమీద రెండుకాళ్ళుపట్టి పైకెత్తి పట్టుకొని వాటి ముక్కుపద్దనుండి సుద్ద ముక్కతో ఒక సరళరేఖ గీయండి. కొంత సేపయాక చాల కోడిపెట్టలకు నిద్ర ఆవహిస్తుంది. దానిని ఎటుకదిపినా, ఏంచేసినా ఆత్మరక్షణకు ప్రయత్నించదు.

ఈనాడు ఇంద్రజాలికులే కాకుండా డాక్టర్లూ, శాస్త్రవేత్తలూ కూడా రోగులకు చికిత్స చేయడానికి హిప్నాసిస్‌ను వుపయోగించగలుగుతున్నారు. ఉదాహరణకు ప్రాగ్ ఆస్పత్రులలోనూ, వైద్య విద్యాలయాలలోనూ చాలమంది వైద్యులు హిప్నాసిస్‌ను పరిశోధనలకూ, చికిత్సలకూ వినియోగిస్తున్నారు.

అయితే సుప్తావాహనతో వైద్యులు వ్యాధికి ఎలా చికిత్స చేస్తున్నారు: సుప్తావాహనతో ఎలాంటి వ్యాధులను నయం చేయవచ్చును?

హిప్నాసిస్‌ను గురించిన వైజ్ఞానికపరిశోధనలకు సోవియట్ శాస్త్రవేత్త ఐ. పి. పావ్‌లోవ్ గొప్ప దోహదం చేశారు. ఈవిధమైన నిద్రకు గల మానసిక శాస్త్ర ప్రాతిపదికను ఆయన మొట్ట మొదట విశదీకరించారు ప్రాణులన్నింటిలోకి ఉన్నతమైన మానవుని మానసిక చైతన్యం, నిద్రావాహన సమయంలో, కొంత భాగం మాత్రమే విశ్రాంతి తీసుకుంటుందని ఆయన తెలియజేశారు మెదడులో జాగృతమైవున్న భాగం బయటనుండివచ్చే సూచనలను గ్రహించగలుగుతుంది. కాబట్టినిద్రను ఆవహింపజేసేవాడు కొన్ని ఆదేశాలతోను, మాటలతోను అవతలివానిపై తన ప్రభావం చూప నిద్రకు గురిచేయగలడు ఉదాహరణకు పొగత్రాగటం దురలవాటని ఆతడు అవతలి మనిషికి సూచిస్తాడు, నిద్రనుండి లేచిన మనిషికి సిగరెట్టు రుచి, పాడుగా వుంటుందనిపిస్తుంది ఈ విధంగా హిప్నాసిస్ ద్వారా అనేక నాడీ వ్యాధులనూ, మానసిక వ్యాధులనూ నయం చేయవచ్చును దురలవాట్లను పోగొట్ట వచ్చును.

మార్సెలా సెబోవా

దీనివల్ల తాగుడు, పొగత్రాగడంవంటి దురలవాట్లను మాన్పించడంలోనూ, కొన్ని రకాల చర్మవ్యాధులనూ, ఉలిపిరికాయలనూ పోగొట్టడంలోనూ వైద్యులు చాల కృతకృత్యులయారు. ఇన్‌సోమ్నియా (నిద్రపట్టకపోవడ) అనేవ్యాధిని పోగొట్టి రోగికి బాగా నిద్రపట్టేటట్టు చేయడంలో హిప్నాసిస్ బాగా పనిచేస్తుంది. నిద్రపట్టనిరోగికి నిద్రమాత్రలు ఎక్కువగాయిస్తే అది శరీరంలో ఒక విధమైన విషపదార్థం ఏర్పడడానికి దారితీసి నాడీవ్యవస్థకు హాని కలిగిస్తుంది. కాని హిప్నాసిస్‌వల్ల శరీరానికి ఎలాంటి హానీ జరగదు అయితే హిప్నాసిస్ అనేది సకల వ్యాధులకూ పరమౌషధం కాదు. ఎలాంటి సందర్భంలో ఎప్పుడు దానిని ప్రయోగించాలో డాక్టరు నిర్ణయించాలి.

మనిషి మానసికంగా ఆరోగ్యవంతుడైతే అతనిని హిప్నాసిస్ ద్వారా నిద్రపుచ్చడం ఏమంత కష్టం కాదు, మానసిక వ్యాధులతో బాధపడేవారికి ఏకాగ్రత వుండదు. అలాంటి వారిని హిప్నాసిస్‌కు గురిచేయడం సాధ్యం కాదు అంతేకాకుండా రోగి స్వభావాన్నిబట్టి కూడా కొంత ఆధారపడివుంటుంది. ఒకడిని నిద్ర పుచ్చాలంటే కొందరి విషయంలో చెప్పిన మాటలే చాలసేపు పదే పదే చెప్పవలసి వుంటుంది. కొందరి విషయంలో డాక్టరు రోగిని ఒక వస్తువుపై కొంతసేపు దృష్టిని కేంద్రీకరించమని చెబితే చాలు. టేపురికార్డింగులు వినిపించడంద్వారానూ, టెలిఫోను సంభాషణల ద్వారానూకూడా డాక్టర్లు రోగులను నిద్రపుచ్చగలిగారు.

గుండెజబ్బుకలవారు కారు తోలరాదు

మోటారుకారు తోలడంలో శరీరానికి రకరకాల ఒత్తిడి వుంటుంది, గుండె కొట్టుకొనడంలో రక్తపుపోటులో మార్పు వస్తుంది. ఈ విషయాలను పశ్చిమ జర్మనీ విశ్వవిద్యాలయ సంస్థలు - క్రొత్త పరిశోధనా పద్ధతుల ద్వారా పరీక్షించి, గుండెజబ్బులు కలవారు కారు తోలరాదనే నిర్ణయాన్ని ధృవీకరించినవి.

గుండెజబ్బు కలవారు మోటారు కార్లు తోలవచ్చా లేదా అనే సమస్యను పశ్చిమ జర్మనీకి చెందిన మూడు శాస్త్రీయ పరిశోధనా సంస్థలు, గత కొన్ని నెలలుగా, దేనికది స్వతంత్రంగా పరిశోధనలు కొనసాగించినవి. మోటారు కార్ల ప్రమాదాలసంఖ్య పెరిగి పోవడం, డ్రయివరు కారుతోలుతూ వుండగా గుండెపోటు వచ్చినందున ఈ ప్రమాదాలు సంభవిస్తున్నాయని డాక్టర్లు భావిస్తూ వచ్చిన ఫలితంగా ఇది తక్షణ పరిశీలనాంశమై పోయింది

కారు తోలడంలో ఒత్తిడి ఎంతగావుంటుందీ తెలుసుకొనడానికి బాన్ విశ్వవిద్యాలయ అనువర్తి ఆచార్యుడు ప్రొఫెసర్ హాఫ్‌మన్ కొత్త పరిశోధనా పరిస్థితిని కనుగొన్నారు. ఆయన వద్ద గుండెజబ్బుగల డ్రయివర్లు, ఆరోగ్యవంతులైన డ్రయివర్లు వుండేవారు. వారు మోటార్లు తోలేవారు. ఈ కార్లలో వారి గుండెదడ, రక్తపుపోటు పరిణామాలను తెలిపే యంత్రములుండేవి. వాటినుంచి పూర్తి సమాచారం అనువర్తిలోని ప్రత్యేక పరికరాలకు వైర్లెస్ ద్వారా చేరేది అదికాక ఈ డ్రయివర్లవెంట ప్రయాణంచేసే డాక్టర్లుకూడా కారు వేగం రోడ్డుమీద పరిస్థితిని ఆ యంత్రంద్వారానే వివరిస్తూ వుంటారు.

డాక్టర్ జోహాన్ మవుత్నర్

ఇలా చేసిన పరిశోధన ఫలితంగా నగరాల రద్దీలో నాడి కొట్టుకొనడం అనేది ఆరోగ్యవంతులకు, గుండెజబ్బు కలవారికికూడా తగినంతగా హెచ్చుతుందని తెలియవచ్చింది. పరీక్షిస్తున్న డ్రయివర్లకు రక్తపుపోటు కూడా హెచ్చింది, అయితే గుండెజబ్బుకలవారిలో అది ఎక్కువగా వుంది. అందులోను గుండెరక్తనాళాలకు సంబంధించిన జబ్బుకలవారిలో మరీ అధికం. ఇలాంటివారు కారు తోలడంలోవున్న ఒత్తిడికి తట్టుకొనలేరనేది నిస్సందేహంగా తేలిపోయింది ఇలాంటివారు కారు తోలుతున్నప్పుడే గుండెపోటుకు గురికావచ్చు. దీనివల్ల వారి జీవితానికేకాక, ఇతరులకు కూడా ప్రమాదం సంభవించడం తథ్యం.

రూర్‌లో ఎస్సెన్‌లోవున్న గనుల-రవాణాల భద్రతసంఘ, మ్యూనిక్ విశ్వవిద్యాలయంలోని వైద్యసంస్థకూడా ఈ సమస్యనే స్వతంత్రంగా పరిశోధించాయి. వీరు కొనసాగించిన పరిశోధనలు కూడా, కారు తోలుతూ వుండగా గుండెపోటు రావడానికి కారణం అంతకు పూర్వమే గుండెజబ్బు ఆ వ్యక్తికి వుండడమే అన్న సారాంశాన్ని తేల్చాయి. ఇందుకుగాను ఎస్సెన్‌లో 100 మందిని, మ్యూనిక్‌లో 200 మందిని రవాణా ప్రమాదాలలో మరణించిన వారిని వీరు పరీక్షించారు.

ఆందోళన గలిగించే ఈ పరిశోధనా ఫలితాల సారాంశం ఒక్కటే గుండె జబ్బులు కలవారు, అందులోను గుండె నాళాలకు సంబంధించిన జబ్బులు కలవారు, కచ్చితంగా మోటారు కార్లు తోలరాదు, ఈనాడు నగరాలలో వుండే రవాణా రద్దీని బట్టి ఎంతగానో శరీరబలం దృష్టి కేంద్రీకరణ కావాలి. గుండె బలహీనత కలవారు తమ జీవితానికి ముప్పు లేకుండా, ఈ స్థితిని తట్టుకొనడం చాలా కష్టం

"సెంట్రిఫ్యూగల్ పంపు"ల నుండి గాలితీసివేసే పద్ధతి

నీటి సరఫరా, మురుగునీరు పారించు ఆరోగ్య పద్ధతులను కనిపెట్టే పరిశోధనా కేంద్రం (యూనియన్ గల ది వాటర్ సప్లయి స్కీమ్సు, డ్రైనేజి అండ్ శానిటేషన్ టెక్నిక్స్ రిసర్చి ఇన్‌స్టిట్యూట్‌లో, సెంట్రిఫ్యూగల్ పంపుల నుండి గాలిని దానంతటకది బయటకు పోయే నూతన విధానాలను రూపొందించారు ఆ పంపులను పనిచేయించే యంత్రము యొక్క శక్తి ఎంత వున్నప్పటికీ, పంపుమీద ఎలాంటి ఒత్తిడి లేకుండానే, పంపులోని గాలిని తేలికగా బయటకు తీసివేయుట జరుగుతుంది. అంతే యీ పంపును పనిచేయుటకు ఈపరిస్థితులలో చాల తేలికగా వుంటుంది. ఇది వరకెవరూ యీ పద్ధతిని పంపులను పని చేయించలేదు. మితోదీ త్రవెతనోవ్, వాస్లిన్ పోపోవ్ అనే యిద్దరు యువ యింజనీర్లు యీ నూతనపద్ధతిని రూపొందించారు.

బయటకు తోడే నీటిలో అనేక మలిన పదార్థాలుంటాయి నీటి మూలంగా మధ్యమధ్య 'సెక్షను వాల్వు' చాలా యిబ్బంది పెడుతూ వుంటుంది ఈ యిబ్బంది ఏమీ లేకుండా చేయడానికిగాను యీ యువ ఇంజనీర్లు యిద్దరూ క్రొత్త రకపు "సెక్షను వాల్వు"ను ఉపయోగించారు. వారు చేసిన కృషిఫలించింది.

ఈ క్రొత్త పద్ధతి, పనిముట్ల మూలంగా సెంట్రిఫ్యూగల్ పంపుల 'నుండి'గాలి దానంతటకదే బయటకు కొట్టబడుతుంది. వివిధ పరిస్థితులకు అనుగుణంగా యీ పంపులు పని చేస్తాయి. ఇవి పరిమాణంలో చిన్నవి. పని చేయించుట చాలసులభం - పని బాగాచేస్తాయి. కూడా అందుచేత నీటిని తోడివేయుటకయ్యే ఖర్చు అలాగే యంత్రాల ఖరీదు చాలతక్కువ మాత్రమే వుంటుంది. ఈ విధంగా ఎంతో కలిసివస్తుంది.

హిందూపురంలో దుర్ఘటన వివరాలు

11 మందికి గాయాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 19

అనంతపురం జిల్లా హిందూపురంలో నిన్న హిందీ వ్యతిరేక ప్రదర్శకులపై జరిగిన కాల్పుల్లో ముగ్గురు మరణించారని. 11 మంది గాయపడ్డారని ఇక్కడికి అందిన వివరాలనుబట్టి తెలుస్తున్నది.

హిందీ వ్యతిరేక ప్రదర్శకులు రాళ్ళు రువ్విన ఫలితంగా ఒక తహసీల్దారు, జుడీషియల్ మేజస్ట్రేటు, 11 మంది పోలీసులు గాయపడ్డారు.

మధ్యాహ్నం ఒంటిగంటా, సాయంత్రం 5-30 గంటల మధ్య పోలీసులు నాలుగు ప్రాంతాలలో కాల్పులు సాగించారు.

నిన్నటి నుండి పట్టణంలో నిషేధాజ్ఞలు విధించారు. నిన్నంతా పరిస్థితి ఉద్రిక్తంగావుంది. ప్రస్తుతం నేడు పరిస్థితి సాధారణంగా వుందని హిందూపురం పోలీసు సూపర్నెంటు కార్యాలయం నుండి ఇక్కడ పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

రైల్వే ఆస్తులపై దాడి

ప్రదర్శకుల గుంపు రైల్వే ఆస్తులకు నష్టం కలిగించింది. స్టేషన్‌లోని హిందీసైను బోర్డును తొలగించి, రైల్వే స్లీపర్లనూ, ఫిష్ ప్లేట్లనూ లాగివేసి, సిగ్నల్ పరికరాలనుధ్వంసం చేశారు.

పోలీస్‌స్టేషన్ దహనం

పోలీసుస్టేషన్‌కు నిప్పు పెట్టారు. ఒక కమ్మర్షియల్ చెక్‌పోస్టును దహనం చేశారని, ఇతర భవనాలకుకూడా నిప్పు అంటించారని ఈ వార్తలు తెలుపుతున్నాయి.

బలవంతాన ఒక పోలీసు వద్దనుండి తుపాకిని లాక్కున్నారని. ఒక సబ్ ఇన్‌స్పెక్టరును ఎత్తుకపోయారని ఈ వార్తలు తెలుపుతున్నాయి.

నాల్గు గంటల కాలంలోనే ఒక గోదాములోని సరకునంతా దోపిడీ చేశారనికూడా ఈ వార్తలు పేర్కొంటున్నాయి.

15 వందల మంది విద్యార్థులు స్థానిక మున్సిపల్ హైస్కూలు ముందు గుమిగూడి హిందీ వ్యతిరేక నినాదాలు ఇస్తూ, క్లాసులు వదలిరాని విద్యార్థులపై రాళ్ళు రువ్వడంతో ఈ అల్లరి ప్రారంభమైంది. విద్యార్థి ప్రదర్శకులు రాళ్లు రువ్వడం ప్రారంభించగానే పాఠశాలను మూసివేశారు. ఒక పోలీస్ ఇన్‌స్పెక్టరు సిబ్బందితో వెళ్ళి జోక్యం కలిగించుకున్నారని తెలుస్తున్నది. దానితో విద్యార్థులందరూ ఊరేగింపుగా రైల్వే స్టేషన్‌కూ, పోస్టాఫీసుకూవెళ్ళి హిందీ సైను బోర్డులను లాగిపారవేశారు. వీధి దీపాలను బద్దలుకొడుతూ, పట్టణంలో 'వీరవిహారం' చేశారు. పట్టణ పోస్టాఫీసుపై దాడి జరిపారు.

తర్వాత ప్రదర్శకుల గుంపు మున్సిపల్ హైస్కూలు సమీపంలో ఉన్న రైల్వే లైను మీదకి చేరి స్లీపర్లనూ, ఫిష్‌ప్లేట్లనులాగివేశారు. టెలిగ్రాఫ్ తీగలనూ, సిగ్నల్ దీపాలనూ ధ్వంసం చేశారు.

పోలీసు ఇన్‌స్పెక్టరు ప్రదర్శకులకు హెచ్చరిక చేయడంతోనే, ప్రదర్శకుల గుంపు పోలీసు బృందంపై రాళ్లు రువ్వినట్లు ఈ వర్తమానం తెలుపుతున్నది. అప్పుడు పోలీసులు ఖాళీతూటాల కాల్పులు జరిపారు.

ప్రదర్శకులు రాళ్ళు రువ్వినందువల్ల అప్పుడు 7 గురు పోలీసులు గాయపడినట్లు ఈ వర్తమానం చెబుతున్నది.

తర్వాత ప్రదర్శకులగుంపు తాలూకా పోలీసుస్టేషన్‌పై దాడి జరిపి నిప్పంటించారు. రికార్డంతా దగ్ధమైంది. ఆయుధాలను, మందుగుండు సామాగ్రిని మాత్రం రక్షించారు. స్టేషన్‌పై దాడిచేసిన గుంపుపై పోలీసులు కాల్పులు జరపగా, అక్కడికక్కడ ఒకవ్యక్తి మరణించాడు.

తదనంతరం ప్రదర్శకులు స్టేషన్‌కు కొంత దూరంలో తిరిగి సమీకృతమై పోలీసులను రాళ్ళతో ఎదుర్కొన్నారు. దీనిపై తిరిగి పోలీసులు రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఫలితంగా మరొక వ్యక్తి నేలకొరిగాడు.

స్టేట్ బ్యాంకుభవనానికినిప్పు

ప్రదర్శకుల గుంపు తిరిగి పట్టణంలోచేరి ఎక్సయిజు ఇన్‌స్పెక్టరు కార్యాలయంలో రికార్డులను తగులబెట్టింది, కమ్మర్షియల్ టాక్స్ చెక్ పోస్టును దగ్ధంచేసి, స్టేట్ బ్యాంక్ భవనాలకు నిప్పు పెట్టింది

తర్వాత 144 సెక్షన్‌క్రింద నిషేధాజ్ఞలు విధించబడ్డాయి. పోలీసులుప్రదర్శకులను చెదిరిపోవలసినదిగాకోరారు.

ప్రదర్శకులు దీనిని ఖాతరు చేయని పరిస్థితిలో ఖాళీ తూటాలు పేల్చిన అనంతరం పోలీసులు 9 రౌండ్లు కాల్పులు సాగించారు. దీని ఫలితంగా ఇద్దరు మరణించారు. ప్రదర్శకులు కొంతదూరం పారిపోయారు. ఈ ఘటన మూడుగంటల ప్రాంతంలో జరిగింది.

సాయంత్రం 4.15 గంటల ప్రాంతంలో ప్రదర్శకులు తిరిగి పోలీసులపై రాళ్లు రువ్వినట్లు ఈ వార్తలు చెబుతున్నాయి.

ఆ సమయానికి అక్కడ చేరిన రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు ప్రదర్శకులను శాంతింపచేయడానికి ప్రయత్నించారు. అయినప్పటికి జనసమూహం తాలూకా ఆఫీసులోకి ప్రవేశించి ఆర్. డి. వోను, మేజస్ట్రేటును, పోలీసులను వెనుకకునెట్టి ఒకతుపాకిని లాక్కుని వెళ్ళారు. ఒక సబ్ ఇన్‌స్పెక్టరును చుట్టుముట్టి, కొట్టి ఎత్తుకువెళ్లారు. సబ్‌ఇన్‌స్పెక్టరు జనసమూహంతో కొంతసేపు మర్దన పడి ఎలాగో తప్పించుకొని స్టేషన్‌లోకి దూరాడు. దానితో ప్రదర్శకులు అతని వెంటనే పోలీస్‌స్టేషన్‌లోకి ప్రవేశించి అతనిని ఎత్తుకపోయారు అప్పుడు కాల్పులు సాగించవలసిందిగా ఆర్ డి వో ఉత్తర్వులుజారీచేశారు పోలీసులు మూడు రౌండు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక వ్యక్తి గాయపడ్డాడు.

తదనంతరం ప్రదర్శకులుచెదిరిపోయి దారిలో ఉన్న ఒక కోఆపరేటివ్ స్టోర్సు గోదామును దోచివేశారు. తాలూకా ఆపీసు తలుపులను ధ్వంసంచేశారు.

కాల్పులలో మరణించినవారు ముగురిలో ఒక విద్యార్థీ, ఒక హోటల్ వర్కరూ ఒక లారీ కూలీ ఉన్నారు. ప్రదర్శకులు లాక్కుని వెళ్ళిన తుపాకి ఇంతవరకూ దొరకలేదని కూడా ఈ వార్తలు తెలుపుతున్నాయి.

సోవియట్ పత్రికల్లో రాష్ట్రపతి పార్లమెంటు ప్రసంగం ప్రచురణ

మాస్కో, ఫిబ్రవరి 18

శాంతియుత సహజీవన విధానాన్ని, తటస్థ విదేశాంగ విధానాన్ని పునరుద్ఘాటిస్తూ రాష్ట్రపతి రాధాకృష్ణన్ పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో చేసిన ప్రసంగాలను మాస్కో పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి.

అంతర్జాతీయ వివాదాలు సంప్రదింపుల ద్వారా శాంతియుతంగా పరిష్కరించు కోవాలని భారత ఫిన్లండ్ దేశాలు నిన్నచేసిన సంయుక్త ప్రకటనను కూడ ప్రముఖంగా ప్రచురించాయి

భారతదేశ విషయంలో రష్యా శ్రద్ధాశక్తులకి నిదర్శనాలుగా పరిశీలకులు భావిస్తున్నారు.

నెహ్రూ జీవిత విశేషాలను, కృషిని తెలిపే చిత్రాల ప్రదర్శన విషయంలోకూడా సోవియట్ అధికారులు, ప్రజలు అత్యంత శ్రద్ధాసక్తుల్ని ప్రదర్శించుచున్నారు.

ఈ ప్రదర్శన తిలకించిన ఒక సోవియట్ పౌరుడు తన అభిప్రాయాన్ని ఈ విధంగా వ్రాశాడు.

"భారతదేశం గొప్పదేశం,భారత సోవియట్ ప్రజల స్నేహ, సౌహార్ద్రతలు కలకాలం వర్ధిల్లుతాయి."

మాస్కోనుండి అమెరికా విలేకరి బహిష్కరణ

రౌడీ ప్రవర్తనకు పాల్పడ్డ కారణంగా

మాస్కో, ఫిబ్రవరి 19

రౌడీ ప్రవర్తన కారణంగా ఒక అమెరికా విలేకరి ఆడాం క్లైమెరన్‌ను సోవియట్ యూనియన్ నుండి బహిష్కరించారు

పదిరోజుల క్రితం అమెరికన్ రాయబార కార్యాలయంముందు జరిగిన ప్రదర్శనల, సందర్భంలో ఈ విలేకరి రౌడీ చర్యలకు పూనుకొన్నాడు

పట్నాయక్ మిత్రాలపై ఆరోపణల విచారణ

రాజ్యసభలో త్వరలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి. పట్నాయక్ ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ మిశ్రాలపై ఆరోపణలను గూర్చి జరిగిన విచారణను గురించి ప్రధాని శాస్త్రి త్వరలో రాజ్యసభలో ఒక ప్రకటన చేయగలరని సభాధ్యక్షుడు చెప్పారు. కేంద్ర గూఢచారిశాఖ నివేదికను కేంద్రమంత్రివర్గ ఉపసంఘ నివేదికను సభకందజేయాలని కొంతమంది సభ్యులు కోరగా అధ్యక్షుడు ఈ విషయం తెలియజేశారు.

యస్. యస్. పి. బలపడే అవకాశాలు

ప్రధాన కార్యదర్శి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

యస్ యస్ పి. జెండా నీడన సోషలిస్టు ప్రతిపక్షం" బలపడే అవకాశాలు చాలా బాగున్నాయని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్‌సేవక్ యాదవ్ నేడిక్కడ అన్నారు.

ప్రజా సోషలిస్టు పార్టీలోని కొద్దిమంది ముఖ్యులు మినహా మిగతా వారంతా ఎస్. ఎస్. పి. లోనే వున్నారన్నారు.

పంజాబులోని హోషియర్‌పూర్, కిన్నార్ జిల్లాలలో మాత్రమే సోషలిస్టు ఉద్యమానికి ప్రజలలో బలం వున్నదన్నారు ఆ ప్రాంతాలలోని పి. యస్ పి. నాయకులు కార్యకర్తలు అందరూ యస్. యస్. పి లోనే ఉండటానికి నిశ్చయించుకున్నారని చెప్పారు.

భాషా సమస్యపై అఖిల పక్ష సమావేశం అవసరం

కమ్యూనిస్టుపార్టీ, తదితరపార్టీలతో యస్.ఎస్. పి చర్చలు జరుపుతుందని శ్రీ యాదవ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

అత్యంత ప్రధానమయిన భాషా సమస్యపై దేశంలోని అన్ని పార్టీలు, ఏ పార్టీకిచెందని నాయకులతో సమావేశాన్ని ఏర్పాటుచేసి ఒక పరిష్కారమార్గాన్ని కనుగొనవలసిన అవసరంవుందని, యస్.యస్ పి. ప్రధాన కార్యదర్శి రాంసేవక్ యాదవ్ అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీయుతులు యస్. ఏ. డాంగే, చండ్ర రాజేశ్వరరావు గార్లతోనూ, అలాగే మిగతాపార్టీల నాయకులతోనూ భాషాసమస్యపై చర్చ జరపాలని యస్. యస్. పి. భావిస్తున్నదని అన్నారు.

భాషాసమస్య ప్రజాస్వామిక పద్ధతిలో, గౌరవప్రదంగా పరిష్కారం కావాలని యస్ యస్ పి. వాంఛిస్తున్నదని చెప్పారు .

యస్. యస్. పి.కి హిందీ భాషోన్మాదం లేదనీ, అదే సందర్భంలో ఇంగ్లీషు అంటే పిచ్చివ్యామోహమూ లేదనీ అన్నారు.

ఇంగ్లీషుకుబదులు ప్రాంతీయభాషలకు తగు స్థానం లభించేటట్లు చూడాలనీ. వ్యవహార భాషగా హిందీ లేకపోతే మరేప్రాంతీయ భాషనయినా పెట్టుకోవచ్చునుగానీ. ఇంగ్లీషుపోవలసిందేనని యాదవ్ అన్నారు.

హిందీ వ్యతిరేకతపేర, ఇంగ్లీషు నిరవధికంగా ఉండాలనే ధోరణిని ఖండించారు. ఏమీ తెలియని అమాయక ప్రజల్ని కొద్దిమంది దోచుకు తినడానికి ఇంగ్లీషు ఒక సాధనంగా ఉపయోగపడుతున్నదని విమర్శించారు, ఇంగ్లీషు స్వార్థపరుల భాషఅని అన్నారు.

"ఇంగ్లండయినా ఇంగ్లీషును వదులుకో వచ్చుగాని ఇండియా వదులుకోదు"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

ఇంగ్లండ్ అయినా ఇంగ్లీషును వదులుకుంటే వదులుకో వచ్చుగాని, భారతదేశంలో ఆ భాష పోతుందని భయపడనక్కరలేదని ఆచార్య జె. బి. కృపలానీ నేడు భాషా సమస్యపై జరిగిన చర్చ సందర్భంలో అన్నారు.

ఆంగ్లో - ఇండియన్ ప్రతినిధి ఫ్రాంక్ ఆంథోనీ వైపు చూస్తూ కృపలానీ ఈ మాటలు అన్నప్పుడు సభ్యులందరూ పెద్దగా నవ్వారు.

'నాతో సహా మనందరం ఇంగ్లీషు పట్ల ప్రేమఅనే అంధవిశ్వాసంతో బాధపడుతున్నాం" అని అన్నారు.

ఇంగ్లీషు భాష పట్ల వ్యామోహమేకాదు, ఇంగ్లీషు వాళ్ళ వేష భాషలన్న మన వాళ్ళకి వ్యామోహం అధికంగా వుంది.

"మనపిల్లలకు ఉగ్గుపాలనుండే ఇంగ్లీషు వస్తున్నది.

"వాళ్ళు అమ్మా, నాన్నా అనటంగాక మమ్మీ పాపా అంటున్నారు." అని కృపలానీ నవ్వుల మధ్య అన్నారు.

కేరళలో ఆందోళన వాయిదా

కొట్టాయం, ఫిబ్రవరి 19

కేరళ రాష్ట్రంలో హిందీ వ్యతిరేక ఆందోళనను వాయిదావేయాలని కేరళ విద్యార్థి యూనియన్ కేంద్ర కమిటీ నిర్ణయించింది

వచ్చేవారం ఢిల్లీలో జరుగనున్న ముఖ్యమంత్రుల సమావేశం హిందీ సమస్యపై చేయబోయే నిర్ణయం హిందీ భాషేతర ప్రాంతాలకు అనుకూలంగా లేకపోతే తామే హిందీ వ్యతిరేకాందోళన చేపడతామని చాలా చోట్ల వివిధ పార్టీలనాయకులు హామీ ఇచ్చినందువల్ల తమ ఆందోళన వాయిదా వేశామని కేంద్ర కమిటీ ప్రకటించింది.

హిందీ వ్యతిరేక ప్రదర్శనలలో మద్రాసులో నష్టాలు

మద్రాసు, ఫిబ్రవరి 18

ఇటీవల విద్యార్థులు హిందీకి వ్యతిరేకంగా కొనసాగించిన ఆందోళన సందర్భంలో మద్రాసు రాష్ట్రంలోనూ, పుదుచ్చేరిలోను నాలుగు సబ్ - పోస్టాఫీసులను అల్లరిమూకలు తగులబెట్టటం జరిగింది. ఇవి వెల్లకొయిల్ (కోయంబత్తూరుజిల్లా), మరక్కడై (త్రిచూర్ జిల్లా) ఆర్ని (ఉత్తర ఆర్కాట్‌జిల్లా) అరవింద ఆశ్రమం (పుదుచ్చేరి)లోగల పోస్టాఫీసులు నాలుగు కూడా అద్దె ఇళ్ళలోనే వున్నాయి.

ఇవిగాక త్రిచూర్ జిల్లాలోని కరూర్‌లో ఫిబ్రవరి 10 న హిందీ వ్యతిరేక ప్రదర్శకులు 410 లైన్లుగల టెలిఫోను తీగలను త్రెంచివేశారు. టెలిఫోను ఎక్స్చేంజి భవనానికి నిప్పంటించారు. ఈ కారణంగా రెండు గదులు పూర్తిగా కాలిపోయాయి. ఆ భవనంలోగల స్విచ్‌బోర్డులను పీకివేశారు

ఇటీవల జరిగిన ఆందోళన సందర్భంలో హిందీ వ్యతిరేక ప్రదర్శకులు సేలం, కోయంబత్తూరు, త్రిచూరు, మద్రాసు డివిజన్‌లలోని సుమారు 80 టెలిఫోను డిస్ట్రిబ్యూషన్ పాయింట్లను తగులబెట్టటమో, లేక నాశనం చేయటమో జరిగింది,

మద్రాసు రాష్ట్రంలో ఫిబ్రవరి 12 న రాష్ట్రవ్యాప్తంగా జరిగిన హర్తాళ్ సందర్భంలో ప్రదర్శకులు రైలు మార్గాలకు కలిగించిన నష్టం కారణంగా రైళ్ళరాకపోకలు స్తంభించి పోయాయి ఎక్కడి రైళ్ళక్కడ విరిగిపోవడం జరిగింది. మద్రాసు నగరంలో ఫిబ్రవరి 11 వ 12 న రెండు రోజులుకూడా టపాలు, మోటారుసర్వీసులు జరగలేదు, ప్రదర్శకులు రాళ్ళు విసిరిన కారణంగా కొన్ని మెయిల్ మోటార్ వేన్‌లు చెడిపోయాయి ఆ రెండు రోజుల్లో రాష్ట్రంలో పదిచోట్ల తంతి తీగలను త్రెంచి వేశారు.

ఇటీవల జరిగిన ఈ హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంలో రాష్ట్రం మొత్తంమీద తంతి తపాలాశాఖకు జరిగిన నష్టం పూర్తి వివరాలు ఇంకా తెలియలేదు.

దక్షిణాది కల్లోలాలకు ప్రభుత్వ బాధ్యత

లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ హెడా విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

దక్షిణాదిన భాషా సమస్యపై జరిగిన కల్లోలాలకు ప్రభుత్వం కూడ బాధ్యత వహించక తప్పదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ హెడా నేడు రాష్ట్రపతి ప్రసంగంపై చర్చను ప్రారంభిస్తూ విమర్శించారు.

ప్రధాని శాస్త్రి చేసిన రేడియో ప్రసంగం చాలా రోజులుగా ముందుగా జరిగి వుండవలసిందనీ, కొన్ని అపోహలను ఆధారంగా చేసుకొని దక్షిణాదిన సాగుతూ వుండిన ప్రచారాన్ని ఎదుర్కోవటానికి కేంద్రప్రభుత్వం ఎట్టి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు

హెడా ఇంకా ఇలా అన్నారు :

"హిందీని అభివృద్ధి చేయడానికి గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వం చేసిం దేమిటి ? ఇదులో ప్రభుత్వం విఫలమయింది. భారతదేశంలోని ప్రతి అక్షరాస్యునికి తన భాషతో పాటు హిందీకూడ తెలిసినపుడే తప్ప హిందీకి వ్యవహారభాష ప్రతిపత్తిరాదు. వినోబాభావే చెప్పినట్లు హిందీకి లోక నాగరిలిపిని ప్రచారంలో పెట్టడానికిగల అవకాశాలను పరిశీలించాలి.

నెహ్రూ, ప్రధాని శాస్త్రి ఇచ్చిన వాగ్దానాలను పునరుద్ఘాటిస్తూ పార్లమెంటు తీర్మానం చేయాలి ఆ తరువాత ఏమీ చేయడం సాధ్యపడదు "

కాంగ్రెస్ నెహ్రూ విధానాలకు దూరం కావటంలేదు!

శ్రీ కామరాజ్ ఆత్మసంతృప్తి

రాయ్‌పూర్, ఫిబ్రవరి 19

స్వర్గీయ నెహ్రూ రూపొందించిన విధానాల నుండి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు, అలాగే కాంగ్రెస్‌పార్టీ దూరమవుతున్నాయని కొంతమంది చేస్తున్న విమర్శలు అవాస్తవమయినవనీ, ఈ విమర్శ చేసేవారు తమవాదనను బలపరిచే ఒక్క ఆధారాన్నయినా చూపించలేరనీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు,

కేరళ ఎన్నికలలో కాంగ్రెసుకు విజయావకాశాలు బాగున్నాయని అన్నారు, దక్షిణాదిలో సాగుతున్న హిందీ వ్యతిరేక ఉద్యమం వల్ల కేరళలో కాంగ్రెసుకు ఎన్నికలలో ఏ నష్టమూ రాదనీ చెప్పారు.

శాంతియుత పంథాలో దేశంలో ఆర్థిక విప్లవాన్ని తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ కృతనిశ్చయమైయున్నదని మొన్నరాత్రి జరిగినబహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

కామరాజ్ ఇంకా ఇలా చెప్పారు

"ఈ లక్ష్యంతోనే అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్,ప్రణాళికలను,సోషలిజాన్ని తన నినాదంగా చేబట్టింది.

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్న పార్టీలన్నీ ఆ పార్టీ నాయకత్వాన పేదరికాన్ని రూపుమాపడానికి జరుగుతున్న పోరాటాన్ని నిర్వీర్యంచేసే పార్టీలుగా ప్రజలు భావించాలి.

అంతకుముందు 7½ లక్షల రూపాయల అప్పుతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు కామరాజ్ పునాదిరాయి వేశారు.

'నెహ్రూ హామీలను చట్టబద్ధం చేయకూడదు'!

యస్. యస్. పి. నాయకుని ప్రకటన

పాట్నా, ఫిబ్రవరి 19

హిందీ యేతర ప్రజలకు నెహ్రూ ఇచ్చిన వాగ్దానాలకు చట్టరూపం ఇచ్చే పేరుతో అధికార భాషా చట్టాన్ని సవరించే ప్రయత్నాన్ని తాము వ్యతిరేకించ గలమని యస్. యస్. పి నాయకుడు శ్రీ రాజనారాయణ్ నేడిక్కడ అన్నారు.

నెహ్రూ జీవిత కాలంలోనే అధికార భాషాచట్టాన్ని రూపొందించటం జరిగిందని తన హామీలు చట్టబద్ధం చేయవలసిన అవసరమున్నదని నెహ్రూ భావించి ఉన్నట్లయితే ఆ విషయం ఆయన పేర్కొని వుండేవారని, శ్రీ రాజ్ నారాయణ్ పత్రికా విలేకరులతో అన్నారు.

నెహ్రూ హామీలను చట్టబద్ధం చేసే దుష్ప్రయత్నాలు జరిగిన పక్షంలో, తమ పార్టీ ఆ చర్యలను వ్యతిరేకిస్తూ ఆందోళన జరపగలదని ప్రధాని శాస్త్రికి తంతి పంపానని శ్రీ రాజ్ నారాయణ్ అన్నారు. హిందీయేతర ప్రజల మనసులో చెలరేగిన అనుమానాలను తొలగించేందుకు సత్వర చర్యలు గైకొనాలని ఆయన అన్నారు.

రాజకీయ స్వాతంత్ర్యం వచ్చి 17 సంవత్సరాలు అయినా ఆర్థిక స్వాతంత్ర్యానికి ఇంకా పోరాడాలని శ్రీమతి ఇందిరా గాంధీ పూర్ణియా జిల్లా కాంగ్రెస్ రాజకీయమహాసభలో అన్నారు.

ఎన్నికల్లో నిలబడ్డ పోటీ పార్టీ వారికి పెరోల్ నిరాకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

కేరళ ఎన్నికలలో పోటీచేస్తున్న 39 మంది పోటీకమ్యూనిస్టు పార్టీవారిని పెరోల్‌పై విడుదల చేయాలని రాజ్యసభలో కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా చేసిన డిమాండ్‌ను హోంశాఖ సహాయ మంత్రి శ్రీ జైసుఖలాల్ హాథీ నేడు తిరస్కరించారు.

పోటీ కమ్యూనిస్టుపార్టీ వారి కార్యకలాపాలపై నిన్న హోంమంత్రి శ్రీ నందా చేసిన ప్రకటనను శ్రీ భూపేష్ గుప్తా విశదంగా ఖండించారు. కేరళ ఎన్నికలలో పోటీచేస్తున్న 39 మంది పోటీ కమ్యూనిస్టుపార్టీవారిఅభ్యర్థులనైనా కనీసం విడుదలచేయవలసినదిగా ఆయన డిమాండ్ చేశారు, ఈ డిమాండ్‌ను పరిశీలించడానికి హోంమంత్రి అంగీకరిస్తారా అని ఆయన వేసిన ప్రశ్నకు శ్రీ హాథీ సమాధానమిస్తూ తాను దానిని అంగీకరించనన్నారు.

అబ్దుల్లా భారత వ్యతిరేక ప్రచారం

రాజ్యసభలో తర్జన భర్జనలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 19

"కాశ్మీర్ సమస్య విషయంలో తన వైఖరిపై ప్రభుత్వానికి పూర్తి విశ్వాస మున్నది ఎవరు ఎలాంటి తప్పుడు ప్రచారం సాగించినా మేము భయపడబోము" అని హోంశాఖ సహాయమంత్రి శ్రీ జైసుఖలాల్‌హాథీ నేడు రాజ్యసభలో ఉద్ఘాటించారు.

షేక్ అబ్దుల్లా, మీర్జా అఫ్జల్‌బేగ్‌లు శ్రీనగర్‌లో భారత వ్యతిరేకభావాలను రెచ్చగొడుతూ అనేక ప్రసంగాలు చేశారు. సౌదీ అరేబియా తదితర దేశాలలో వారి ప్రస్తుత పర్యటనలోకూడా అదే చేస్తారని అనేకమంది సభ్యులు రాజ్యసభలో వెలిబుచ్చిన భయాందోళనలకు సమాధానమిస్తూ శ్రీ హాథీ పై విధంగా అన్నారు.

"తాము మక్కా యాత్రకు 'వెళ్ళనున్నట్లు షేక్ అబ్దుల్లా, మీర్జా అఫ్జల్‌బేగ్‌లు హోంమంత్రికి దరఖాస్తు పెట్టుకున్నారనీ, వాటిని నిరాకరించడం సరిఅయినదిగా తాము భావించలేదనీ ఆయన అన్నారు.

శ్రీయుతులు అర్జున అరోరా, ఏ. డి. మణి అడిగిన ప్రశ్నలకు మంత్రి జవాబిస్తూ ఇతర దేశాలను సందర్శించడానికి షేక్ అబ్దుల్లాకు అనుమతి ఇవ్వడం విదేశాంగ మంత్రిత్వశాఖకు సంబంధించిన విషయమని అన్నారు.

శ్రీయుతులు షేక్ అబ్దుల్లా మీర్జా అఫ్జల్ బేగ్‌లు ఈ సంవత్సరం జనవరిలో శ్రీనగర్‌లో చేసిన ఉపన్యాసాలను పత్రికలలో ప్రచురించిన వాటిని ప్రభుత్వం చూసిందని అన్నారు. ఈ విషయాలన్నింటిపైనా జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వంతో చర్చిస్తున్నామన్నారు.

ఈ విషయమై ప్రభుత్వ సమాలోచనల వివరాలను బయట పెట్టడం మామూలు అధికార సంప్రదాయానికి అనుగుణ్యం కాదని ఆయన అన్నారు.

శ్రీ ఎ. బి వాజపేయ, హోంమంత్రిత్వ శాఖ జాప్యం ఫలితంగానే హజ్‌యాత్ర అనంతరం. అబ్దుల్లా ఇతర దేశాలుపర్యటించడానికి విదేశీ మంత్రిత్వశాఖ అంగీకరించిందా ? అనే విషయాన్ని తెలుసుకో గోరుతున్నాను

శ్రీ ఎ. డి. మణి : కాశ్మీర్ ప్రజాసీకానికి స్వయం నిర్ణయహక్కును ఇవ్వకపోతే, దాని సాధనకు తాను ఇతర పద్ధతులు చేపడతానని ఒక ఉపన్యాసంలో షేక్ అబ్దుల్లా బెదిరించారు.

శ్రీ బి. యస్. భార్గవా : శ్రీనగర్‌లోచేసిన తన ఉపన్యాసంలో తాను ఇతర దేశాలలో కాశ్మీర్‌కోసం ప్రచారం సాగిస్తానని అబ్దుల్లా స్పష్టంచేశారు.

శ్రీ బి.కె. పి. సిన్హా : వేర్పాటు ప్రచారాన్ని నిషేధించే చట్టాన్ని జమ్మూ కాశ్మీర్‌కు ఎందుకు వర్తింపచేయరు ?

ప్రావిడెంట్ ఫండు చట్టం విస్తరణ

త్వరలో మరొక 2లక్షలమంది కార్మికులకు వర్తింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

త్వరలో మరొక 2 లక్షలమంది కార్మికులకు ప్రావిడెంటుఫండు చట్టాన్ని వర్తింపచేయబోతున్నామని రాజ్యసభలో నేడు న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావు ప్రకటించారు.

"ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ చట్టం సవరణ బిల్లు"పై రాజ్యసభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా తెలిపారు.

వివిధరాష్ట్రాలలో బ్రాంచీలను కలిగివున్న సంస్థలను ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ చట్టంగురించి మినహాయించే అధికారం ఈ బిల్లువల్ల కేంద్రప్రభుత్వానికి దఖలుపడుతుంది

అసలు మినహాయింపులనేవి లేకుండా చేయాలని కాంగ్రెసు సభ్యులు శ్రీ అర్జున్ అరోరా, జన సంఘానికి చెందిన మరొకరు కోరారు.

వియత్నాంపై వివిధ దేశాలతో శాస్త్రిసమాలోచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

-వియత్నాం సమస్యా పరిష్కార మార్గాన్ని కనుగొనడానికి జెనీవా రీతి సమావేశంజరపాలన్న ప్రతిపాదనపై భారతదేశం వివిధ దేశాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో చెప్పారు.

(ఈ వార్త క్లుప్తంగా నిన్న ఇచ్చాము)

కాల్ అటెన్షన్ నోటీసుపై ప్రశ్నలకు సమాధానాలు చెప్పడంలో ప్రధానమంత్రి జోక్యం కల్పించుకొని, ఉత్తర వియత్నాంలు రెండూ స్వతంత్ర సార్వభౌమాధికారాలు గల దేశాలుగా వుండాలని తాను గతంలో చేసిన ప్రకటనను పునరుద్ఘాటించారు

అవి రెండూ సర్వస్వతంత్ర సార్వభౌమాధికారంగల దేశాలుగా ఉన్న పక్షంలో ఏ విదేశస్తులు అక్కడ తిష్ఠవేయడానికి సాధ్యం కాదనీ. విదేశాలు ఆ ప్రాంతాలలో ఎలాంటి ప్రభావాన్నీ కలిగించలేవనీ ఆయన అన్నారు.

దీనికి ముందు శ్రీ యస్. సి. చటర్జీ అడిగిన ప్రశ్నకు విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ సమాధానం చెబుతూ ఉత్తర వియత్నాం సూచించిన రీతిగా అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ బృందాన్ని ఆ ప్రాంతం నుండి ఉపసంహరించడం వల్ల కమిషన్ కార్యక్రమానికి విఘాతం కలుగుతుందని భారత ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు,

ఈ విషయమై కమిషన్ సభ్యదేశాలైన కెనడా పోలెండ్‌దేశాలతోను జెనీవా మహాసభ సహాధ్యక్షులైన బ్రిటన్, సోవియట్ యూనియన్లతోనూ భారత ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదన్నారు.

శ్రీ ఎ సి. గుహ అడిగిన ప్రశ్నకు ప్రధాని శ్రీ శాస్త్రి సమాధానం చెబుతూ, వియత్నాం రంగం నుండి విదేశీయులు ఉపసంహరించుకొనాలన్న తన ప్రకటనకు వ్యతిరేకత రాలేదన్నారు.

వియత్నాం రంగంలో ఇటీవలిపరిణామాలపై ఉత్తర దక్షిణ వియత్నాంలు సైగాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయం విడుదల చేసిన పత్రాలను అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ పరిశీలిస్తున్నదని శ్రీ స్వరణ్‌సింగ్ ముందుగా తయారుచేసుకున్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రస్తుతం వున్న పరిస్థితిలో జెనీవా రీతిలో సమావేశం అవసరమని ఈ విషయమై తాము అనేక మిత్రదేశాలతో సంప్రతిస్తున్నామనీ ఆయన అన్నారు

వియత్నాం సమస్యకు సైనిక పరిష్కార మార్గం లేదనీ, రాజకీయ పరిష్కార మార్గం కనుగొనేందుకు ఓర్పుతో కృషిచేయాలని విశ్వసిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి పదవి:

శ్రీ త్రిపాఠీ ఎన్నిక

భువనేశ్వర్, ఫిబ్రవరి 19

తన పదవికి రాజీనామా చేసిన శ్రీ బిరేన్ మిత్రా స్థానే శ్రీ సదాశివ త్రిపాఠీ ఒరిస్సా కాంగ్రెస్ శాసనసభ పార్టీ నాయకుడుగా నేడు అత్యధిక మెజారిటీతో ఎన్నికయ్యారు

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ మనియన్ ఈ విషయం పత్రికలవారికి తెలియజేశారు.

ఈ ఎన్నికను నిర్వహించడానికై ఆయన ఇటీవలనే ఇక్కడికి వచ్చారు. నాయకత్వ పదవికి ఎన్నిక, సుహృద్భావ వాతావరణంలో జరిగిందని ఆయన అన్నారు.

పార్టీ సమావేశం ముగిసిపోయిన తరువాత శ్రీ మనేన్, తను కాంగ్రెస్ శాసన సభ్యుల అభిప్రాయాన్ని సేకరించాననీ, ఇవి త్రిపాఠీకి అనుకూలంగా వున్నట్లు తేలిందనీ అన్నారు

అయితే, ఈ అభిప్రాయసేకరణలో పోటీ చేసిన ఇతర అభ్యర్థి ఎవరో చెప్పడానికి ఆయన నిరాకరించారు.

అభిప్రాయ సేకరణ కార్యక్రమం పూర్తియై శ్రీమనేన్ ఫలితం ప్రకటించిన తరువాత శ్రీ గదాధర దత్త నాయకత్వ పదవికి శ్రీ త్రిపాఠీ పేరును ప్రతిపాదించారు. తిరుగుబాటువార్ల గ్రూపు నాయకుడు బలపరచారు.

కొత్త మంత్రివర్గం రేపుప్రమాణస్వీకారం చేస్తుందని శ్రీ త్రిపాఠి పత్రికలవారితో చెప్పారు తన ప్రభుత్వం కూడ ఇప్పటి ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తుందని అన్నారు

సిమెంటుపరిశ్రమలో అధికోత్పత్తి

ప్రయివేట్‌రంగం వైఫల్యంపై రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

1965 - 66 సంవత్సరానికి దేశంలోని సిమెంటు ఉత్పత్తిని కోటి 30 లక్షల టన్నులకు పెంచాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమలశాఖఉపమంత్రి శ్రీ బిబుదేంద్రమిశ్రా సమాధానమిచ్చారు.

ప్రయివేటు రంగం వైఫల్యం

రెండవ ప్రణాళికా కాలంలో ప్రయివేట్ రంగానికి ఇచ్చిన సిమెంటు ఫ్యాక్టరీల లైసెన్సులు అక్కరకు రాలేదని. వాటిలో చాలాభాగాన్ని రద్దుచేశామని మంత్రి అంగీకరించారు.

దేశంలో సిమెంట్ ఫ్యాక్టరీల నిర్మాణానికి ప్రయివేట్ రంగం ముందుకు రావడంలేదని. అయితే ప్రయివేటురంగం కృత్రిమమైన సిమెంట్ కొరతను దేశంలో సృష్టిస్తున్నదనటం నిజంకాదని ఉత్పత్తి అయిన సిమెంటులో 93 శాతం వినియోగంలోకి వస్తున్నదని ఆయన వివరించారు.

ఆగ్నేయాసియాలో రాజకీయ పరిష్కారం

జనరల్ నెవిన్, ఆయూబ్‌ల సంయుక్త ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 18

ఆగ్నేయాసియాలో పరిస్థితి క్రమంగా క్షీణిస్తున్నందుకు ఆందోళన కనబరుస్తూ పాకిస్తాన్ బర్మా ప్రభుత్వాలు ఆ ప్రాంత సమస్యలకు రాజకీయపరిష్కారం కావాలని కోరాయి

బర్మా విప్లవసమితి అధ్యక్షుడు నెవిన్ పాకిస్తాన్‌లో ఆరురోజుల పర్యటన ముగించిన అనంతరం అధ్యక్షుడు అయూబ్‌తో కలిసి ఒక సంయుక్త ప్రకటన చేశారు

వలసవిధానం పాతరూపంలోగాని, కొత్తరూపంలోగాని ఆసియా ఖండం స్వాతంత్ర్యం, అభివృద్ధులకు ఆటంకకరమేనని ఆ ప్రకటనలో తెలిపారు.

న్యాయబద్ధమైన ప్రపంచ వ్యవస్థ దిశగా పురోగమించాలంటే అపరిష్కృతంగా మిగిలివున్న వలస సమస్యలకు శాంతియుత పరిష్కారం అవసరమని భావిస్తున్నామన్నారు.

'తమ పరిస్థితులకు అనువయిన సామాజిక రాజకీయ ఆర్థిక వ్యవస్థలను స్వేచ్ఛగా ఎన్నుకొనే హక్కు అన్నిజాతులకూ వున్నదనే విషయానికి జనరల్ నెవిన్. అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్‌లు విశేష ప్రాముఖ్యం ఇస్తున్నారు.

'అన్నిప్రభుత్వాలూ ఈప్రధాన హక్కును ఆమోదించాలి. ఒక రొకరి ఆంతరిక వ్యవహారాలలో కలగచేసుకొనడం మానితే అంతర్జాతీయ శాంతి, సౌమనస్యాలు నిలబడతాయని వారు గట్టిగా విశ్వసిస్తున్నారు.

రాజమండ్రి టెలిగ్రాఫ్ ఉద్యోగుల అసంతృప్తి

రాజమండ్రి ఫిబ్రవరి 18

ప్రభుత్వం తమ కనీస కోర్కెలపట్ల అవలంబించే నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రాజమండ్రిటెలిగ్రాఫ్‌ఆఫీసు ఉద్యోగులు అసమ్మతిని చూపెడుతూ 16 వ తేదీన "స్లోడౌన్" ప్రకారం పనిచేశారు. అందువల్ల గంటకు 50 లేక 60 టెలిగ్రాములు పంపగలిగినచోట గంటకు 12 టెలిగ్రాములుమాత్రమే పంపారు. (వి. వి.)

టోకియో సమీపంలో నిన్న ఇనుము కర్మాగారంలో ఒక బాయిలర్ ప్రేలి నలుగురు అక్కడికక్కడే మరణించారు.

ధరలు తగ్గగలవని శ్రీ టి. టి. కె. అంచనా

ఆర్థిక పరిస్థితిపై నివేదిక పార్లమెంటుకు సమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

వివిధ వస్తువులకు ఇప్పుడున్న ధరలు తిరిగి వచ్చే సంవత్సరం తగ్గే అవకాశ ముందనీ, గిరాకీకి తగినట్లు సరకులు సరఫరా కాగలవనే తాను ఆశిస్తున్నానని ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి దేశ ఆర్థిక పరిస్థితిపై నేడు పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో చెప్పారు అయితే ద్రవ్య ఆర్థిక రంగాలలో ప్రభుత్వం మెలకువతో వ్యవహరించవలసి వుంటుందన్నారు

నివేదికలో ఈ దిగువనివిషయాలున్నాయి:

వ్యవసాయ రంగంలో సానుకూలమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వచ్చే ఏడు బొగ్గు విద్యుచ్ఛక్తి, తదితర ప్రధాన సరకుల విషయంలో కొరత లేదు రవాణా పరిస్థితికూడ బాగుంది. ఉక్కు, పెట్రోలియం సరకులు రసాయనిక ఎరువులు, సిమెంటు ఉత్పత్తి పెరగగలదనే సూచనలున్నవి.

మూడవ ప్రణాళికలో ప్రభుత్వ రంగంలో మొత్తం రు. 7,500 కోట్ల పెట్టుబడి పెట్టాలని నిర్దేశించివుండగా, 8 వేల కోట్లు పెట్టుబడి పెట్టాము వ్యవసాయ, రవాణారంగంలో పెట్టిన అదనపు పెట్టుబడే ఇందుకు కారణం ధరలు పెరిగినమాట వాస్తవమే. కాని, మన ఆర్థిక వ్యవస్థలోని అనేకరంగాలలో ఉత్పాదకశక్తి పెరిగినమాట ఎవరూ కాదనలేరు "

తరువాత ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పరిస్థితి సమీక్షిస్తూ నివేదికలో ఇలా వివరించింది :

"కొన్ని సంవత్సరాలుగా మన దేశ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ఒత్తిడివుంది. రక్షణ వ్యయం పెరిగింది, కాని అందుకు తగినట్లు ఆ రంగంలో ఉత్పత్తి పెరిగినా, ఆందోళనకరంగావున్న ధరల పెరుగుదలను అరికట్టలేకపోయాము

ప్రణాళిక తొలి సంవత్సరాలలో అభివృద్ధి మందకొడిగావుండటం ఇందుకుకారణం, మన ఎగుమతులు పెరిగినా, విదేశాల నుండి వచ్చిన సహాయాన్ని మనం ఉపయోగించుకొన్నా, విదేశ మారక ద్రవ్య పరిస్థితి క్లిష్టంగానేవుంది.

అందువల్ల పరిశ్రమ,వ్యవసాయ రంగాలలో ఉత్పత్తి పెరగాలి.

దేశంలో వనరులను ఇతోధికంగా పొదుపు చేయుటానికై ఏ విధమైన విధానాలను నిర్ణయించుకొన్నప్పటికీ ఒకసారి అవి నిర్ణయమైన తరువాత వాటిని మార్చరాదనీ, పెట్టుబడిని ఆకర్షించడానికి ఇది అవసరమని నివేదికలో చెప్పారు. ఇటీవలన్న దేశీవిదేశీ పెట్టుబడిదారులు పదే పదే చెప్పుతున్న ఈ అంశాన్ని ఈ నివేదికలో కూడ నొక్కిచెప్పారు.

విదేశీచెల్లింపుల్లో లోటు

విదేశ వాణిజ్యంలో చెల్లింపులస్థితి చాలా కటకటగా వుందని ఆయన యీ నివేదికలో చెప్పారు. అయితే, కొన్ని ప్రధానమైన సరకులనూ, విడిభాగాలనూ విదేశ సహాయం రూపంలో సంపాదించేటందుకుగాను అవకాశాలు అన్వేషించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఈ పరిస్థితిపై బ్రిటిష్ బ్యాంక్ రేటు ప్రభావం కూడా కొంతవుంది. వచ్చే 18 మాసాల వ్యవధిలో 95 కోట్ల రూపాయలమొత్తం విదేశాలకు చెల్లించాల్సి వుంది. అందువలన చాలాకాలం వరకూ విదేశ ద్రవ్యాన్ని వాడు కోవడంలో చాలా పొదుపుగా వుండటం అవసరం పరిశ్రమల్లో లాభాలు పెరిగాయి. ప్రయివేటు రంగంలో కూడా పెట్టుబడులు యితోధికంగానే సమకూడు తున్నవి అని ఆయన అన్నారు.

ప్రభుత్వ రంగంలోని ఉక్కుగనుల్లోకూడా యీ సంవత్సరం లాభాలు వచ్చే అవకాశం వుంది చెల్లింపుల లోటు మిగులు వుంటుంది అని ఆయన యీ నివేదికలో తెలియజేశారు.

కొత్తఉక్కు ఫ్యాక్టరీ స్థల నిర్ణయంపై మే నెలలో నివేదిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ ఎక్కడ స్థాపించాలనే విషయమై బ్రిటిష్ అమెరికా కన్సార్టియం మేనెలలో తన నివేదికను సమర్పిస్తుందనుకొంటున్నామని ఉక్కు గనుల మంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు లోక్‌సభలో చెప్పారు.

గుంటూరులో విద్యాసంస్థల మూసివేత

గుంటూరు, ఫిబ్రవరి 19

హిందీ వ్యతిరేక ఉద్యమ సందర్భంగా ముందు జాగ్రత్తలు తీసుకుంటూ గుంటూరులోని విద్యాసంస్థలను సోమవారంవరకు మూసివేయటం జరిగింది. కొన్ని పాఠశాలలనుండి నిన్న సాయంత్రం విద్యార్థులు హిందీ వ్యతిరేక నినాదాలిస్తూ బయటకు వచ్చిన కారణంగా ఈ జాగ్రత్తలు తీసుకోబడ్డాయి. అన్ని విద్యాలయాలవద్ద, పట్టణంలోని కీలక ప్రాంతాలలోనూ పోలీసులు కాపలా కాస్తున్నారు.

యుగోస్లావియా పార్లమెంటు బృందం ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 19

యుగోస్లావియా పార్లమెంటరీ ప్రతినిధి వర్గం లజార్ కొలిషెవ్స్కి నాయకత్వాన నేడు ఢిల్లీ చేరుకున్నది.

ఈ ప్రతినిధివర్గానికి లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ శ్రీ యస్. వి. కృష్ణమూర్తిరావు పాలం విమానాశ్రయంలో స్వాగత మిచ్చారు.

సరస్వతీనిలయం

(1 వ పేజీ తరువాయి)

దని, ఈసంస్థ లేకపోతే గురజాడకు పునరుజ్జీవనం లభించేదికాదని శ్రీ ధర్మారావు గారు వక్కాణించారు.

విజ్ఞానశాస్త్ర గ్రంథాలను సోవియట్ యూనియన్‌నుండి మనకు అందిస్తూ, మన తెలుగు సాహిత్యాన్నిరష్యన్‌లకు అందిస్తున్న ఈ సంస్థ అపూర్వమైన కృషిచేస్తున్నదని ఆయన ప్రశంసించారు.

విశాలాంధ్ర ప్రచురణాలయాన్ని దీవిస్తూ శ్రీ ధర్మారావుగారు తన ప్రసంగాన్ని ముగించారు.

అనంతరం విశాలాంధ్ర ప్రచురణాలయం మేనేజరు శ్రీ వి మన్యం విశాలాంధ్ర ప్రచురణ సంస్థజరిపిన కృషిని వివరిస్తూనివేదించారు

శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ కేవలం వ్యాపార దృష్టితో మాత్రమేకాక, సదాశయంతో ప్రచురణలను వెలువరిస్తున్న ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు చెరగులా విక్రయశాలలు నెలకొల్పి, విజ్ఞానాభివృద్ధికి పాటుబడాలని సూచించారు.

'వికాసాంధ్ర'ను సాధించాలి

విశాలాంధ్రను సాధించాలన్న లక్ష్యంతో బయలుదేరిన 'విశాలాంధ్ర' ఇక వికాసాంధ్ర లక్ష్యసాధనకు కృషి చేయాలని ఆయన అన్నారు.

ఆహ్వానితులకు అరటిపళ్ళు, చల్లని పానీయం ఇచ్చి సత్కరించారు.

'జనగణమన' గేయాలాపనతో సభ ముగిసింది.

హుబ్లీ మున్సిపల్ కార్మికుల కోర్కెల సాధనకు కార్మిక సంఘం అధ్యక్షుడు నేడు నిరాహార దీక్ష ప్రారంభించాడు.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 19

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్‌ డైరెక్టరు10-2-65న అందజేసినఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయబడిన టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు. లేక 220½ పౌనులు)

ధాన్యం

		100 కి.	75 కి.
సంబర్లు:	విజయవాడ	రు. 45 00	33-75
"	కాకినాడ	45 00	33 75
"	చిత్తూరు	40 00	30 00
అక్కుళ్లు:	విజయవాడ	39 00	29 25
"	తాడేపల్లిగూడెం	39 00	29 25
"	కాకినాడ	39 00	29 25
"	అముదాలవలస	38 00	28 50
సన్నకృష్ణకాటుకలు:	తాడేపల్లిగూడెం	41 00	30 75
సన్నాలు:	అముదాలవలస	41 00	30 75
మొలకొలుకులు:	నెల్లూరు	45 00	33 75

మిల్లు బియ్యం

సంబర్లు:	విజయవాడ	రు. 74 06
"	కాకినాడ	74 06
అక్కుళ్లు:	విజయవాడ	63 00
"	తాడేపల్లిగూడెం	63 00
"	కాకినాడ	63 00
"	అముదాలవలస	63 00
సన్నకృష్ణ కాటుకలు:	తాడేపల్లిగూడెం:	67 76
సంబర్లు:	చిత్తూరు	79 67
సన్నాలు:	అముదాలవలస	67 76
మొలకొలుకులు:	నెల్లూరు	76 80

వేరుశనగ

కాయలు	విజయవాడ	65-21
"	నంద్యాల	85 00
"	ఆదోని	86 25
"	విజయనగరం	84 44
పప్పు	విజయవాడ	125 00
"	నంద్యాల	112 50
"	ఆదోని	114 00
"	విజయనగరం	126 66
నూనె	విజయవాడ	224 80
"	నంద్యాల	217 50
"	ఆదోని	212 50
"	విజయనగరం	235 55

అపరాలు

"	విజయవాడ	రు. 75 00
కందులు:	గుంటూరు	78 00
"	అముదాలవలస	—
మినుములు:	విజయవాడ	60 00
"	గుంటూరు	60 00
"	అముదాలవలస	55 91
పెసలు:	విజయవాడ	75 00
"	గుంటూరు	75 00
"	అముదాలవలస	67 74
శనగలు:	విజయవాడ	120 00

జొన్నలు

అనంతపురం	తెల్లవి	60 00
నంద్యాల:	పచ్చవి	54 00

బెల్లం

అనకాపల్లి:	మొదటిరకం	62 30
"	మూడవరకం	45 90
చిత్తూరు	మొదటిరకం	56 67
"	మూడవరకం	46 32

జీడిపప్పు

మోరి	అమెరికన్‌రకం	రు. 693 93
"	దేశవాళీ	628 28
"	బద్దలు	593 93
"	ముక్కలు	428 28

మిర్చి

జీ2 ఒకటవ రకం గుంటూరు	180 00
జీ రెండు 2వ రకం ,,	00180
జీ 2 దర్జ రకం	

నెయ్యి

	పల్నాడు	దేశవాళీ
గుంటూరులో	660 00	670 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి:	పాతవి
విజయవాడ:	275 00	310 00
రాజమండ్రి	200 00	265 00
పాలకొల్లు	170 00	240 00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు. 145 00
"	కామ్పూరు	155 50
"	దుంపలు	105 00
కడపలో	కొమ్ములు	119 00
"	దుంపలు	83 00

జనపనార

విజయనగరం	మొదటిరకం	83 00
	రెండవరకం	77 00
	మూడవరకం	77 00
ఆముదాలవలసలో	మొదటిరకం	78 00
	రెండవరకం	75 33
	మూడవరకం	72 00

తప్పక చూడండి!
తెలుగునటి సావిత్రి నటించిన
పూర్తి ఈస్ట్‌మన్ కలర్‌చిత్రం
గంగాకి లహరేం
విజయవాడ- శ్రీ విజయా
గుంటూరు నాజ్ లిటిల్ కిగ్

రేడియో

సోమవారం, ఫిబ్రవరి 22

శక 1886 ★ ఫాల్గుణ 3

విజయవాడ

347.1 మీ (340 కిలోసై.)

ఉదయం: 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు: 6-40 అం. వా: 6-45 భక్తి రంజని - శ్రీశైల మల్లికార్జున సుప్రభాతమ్ (హై. రి): 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా; 7-15 చతురంగం: 7-30 ఎస్. వి ఆర్. విఠల్‌రావు. 8.00 అం. వా: 8-15 హై. రిలే: 8-30 హై. వలె: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 వాద్యసంగీతం, 11-45 హై రిలే: 12-15 వార్తలు - వ్యాఖ్యలు: 12-30 కార్మికులకు: 1 00 ఎస్ వి. ఆర్. విఠల్‌రావు, 1-30 లలిత సంగీతం: 1.40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 వీణ, మృదంగం: 8.40 లలిత సంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున: 9-25 విరామ సంగీతం: 9-30 మ. రిలే: 9-45 ధ్వని. 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 భక్తి రంజని - శ్రీశైల మల్లికార్జున సుప్రభాతమ్: 6-55 సూక్తిముక్తావళి: వాల్మీకి రామాయణం. 7-00 తె. వా: 7-15 సంకీర్తనం - భక్తి పాటలు: 7-30 జి. మీనాక్షి: 8-00 అం. వా. 8-15 లలితసంగీతం: 8-30 ఆయాల్: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 హైస్కూళ్ళకు: -1215 హై. బి. వలె: 12-30 ఏ. రిలే, 1-00 వేణువు: 1-30 చిత్రసీమ: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 మరాటీ శ్రోతలకు: 2-10 ఉ. వా: 2-20 సరోద్. వీణ: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశము: 6-20 హై. బి.వలె: 7-00 తె. వా: 7-15 హై. బి. వలె: 8-40 పరిచయవ్రతం: 8-50 విరామ సంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఉ. వా: 9-15 ఉ. వా: 9-30 మ. రిలే: 9-45 ఏ. రిలే: 11-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన,

హైద్రాబాద్ - బి

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై.ఎ.వలె: 7-45 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై.)

8-00 హై. ఎ. వలె: 9-00 సమాప్తి.

42 02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 11-45 హై. ఎ. వలె: 12-15 జి. మీనాక్షి: 12-30 హై. ఎ. వలె: 1-00 జి. మీనాక్షి: 1-30 హై. ఎ. వలె: 2-01 నేదునూరి కృష్ణమూర్తి: 2-30 ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు, 7-30 ఏ. రిలే: 8-40 హై ఎ. వలె: 9-15 సంగీత నాటక గేయాలు: 9-30 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై.)

60.98 మీ (4920 కిలోసై.)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం: 7-00 తె. వా: 7-15 అన్ను అంజలి, 7-30 వయొలిన్: 8-0 అం. వా: 8-15 ప్రసార సమాప్తి.

4190 మీ (7160 కిలోసై.)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు: 12-30 మాధ్యమిక పాఠశాలలకు. 1-00 కదంబం. 1-30 అం. వా: 1-40 గీతమంజరి: 1-50 తె. వా: 2-00 మధురగీతం: 2-10 హైస్కూళ్ళకు. 2-40 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం. 6-00 అం. వా. 6-05 మ.ఎ.వలె, 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు: వాణిజ్య వార్తలు- ఆంగ్లం: 6-30 కార్యక్రమ వివరణ- తమిళం: 6-35 చెంగల్‌పట్ రంగనాథన్ 7-00 తె. వా. 7-15 సంగీతమాల: 7-30 తాళవాద్యకచేరీ. 7-50 వాద్యసంగీతం: 8-00 శ్రోతలు కోరిన పాటలు. 8-30 చెంగల్‌పట్ రంగనాథన్: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా. 9-15 ఆంగ్లమున: 9-30 ఆంధ్రదేశపు జానపద గేయాలు: 9-45 ధ్వని (తెలుగు): 10-30 అం. వా: 10-35 వాతావరణసూచన, సమాప్తి- జన గణ మన

ఢిల్లీలో రష్యన్ భాషా బోధనకు విద్యాలయం

జూలైనుండి ప్రారంభిస్తామని విద్యామంత్రి చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

ఉన్నత సాంకేతిక, శాస్త్రీయ విద్యాభ్యాసానికి సోవియట్ యూనియన్ వెళ్ళే నిపుణులు, ఇంజనీర్లు అక్కడికి వెళ్ళేముందు రష్యన్ భాషను నేర్చడానికి ఈ సంవత్సరం జూలై నుండి ఢిల్లీలో ఒక విద్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని కేంద్ర విద్యా మంత్రి శ్రీ చాగ్లా నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

రష్యాలో సాంకేతిక శిక్షణ పొందడానికి ఎక్కువ మంది విద్యార్థులు ప్రతి ఏటా వెళుతుడటం, అక్కడికి వెళ్ళిన తర్వాత రష్యన్ భాషను నేర్చుకోవడానికి సుమారు సంవత్సరం ఉండవలసి వస్తున్న దృష్ట్యా ఈ ఏర్పాటు చేస్తున్నామని ఉప ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

బొకారో ఫ్యాక్టరీకి సోవియట్ రుణం

ప్రస్తుత అంచనాల ప్రకారం సోవియట్ యూనియన్ ఇచ్చే 100 5 కోట్ల రుణం బొకారో నిర్మాణానికి సరిపోతుందని ఉక్కు, గనుల శాఖామంత్రి శ్రీ యన్. సంజీవరెడ్డి నేడు లోక్‌సభలో చెప్పారు.

ముందుముందు ఇంకా అవసరమయితే సోవియట్ ప్రభుత్వం సహజంగా మనకు సహాయం చేస్తుంది అని ఆయన అన్నారు.

శ్రీమతి శారదా ముఖర్జి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ఇంకా రుణం అవసరమయినపుడు రష్యా ప్రభుత్వంతో ప్రత్యక్ష సంభాషణలు జరపవచ్చునని లేదా వాణిజ్యంద్వారా అదనపు వసతుల్ని సమకూర్చుకోవచ్చునని అన్నారు.

అంతకు ముందు పి. సి. బారువా అడిగిన ప్రశ్నకు శ్రీ సంజీవరెడ్డి సమాధానంచెపుతూ బొకారో నిర్మాణానికి రష్యాతో మనం కుదుర్చుకున్న ఒప్పందం, మనకు లాభసాటి ఒప్పందం అని చెప్పారు. భారతదేశంలో తయారయిన పరికరాలు ఎంత ఎక్కువమేరకు సాధ్యమయితే అంత ఎక్కువ మేరకు వాడుకోవడానికి మనకు అవకాశం వుండటం ఈ ఒప్పందంలోని ప్రత్యేకతనిపేర్కొన్నారు.

రష్యా నిపుణుల పర్యవేక్షణలో భారత ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు నిర్మాణ పనిని చేస్తారని అన్నారు.

1970 నాటికి ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు.

దుర్గాపూర్ ఉక్కు మిశ్రమ ఫ్యాక్టరీ నిర్మాణంలో జాప్యం

కంట్రాక్టర్లు తమ కిచ్చిన పనిని సకాలంలో పూర్తి చేయకపోవటం దుర్గాపూర్ ఉక్కు మిశ్రమ లోహ ఫ్యాక్టరీ నిర్మాణంలో జాప్యం జరగడానికి ప్రధానకారణమని ఉక్కు, గనుల శాఖమంత్రి శ్రీ యన్. సంజీవరెడ్డి లోక్‌సభలో చెప్పారు.

సమ్మెలుజరగడం, సప్లయిసకాలంలోలేకపోవటం నిర్మాణంలో జాప్యం జరగడానికి గల ఇతర కారణాలని తెలిపారు.

అంతకుముందు డిప్యూటీ మంత్రి శ్రీ పి. సి. సేథే ఒక ప్రశ్నకు సమాధానం యిస్తూ 1966 సెప్టెంబరు 67 ఆగస్టు మధ్య 3 విభాగాలలోపనిప్రారంభం అవుతుందనిఅన్నారు.

నేపాల్ ద్వారా చైనా వస్తువులు

నేపాల్‌ద్వారా బెంగాల్, బీహార్ రాష్ట్రాలలోకి చైనా వస్తువులు రావడం ఆందోళనకరమయిన అంశమేనని వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయి షా లోక్‌సభలో అన్నారు.

భారతీయ వస్తువులు నేపాల్‌లో చైనా సరకులకంటే చౌకగా దొరికేటట్లు చూడటమే దీనికి పరిష్కారమార్గమని అన్నారు

నేపాల్‌లోకి చైనా సరకులు రాకుండా ఆపలేమని, ఏదేశంతోనయినా వాణిజ్యం చేసుకునే హక్కు నేపాల్‌కు గలదని శ్రీ షా అన్నారు

గుజరాత్‌లో మరోచోట నూనెగనులు

అంకాలేశ్వర్‌కు ఉత్తరంగా గుజరాత్ రాష్ట్రంలో నవ గయానా అనేచోట ఇటీవల నూనె నిల్వ ఉన్నట్లు కనుగొన బడిందని పెట్రోలియం శాఖ మంత్రి రాజ్యసభలో ఒక ప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానం యిచ్చారు

మరొక ఉప ప్రశ్నకు సమాధానం చెబుతూ 1965 జనవరి మాసంలో సుమారు 215000 టన్నులుఉత్పత్తి అయ్యిందని తెలిపారు. 9, 47,000 టన్నుల శుద్ధి చేయ బడిందన్నారు.

బోనసు పై బిల్లు

ప్రస్తుత పార్లమెంటు సమావేశం పూర్తికాక ముందే, బోనస్, పేమెంట్స్ బిల్లు సభ ముందుకు వస్తుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి సత్యనారాయణ్ సిన్హా నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు.

రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల దగ్గర కాపలాఖర్చు

200 రైల్వేలెవెల్ క్రాసింగ్‌లదగ్గర కాపలా ఉంచేందుకు అయ్యే ఖర్చులో సగాన్ని భరించడానికి కేంద్రం సిద్ధంగావుందని రైల్వేమంత్రి శ్రీ యస్ కె. పాటిల్ లోకసభలో తెలియచేశారు. అన్ని లెవెల్ క్రాసింగ్‌లదగ్గర కాపలాలు అసాధ్యమని అన్నారు.

అంతరిక్ష వార్తా ప్రసార వ్యవస్థ ఏర్పాటుకు సింహళ ప్రభుత్వం నేడు రెండు ఒప్పందాలమీద సంతకాలు చేసింది.

"Account Test - Executive officers, Part I, II, P.W.D & Zilla Parishad tests - Postal Tuition offered - prospectus Free-Apply. Account Test Institute, Madras-8."

కావలెను

విజయవాడలో మా దినపత్రికలు, వారపత్రికలు, మాస పత్రికలు వీధి వీధికి తిరిగి అమ్మేవారు వెంటనే కావలెను. మంచి కమిషన్ యివ్వబడును. (నెలకు రు. 60/- లకు పైగా సంపాదించవచ్చును.) ఏ వయసువారైనను పరవాలేదు. విమ్మగడ్డ వెంకట కృష్ణారావు అండ్ సన్స్, పార్కురోడ్, విజయవాడ - 1.

ఉత్తమ చికిత్స

ఏ కారణము చేతనైనా దాంపత్య సౌఖ్యము అనుభవించలేనివారు వెంటనే 15 పైసల స్టాంపుతో మమ్ములను సంప్రదించండి.

డాక్టర్ జి. పూర్ణచంద్రరావు,
ND., FNFU (Ceylon) R.A.M.P
సెక్సు స్పెషలిస్టు. (పూర్ణా పిక్చర్సు వద్ద)
గాంధీనగరం - విజయవాడ - 3.

మీ గృహాలంకరణమునకు ఒక రేడియో అవసరము

మీ యింటికి కావలసిన రేడియోలు ట్రాన్సిస్టర్లు
మా ఏలూరురోడ్డులో నున్న "షోరూమ్" లో అన్నిరకముల కంపెనీలవి
సరసమైన ధరలకు లభించును లేక వాయిదా పద్ధతిలో కూడా ఏర్పాటు చేయబడును.

చంద్రశేఖర ఫైనాన్షియల్ కార్పొరేషన్

హెడ్డాఫీసు: సాంబమూర్తిరోడ్డు హనుమాన్‌పేట. విజయవాడ
షోరూమ్: ఏలూరురోడ్, విజయవాడ-2
నేడే మీరు ఒక సారి మా షోరూమ్‌కు దయచేయండి.

Navin

మీ పంటల రక్షణకు స్విట్జర్లాండ్ వారి సహకారముతో
తయారు చేయబడిన CIBA వారి క్రిమి సంహారిక ద్రవములనే వినియోగించండి
కృష్ణా (విజయవాడ తాలూకా) ఖమ్మంమెట్టు జిల్లాలకు
CIBA వారి క్రిమి సంహారిక ద్రవములకు
మమ్ములను అధికృత స్టాకిస్టులుగా నియమించినారని తెలియజేయుటకు సంతసిస్తున్నాం.

మాతా ఎంటర్ ప్రైజెస్

హెడ్డాఫీసు: సాంబమూర్తిరోడ్డు, హనుమాన్‌పేట, విజయవాడ-3
బ్రాంచి: గంగా మహల్ దగ్గర, గుడివాడ

Navin





విశ్వామిత్రుడు సృష్టించిన మాతంగ కన్యలు "అడవిని విరిసిన పువ్వులం, ఆ పువ్వుల మెరసిన నవ్వులం, ఆ నవ్వులు రువ్విన జవ్వనులం; మము వరించ"మంటూ వేటకు వచ్చిన హరిశ్చంద్రుని బలాత్కరించుట.

విజయావారి అద్వితీయ పౌరాణిక చిత్రం "సత్య హరిశ్చంద్ర"

నిర్మాత-దర్శకత్వం:
K. V. రెడ్డి, B Sc Hons

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు. స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్ విజయవాడ 4 - ప్రధాన సంపాదకుడు: ఏటుకూరు బలరామమూర్తి